ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ fb.com/vaartha

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

30-8-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 212 పేజీలు: 10+4 వెల: 6.50

మిలాద్-ఉన్-నబి ప్రదర్శనలు సెప్టెంబర్ 19న 2
దేవాదుల ప్రాజెక్టు 2025 మార్చికి పూర్తి 3

# నిందితులకు బెయిలు అడిగి ఇస్తామా?

### సిఎం రేవంత్ ఏమిటా వ్యాఖ్యలంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం

**బిజెపితో బిఆర్ఎస్ ఒప్పందం వల్లే కవితకు బెయిలు వచ్చిందనే సిఎం వ్యాఖ్యలపై జస్టిస్ గవాయి అభ్యంతరం**

### సర్వోన్నత న్యాయస్థానంపై సిఎంకు గౌరవం ఇదేనా? అని మందలింపు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 29:** బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, కేంద్రంలోని అధికార బిజెపి మధ్య డీల్ కుదరడంతోనే బెయిల్ వచ్చిందంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గురువారం ఓటుకు నోటు కేసు విచారణ సందర్భంగా కవిత బెయిల్ తీర్పుపై రేవంత్ చేసిన వ్యాఖ్యలను ధర్మాసనం ప్రస్తావించింది. బిజెపి, బిఆర్ఎస్ మధ్య ఒప్పందం కుదరడం వల్లే, కవితకు బెయిల్ >>2



గురువారం సచివాలయంలో గణేశ ఉత్సవ సమీక్షలో మాట్లాడుతున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు పొంగులేటి, సీతక్క, శ్రీధర్‌బాబు

# ప్రతిష్ట పెరిగేలా గణేశ ఉత్సవాలు

### అనుమతులు తీసుకొన్న మండపాలకే ఉచిత విద్యుత్

### అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో సాగాలి

**సుప్రీం నిబంధనల పరిధిలోనే ఏర్పాట్లు**

**గణేశ ఉత్సవ సమితి సమీక్షలో సిఎం రేవంత్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు29:** హైదరాబాద్ తొలి నుంచి మత సామరస్యానికి,ప్రశాంతతకు పేరు పొందిందని,ఆ ఇమేజ్‌ను మరింత పెంచేలా గణేష్‌ఉత్సవాల నిర్వహణ ఉండాలని, ఇందుకోసం ఉత్సవ కమిటీలు,మండప నిర్వాహకులు,ప్రభుత్వ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. గణేష్ ఉత్సవాల నిర్వహణపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ మూడు అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మండపాల ఏర్పాటు, 9 రోజుల ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనానికి సంబంధించి మండప నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం తరఫున పోలీసు, జిహెచ్ఎంసీ,ఆర్ అండ్ బి,నీటిపారుదల శాఖ,విద్యుత్ శాఖతో పాటు ఇతర ముఖ్య శాఖల అధికారులు సైతం మండప నిర్వాహకులతో సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎక్కడా ఎటువంటి లోటుపాట్లకు తావివ్వద్దని హెచ్చరించారు. జోన్ల వారీగా ఉన్నతాధికారులకు బాధ్యతలు అప్పగించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు,మండప నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ శాంతియుతంగా ఉత్సవాలు,నిమజ్జనం కొనసాగేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఏ అధికారి ఏజోన్‌లో బాధ్యతల్లో ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉత్సవ కమిటీ ప్రముఖులు,మండపాల బాధ్యులు అన్నింటి వివరాలు సమగ్రంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో గతేడాది 1.50లక్షల విగ్రహాలు ఏర్పాటు చేశారనే లెక్కలున్నాయని సిఎం తెలిపారు. ముందుగా మండప నిర్వాహకులు ఆన్‌లైన్లఓ,ఆఫ్‌లైన్‌లో అనుమతులు తీసుకోవాలని,అలా తీసుకోవడం వల్ల ఆయా ప్రాంతాల్లో భద్రత,ట్రాఫిక్ ఇతర ఇబ్బందులు తలెత్తకుండా చూసుకునే అవకాశం ఉంటుందన్నారు. మొత్తం విగ్రహాలను హుస్సేన్‌సాగర్‌కి కాకుండా ఇతర చెరువుల్లోనూ నిమజ్జనం చేసే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. సరూర్‌నగర్‌తో పాటు పలు చెరువులు నీటితో ఉన్నాయని,ఏ ప్రాంతంలోని విగ్రహాలు ఆ ప్రాంతంలోని చెరువుల్లో నిమజ్జనం చేస్తే హుస్సేన్ సాగర్‌వద్ద రద్దీ తగ్గుతుందన్నారు. ఆయా చెరువుల వద్ద నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వం ముందుగానే చేసే వీలుంటుందన్నారు. ఆ విషయంలో ఉత్సవ కమిటీ సభ్యులు,మండప నిర్వాహకులు ముందుగానే సమాచారం ఇవ్వాలని సిఎం సూచించారు. నిమజ్జనానికి ముఖ్య అతిథులుగా ఎవరినైనా పిలిస్తే ముందుగానే ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలని పోలీస్ శాఖ వారికి రాకపోకలను రూట్ క్లియరెన్స్ చేయడంతో పాటు తగిన భద్రత >>2

# అక్రమ 'దుర్గ్గా'లకు నోటీసులు

### సీక్రెట్ లేక్‌ను ఆక్రమించిన నిర్మాణాలపై అధికారుల నజర్

**సిఎం సోదరుడు, రాజకీయ, సినీ ప్రముఖులు సహా 204 నిర్మాణాలకు నోటీసులు**

### నెల రోజుల్లో తొలగించకపోతే కట్టడాల కూల్చివేత హెచ్చరికలు



దుర్గం చెరువు ప్రాంతంలో నోటీసులు ఇచ్చిన ఓ ఇల్లు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 29 ప్రభాతవార్త:** సీక్రెట్ లేక్‌ను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలపై అధికారులు ద ృష్టి పెట్టారు. హైటెక్‌సిటీలో సీక్రెట్ లేక్‌గా ప్రసిద్ధి చెందిన దుర్గంచెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లను ఆక్రమించి వెలిసిన గ ృహాలు, కార్యాలయాలు, వాణిజ్య సముదాయాలకు అధికారులు తాఖీదులు జారీ చేశారు. దుర్గం చెరువు చుట్టు ప్రక్కల ఉన్న మొత్తం నాలుగు కాలనీల్లో గల 204 నిర్మాణాలు చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ల పరిధిలో ఉన్నట్లు గుర్తించిన అధికారులు వాటన్నింటికి నోటీసులు జారీ చేయడంతో పాటు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లను >>2

పాలమూరులో అర్ధరాత్రి 'హైడ్రా' కూల్చివేతలు 2



భూత్పూర్ మండలంలో ప్రమాదానికి గురైన కారు

## ఘోర ప్రమాదం

**డిసిఎంలోకి దూసుకెళ్లిన కారు**

**నలుగురు మృతి, మరో నలుగురికి తీవ్రగాయాలు**

**తిరుపతి నుండి హైదరాబాద్ వస్తుండగా దుర్ఘటన** 2

### ఇక రెవెన్యూ నోటీసులే
# షోకాజ్‌గా పరిగణన

### హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు తీర్పు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు29:** చెరువుల పరిరక్షణకు అక్రమ నిర్మాణాలపై జారీ చేస్తున్న రెవెన్యూ నోటీసులపై హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. ఎఫ్‌టిఎల్ ప్రాంతంలో నిర్మాణాల తొలగింపు నిమిత్తం ఇచ్చిన నోటీసులనే షోకాజ్ నోటీసులుగా పరిగణించాలని పిటీషనర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నోటీసులపై పిటిషనర్లు అన్ని పత్రాలతో సహా ఆధారాలను అధికారులకు సమర్పించాలని వెల్లడించింది. పిటీషనర్లు సమర్పించిన ఆధారాలను పరిశీలించిన తర్వాత చట్ట ప్రకారం ముందుకెళ్లాలని స్పష్టం చేసింది. శేరిలింగంపల్లి మండలం గుట్టల బేగంలో 58.08 ఎకరాల్లో280 ప్లాట్లతో వేసిన లేఔట్‌లో 1998 ప్లాటు కొనుగోలు చేసి నిర్మించుకున్న ఇళ్లను తొలగించాలంటూ వాల్టా చట్టంలోని సెక్షన్ 23 కింద డిప్యూటీ కలెక్టర్,తహసిల్దార్ ఇచ్చిన నోటీసులను సవాలు చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే,జస్టిస్ జె,శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది,




VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP AND BOOK THE EPIC NEW SWIFT TODAY I CALL 1800 102 1800 I WWW.MARUTISUZUKI.COM/SWIFT

AUTHORISED DEALERS: HYDERABAD: ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456, (UPPAL) CALL: 9281105815. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (NARSINGI) CALL: 9848898488, (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199. TELANGANA STATE: SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888.

Creative visualisation. Accessories and features shown may not be part of standard fitment and may vary according to variant. Images used are for illustration purposes only. Black glass on the vehicle is due to lighting effect. Colours shown may vary from actual body colours due to printing on paper. *Fuel efficiency as certified by test agency Rule 115 of CMVR 1989.



మహబూబ్‌నగర్‌లో గురువారం బాధితులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# పాలమూరులో అర్ధరాత్రి 'హైడ్రా' కూల్చివేతలు

## 78 ఇళ్లు నేలమట్టం

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 29, ప్రభాతవార్త:** హైడ్రా కదలికలు పాలమూరుకు దాకా పాకాయా..అక్రమ నిర్మాణాలు, చెరువులను కబ్జాచేసి నిర్మించిన ఆక్రమణదారులపై కొరడా ఝులిపించనున్నారా అంటే అవుననే అంటున్నారు స్థానికులు.. వివరాల్లోకి వెళ్తే..బుధవారం అర్ధరాత్రి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రలోని క్రిస్టియన్‌పల్లి సమీపంలోని సర్వే నెంబర్ 523లోని ప్రభుత్వం భూమిలో అక్రమంగా ఇండ్లు నిర్మించుకున్నారంటూ మహబూబ్‌నగర్ రెవెన్యు, పోలీస్, మున్సిపల్ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఒక్కొక్కటిగా నేలమట్టం చేశారు. ఇలా మొత్తం 78ఇండ్లపై బుల్డోజర్లను పంపించి నేలమట్టం చేశారు. అర్ధరాత్రి సమారు 2గంటల నుంచి తెల్లవారుజాము 5గంటలవరకు ప్రొక్లేయిన్ల సాయంతో పూర్తిగా కూల్చివేశారు.

అందులో కొన్ని పూర్తిగా నిర్మాణం చేసి ఉండగా మరొకొన్ని వివిధ దశల్లో ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే ఇదే స్థలంలో గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొందరికి పట్టాలు ఇవ్వగా వాటిని బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొని మరికొంత మందికి పట్టాలిచ్చారు. అయితే ఇదే జాగాలో కొంత మంది దొంగ పట్టాలు సృష్టించి ఇండ్లను నిర్మించుకున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఇదిలా ఉండగా గురువారం ఉదయం బాధితులు కూల్చివేసిన ఇండ్ల వద్ద ఆందోళన నిర్వహించారు. తమకు కనీసం సమాచారం కూడా ఇవ్వలేదని ఇంట్లో పడుకున్న వారిని లేపి మరీ బయటకు పిలిచి ఇండ్లను కూల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పట్టాలున్నాయని అయినా అధికారులు నోటీసులు కూవా ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ ప్రశ్నించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అర్బన్ తాసిల్దార్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ సర్వే నెంబర్ 523లో 83ఎకరాల 23గుంటల ప్రభుత్వం భూమి ఉన్నదని, అందులో ఇతర ప్రభుత్వ అవసరాలకు కేటాయించగా 3ఎకరాల 30గుంటల భూమి అందుబాటులో ఉండేదని పేర్కొన్నారు. ఇప్పటికే ఆ జాగాలో కొంతమంది ఆక్రమించి ఇండ్లు కట్టుకుంటున్నారని మాకు సమాచారం అందిందని తెలిపారు.

కొంత మంది తాత్కాలిక నిర్మాణాలు ఏర్పాటు చేసుకొని తాళాలు వేసుకున్నారని, అయితే ఎవరు అక్కడ నివాసం ఉండడం లేదని అందువల్లే మున్సిపల్, పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి కూల్చివేసినట్లు వివరించారు. ఇప్పటికే అక్రమంగా నిర్మించిన వాటిపై కూడా చర్యలు ఉంటాయని ఆయన వెల్లడించారు. ఇప్పటికే కూల్చిన ఇండ్లలో ఎవరికీ పట్టా సర్టిఫికెట్ ఇవ్వలేదని తెలిపారు. తాము కూలగొట్టిన 70ఇండ్లకు సంబంధించి ఎవరికీ పట్టా సర్టిఫికెట్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ బాధితులను పరామర్శించి భరోసానిచ్చారు. తప్పుడు పట్టాలు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, కనీసం సమాచారం ఇవ్వకుండా వికలాంగుల ఇండ్లు కూలగొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు న్యాయం చేయాలని, లేదంటు తాము అధికారంలోని వచ్చాక ఇండ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు.

# ఘోర ప్రమాదం

### డిసిఎంలోకి దూసుకెళ్లిన కారు

## నలుగురు మృతి, మరో నలుగురికి తీవ్రగాయాలు

## తిరుపతి నుండి హైదరాబాద్ వస్తుండగా దుర్ఘటన

**భూత్పూర్,ఆగష్టు 29,ప్రభాతవార్త:** గురువారం ఉదయం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం తాటికొండ స్టేజి వద్ద 44వ జాతీయ రహదారిపై జరిగిన ఘోర రొడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, మరో నలుగురు తీవ్రగాయాల పాలైన విషాదకర సంఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే హైదరాబాద్‌లోని సైదాబాద్‌కు చెందిన ఓ కుటుంబం తిరుపతి వెంకన్న దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో గురువారం ఉదయం భూత్పూర్ మండలం తాటికొండ స్టేజి వద్ద జాతీయ రహదారి-44పై ఆగి ఉన్న ఎంఎ-40వై-9758నెంబరు గల డీసీఎంను టీఎస్ 07హెచ్ఎక్స్5399నెంబరు గల కారు వెనకవైపు నుంచి ఢీకొట్టి కారు ఏకంగా డీసీఎంలోకి దూసుకెళ్లింది.దీంతో హైదరాబాద్‌కు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఉర్సుల వెంకటరమణారావు,ఉర్సుల కెంపురావు,ఉర్సుల సువర్ణలక్ష్మి,ఆవుల అంబిక, ఆవుల శ్రీయఅగస్త్య,ఆవుల అక్షిత,గోనె వెంకటరమణలు ప్రయాణిస్తున్నారు.కారు డీసీఎంలోకి దూసుకువెళ్లడంతో కారులో ఉన్న కారు డ్రైవరు అశోక్(48),ఉర్సుల కెంపురావు(75),గోనె వెంకటరమణ(43)లు రక్తమడుగులో అక్కడికక్కడే మృతి చెందగా,ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆవుల శ్రీయ అగస్త్య(17)అనే యువకుడు ఆసుపత్రిలో మృతి చెందాడు.కాగా కారులో ప్రయాణిస్తున్న మరో నలుగురు ఆవుల అక్షిత,ఆవుల అంబిక,ఉర్సుల వెంకటరామారావు,ఉర్సుల సువర్ణలక్ష్మిలు తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెల్సుకున్న భూత్పూర్ పోలీస్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై చంద్రశేఖర్ ఇతర పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని క్రేన్‌ల సహాయంతో డీసీఎం కింద ఇరుక్కుపోయి ధ్వంసమైన కారును, కారులో చనిపోయి పడి ఉన్న మృతదేహాలను బయటకు తీయించారు.

తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను జిల్లా ఆసుపత్రికి తరలించగా, మెరుగైన చికిత్స కోసం హైదారాబాద్ తరలిం చినట్లు పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. మృతుడు ఉర్సుల కెంపురావు సమీప బంధు వు బజ్జు రాంకుమార్ యాదవ్ ఇచ్చిన ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

# ప్రతిష్ట పెరిగేలా గణేశ ఉత్సవాలు

>> ఏర్పాటు చేస్తుందన్నారు. నిమజ్జన ఊరేగింపు త్వరగా ప్రారంభిస్తే త్వరగా కార్యక్రమాన్ని ముగించుకోవచ్చని ఫలితంగా భక్తులు ట్రాఫిక్,ఇతర ఇబ్బందులు బారిన పడకుండా చూసుకోవచ్చన్నారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి నగరం పరిధిలోని నలుగురు లోక్‌సభ సభ్యులు,ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకోవాలని సిఎం పోలీసులను ఆదేశించారు. సెప్టెంబర్ 16న మిలాద్ ఉన్ నబి,17న తెలంగాణలోని వివిధ రాజకీయ పార్టీలు పలు కార్యక్రమాలు చేపడతాయని అందువల్ల అన్ని కార్యక్రమాలకు సక్రమమైన ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు.

గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని భాగ్యగనర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తిచేశారు. అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు,. ముందుగా మండప నిర్వాహకులు ఉచిత విద్యుత్ సరఫరాకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా విద్యుత్ వినియోగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని,జవాబుదారీతనం కోసమే అనుమతి చేసుకోవాలని కోరుతున్నామన్నారు. 17వ తేదీన అనంత చతుర్దశి వచ్చిందని, ఆ తేదీ ప్రాముఖ్యతను తెలుపుతూ దేవాదాయ శాఖ తరఫున పర్వదిన ప్రాముఖ్యతను తెలిపే సాహిత్యాన్ని ప్రచురించాలని, ప్రచారం చేయాలని భాగ్యోనర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు జి.రాఘవరెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావును సిఎం ఆదేశించారు. మండపాల్లో డీజేలు వాడేందుకు అనుమతి ఇవ్వాలని ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ సిఎంకు విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ముందుకు వెళతామని సిఎం తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి పర్యావరణ హిత (ఈకో ఫ్రెండ్లీ) విగ్రహాలు ప్రతిష్ఠించాలని మంత్రి శ్రీధర్‌బాబు ఉత్సవ సమితి నిర్వాహకులకు సూచించారు. ఉత్సవ సమితి సభ్యులు చేసిన సూచనలు, పరిష్కరించిన సమస్యల వివరాలను మంత్రి పొన్నంప్రభాకర్ వివరించారు.సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,సీతక్క, సిఎం సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కేశవరావు,షబ్బీర్ అలీ, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మేయర్,సిఎస్ అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మిలాద్-ఉన్-నబి ప్రదర్శనలు సెప్టెంబర్ 19న

## ప్రభుత్వ విజ్ఞప్తికి మిలాద్ కమిటీ సానుకూలత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు29:** మిలాద్-ఉన్-నబి ప్రదర్శనలను సెప్టెంబర్ 19వ తేదీన నిర్వహించుకునేందుకు మిలాద్ కమిటీ ప్రతినిధులు అంగీకరించారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని వచ్చే నెల 16న మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించాలని మిలాద్ కమిటీ నిర్ణయించింది. మిలాద్ ఉన్ నబి ఏర్పాట్లపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం రాత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 7 నుంచి గణేష్ నవరాత్రి ఉత్సవాలు, 17న గణేష్ నిమజ్జనం ఉన్న విషయం చర్చకు వచ్చింది. దీంతో మిలాద్ ఉన్ నబీ ప్రదర్శనలను వాయిదా వేసుకునే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి,మంత్రులు మిలాద్ కమిటీ సభ్యులకు సూచించారు. ఈఅంశంపై చర్చించే బాధ్యతను మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు,సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి,ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసి,మిలాద్ కమిటీ సభ్యులకు అప్పగించారు, సమీక్ష అనంతరం వారు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రదర్శన వాయిదా వేయాలని ప్రభుత్వ ప్రతినిధులు కోరగా మిలాద్ కమిటీ సభ్యులు సానుకూలత వ్యక్తం చేశారు. సిఎం వద్ద జరిగిన సమీక్షలో మంత్రి శ్రీధర్‌బాబు,డిజిపి జితేందర్ తదితరులు కూడా పాల్గొన్నారు.

# నేను ఇప్పటికీ రాజీనామాకు కట్టుబడి ఉన్నా

## ఆగస్టు 15లోగా చాలా చోట్ల రుణమాఫీ జరగలేదు: హరీష్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు29:** రుణమాఫీ చేయని గజదొంగ... నన్ను దొంగ అంటున్నాడని, నేను ఇప్పటికీ రాజీనామాకి కట్టుబడి ఉన్నానని ఆయన తెలిపారు. ఆగస్టు 15లోగా చాలా చోట్ల రుణమాఫీ జరగలేదని, రుణమాఫీ పాక్షికంగా మాత్రమే అయిందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారని ఆయన వెల్లడించారు. గురువారంనాడు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేశారు. రేవంత్‌రెడ్డి చిట్ చాట్‌లు కాదు, చీట్ చాట్‌లు అని, చిట్ చాట్‌కు రికార్డు ఉండదు కాబట్టే, గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మంత్రులు,మీ ఎమ్మెల్యేలు కూడా పూర్తిగా రుణమాఫీ కాలేదని చెబుతున్నారని, రుణమాఫీ కాలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే అధికారులపై పేపర్లు విసిరేశారన్నారు. నా ఛాలెంజ్ పంద్రాగస్టు లోగా రుణమాఫీ చేయాలని, కానీ ఎందుకు ఆగస్టు 15లోగా రుణమాఫీ చేయలేదని ప్రశ్నించారు. రుణమాఫీ పూర్తిగా కాలేదన్నది వాస్తవమని,రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందని తుమ్మల నాగేశ్వరరావు చెప్పారని తెలిపారు. రూ.50లక్షల ఇస్తూ దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి అని, నన్ను దొంగ అనడం ఏంటీ అన్నారు. ఢిల్లీలో రాహుల్‌గాంధీని రేవంత్‌రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నారని, వరంగల్ సభకు రాహుల్‌గాంధీని మూడు సార్లు పిలిచినా రావడం లేదన్నారు. వాల్మీకి స్కాం పట్టపగలు నిలువు దోపిడీ అని, ప్రభుత్వ డబ్బుతో కార్లు,బంగారం కొన్నారని పేర్కొన్నారు. ఆ స్కాంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఉన్నారని, ఈ కుంభకోణంపై విచారణ చేయాలని ఈడీని అడుగుతామన్నారు. న్యాయస్థానం గురించి మాట్లాడటం తప్పు అని సిఎం రేవంత్ వ్యాఖ్యలను తప్పుపట్టారు. ఓటుకు నోటు కేసులో బెయిల్ వచ్చినప్పుడు మీకు టిడిపి బిజెపిపొత్తు వల్లనే అని మేము అనొచ్చుగా, కానీ సంస్కారం ఉండి కాబట్టి అనట్లేదన్నారు. న్యాయం గెలిచింది కాబట్టే సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చిందన్నారు.



హైదరాబాద్‌లోని దుర్గం చెరువును ఆనుకొని ఉన్న అమర్ సొసైటీ కాలనీ

# అక్రమ 'దుర్గా'లకు నోటీసులు

>> సూచిస్తూ మార్కింగ్ చేశారు. మాదాపూర్‌లోని అమర్ సొసైటీ, నెక్టర్ గార్డెన్స్, డాక్టర్స్ కాలనీ, కావూరి హిల్స్‌లోని నిర్మాణాలు నోటీసులు జారీ చేసిన వాటిలో ఉన్నాయి. నోటీసులు అందుకున్న వారిలో ముఖ్యమంత్రి తమ్ముడి ఇళ్లు, పలువురు ఎమ్మెల్యేలు, సినీ, రాజకీయ ప్రముఖులు ఉండడం సంచలనంగా మారింది. నెలరోజుల్లో సదరునిర్మాణాలను తొలగించాలని, లేనిపక్షంలో తామే కూల్చివేస్తామని హెచ్చరించారు.ఓవైపు నగరంలో హైడ్రాకూల్చివేతల దూకుడుతో సంచలనంగామారగా, రాష్ట్రంలోనే అత్యంత ఖరీదైన మాదాపూర్‌లో అధికారులు జారీ చేసిన నోటీసులు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

హైటెక్ సిటీ పరిధిలోని మాదాపూర్‌లో సువిశాలంగా విస్తరించి ఉన్న దుర్గం చెరువుకు సీక్రెట్ లేక్ అనే పేరుంది. మాదాపూర్‌లో విస్తరించి ఉన్న చిన్న చిన్న కొండల మధ్య పొడవుగా విస్తరించి ఉన్న దుర్గం చెరువు నేడు నగరానికే తలమానికంగా మారింది. దుర్గం చెరువును అభివృద్ధి చేయడంతో పాటు ప్రతిష్టాత్మకంగా కేబుల్ బ్రిడ్జిని ఏర్పాటు చేయడంతో నగరంలో పర్యాటక ప్రాంతంగా వెలుగొందుతోంది. శేరిలింగంపల్లి మండల పరిధిలోని మాదాపూర్ సర్వే నెంబరు 64లో 28 ఎకరాల విస్తీర్ణంలో, రాయదుర్గం పైగా సర్వే నెంబరు 44లో 62 ఎకరాల విస్తీర్ణంలో దుర్గం చెరువు ఉంది. మరో 70 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఎఫ్‌టిఎల్ విస్తరించి మొత్తం 160.7 ఎకరాల్లో చెరువు ఉంది. కాగా ఈ చెరువు చుట్టూ వెలసిన పలు కాలనీలపై కొన్ని సంవత్సరాలుగా వివాదం కొనసాగుతుంది. మాదాపూర్‌లోని అమర్ సొసైటీ, నెక్టార్ గార్డెన్స్, డాక్టర్స్ కాలనీ, కావూరి హిల్స్‌లో నిర్మాణాలు దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లను ఆక్రమించి చేపట్టారంటూ గతంలో వివాదం చెలరేగింది. కాగా తాజాగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువుల రక్షణ, ఆక్రమణల తొలగింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా హైడ్రా వ్యవస్థను తీసుకురావడం, హైడ్రా ఆధ్వర్యంలో నగరంలోని పలు చెరువుల్లో కూల్చివేతలు చేపట్టడం సంచలనంగా మారింది. ఇదే క్రమంలో దుర్గం చెరువును ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాల మీద సైతం అధికారులు దృష్టి సారించారు. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల వద్ద గల వివరాల ఆధారంగా దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లను గుర్తించిన అధికారులు అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేస్తున్నారు. దుర్గంచెరువును ఆనుకొని వెలసిన మొత్తం నాలుగు కాలనీల్లోని 204 నిర్మాణాలకు తాజాగా అధికారులు నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారింది.వాల్టా చట్టంలోని సెక్షన్ 23(1) కింద శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు ఈ నెల 3వ తేదీ నుంచి ఈ కాలనీల్లోని నిర్మాణదారులకు నోటీసులు అందజేస్తున్నారు. నెల రోజుల్లో నిర్మాణాలను తొలగించాలని, లేని పక్షంలో తామే కూల్చివేస్తామని తాఖీదులు ఇచ్చారు.

రెవెన్యూ అధికారుల నుంచి నోటీసులు అందుకున్న వారిలో రాష్ట్రంలోని పలువురు రాజకీయ, సినీ రంగ ప్రముఖులు, వ్యాపార సంస్థలు ఉండడం సంచలనంగా మారుతుంది. స్వయంగా ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటికి సైతం అధికారులు నోటీసులు జారీ చేశారు. అధికారుల నోటీసులపై స్పందించిన ముఖ్యమంత్రి సోదరుడు తన నివాసం ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉంటే కూల్చివేయమని అన్నాడు. తాను 2016లో ఇళ్లు కొనుగోలు చేశానని, కొనుగోలు సమయంలో తన నివాసం ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉందనే సమాచారం తనకు లేదన్నారు. సమయం ఇస్తే ఇంట్లో సామాగ్రిని తొలగిస్తానని అన్నారు. మరోవైపు తిరుపతిరెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, సినీ, రాజకీయ నాయకుల నివాసాలు సైతం నోటీసులు అందుకున్న వాటిలో ఉన్నాయి. నోటీసుల జారీతో పాటు దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో వచ్చే నిర్మాణాలకు ఎఫ్ అని, బఫర్ జోన్ పరిధిలో వచ్చే నిర్మాణాలకు బి అని, పాక్షికంగా బఫర్ జోన్ పరిధిలోకి వచ్చే నిర్మాణాలకు బిపి అని అధికారులు మార్కింగ్ చేశారు. అధికారుల నోటీసులపై అమర్ సొసైటీ అసోసియేషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 30-08-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి రా.2.26,
పునర్వసు సా.5.55,
వర్జ్యం తె.2.29-4.12,
దు.ఉ.8.31-9.21,
2) మ.12.42-1.32
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** వ్యూహాత్మకంగా వ్యవహరించి ప్రత్యర్థులపై ఆధిపత్యం సాధిస్తారు. ప్రయాణాలు.

**వృషభం:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మిథునం:** ఉద్యోగాలలో స్వల్ప స్థాన మార్పులు వుంటాయి. ప్రయాణాలలో నూతన పరిచయం.

**కర్కాటకం :** దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**సింహం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. చర్చా గోష్టులలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యలు నుండి బయటపడతారు. నూతన వస్త్రా, వస్తువులు కొనుగోలు చేస్తారు.

**తుల :** కొత్త ఆశలు చిగురిస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**వృశ్చికం:** సంఘంలో మీదే పై చేయిగా వుంటుంది. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆనందం కలిగిస్తాయి. వాహన సౌఖ్యం.

**మకరం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**మీనం :** సోదరుల నుండి ఆస్తిలాభం పొందుతారు. గృహం, వాహనాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నిందితులకు బెయిలు అడిగి ఇస్తామా?

>> వచ్చిందని సిఎం రేవంత్ వ్యాఖ్యానించారు. దీన్ని సుప్రీంకోర్టు సీరియస్‌గా తీసుకున్నది. సిఎం హోదాలో ఉన్న వ్యక్తి ఇలాగే మాట్లాడుతాడా అని కోర్టు ప్రశ్నించింది. జస్టిస్ బిఆర్ గవాయి నేతృత్వంలోని సుప్రీం బెంచ్.. సిఎం రేవంత్ తీరును తప్పుబట్టింది. సిఎం చేసిన వ్యాఖ్యలు.. ప్రజల మెదళ్లలో అనుమానాలకు తావిస్తుందని ధర్మాసనం పేర్కొన్నది. వ్యక్తులు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుని నిందితులకు తాము బెయిల్ ఇస్తామా అని రేవంత్‌రెడ్డి తరఫు అడ్వకేట్లను ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తికి సుప్రీంకోర్టు పట్ల గౌరవం ఉండాలని అన్నారు. తమ ఆదేశాలపై విమర్శలు వచ్చినా తామేమీ బాధపడమని, కానీ తాము తమ అంతరాత్మ ప్రకారమే విధులను నిర్వర్తిస్తుంటామని ధర్మాసనం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి బాధ్యతగా ఉండాలి కదా? ఇలా ఎటా మాట్లాడుతారు? కోర్టులను రాజకీయాల్లోకి లాగడం ఏంటీ? రాజకీయ నాయకులను సంప్రదించి మేము ఆదేశాలు ఇస్తామా? మేము ఎవరి వ్యాఖ్యలు పట్టించుకోం, మేము మా విధి నిర్వహిస్తాం, మేము ప్రమాణ పూర్వకంగా పనిచేస్తాం. మేము ఎవరి పనుల్లో జోక్యం చేసుకోం, సర్వోన్నత న్యాయస్థానం అంటే గౌరవం లేదా? వ్యవస్థల పట్ల గౌరవం ఉండాలి. ఇలాంటి ప్రవర్తన ఉంటే ఓటుకు నోటు విచారణ రాష్ట్రం బయటే నిర్వహిద్దాం, అని జస్టిస్ గవాయ్ ధర్మాసనం తీవ్రంగా వ్యాఖ్యానించింది. సిఎం రేవంత్‌కు కౌన్సిలింగ్ ఇచ్చి మరోసారి రిపీట్ కానివ్వబోమని,సిఎం వ్యాఖ్యలపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వొద్దని రేవంత్ తరఫున అడ్వకేట్లు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అడ్వకేట్ల విజ్ఞప్తికి స్పందించిన జస్టిస్ గవాయి కేసు విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

# హైడ్రా కీలక నిర్ణయం.. ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసులు

**హైదరాబాద్, ఆగస్టు 29,ప్రభాతవార్త:** హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్స్ మాటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా) మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై క్రిమినల్ కేసులకు సిద్ధమైంది. ఆరుగురు అధికారులపై క్రిమినల్ నమోదు చేయాలని సైబరాబాద్ కమిషనర్‌కు హైడ్రా సిఫారసు చేసినట్లు సమాచారం..హెచ్ఎండీలో అక్రమంగా అనుమతులిల్చిన అధికారుల జాబితా సిద్ధం చేసి మరికొంతమందిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తుంది.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 29/08/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:9**
1st Prize Rs.100000/- 229680
2nd Prize Rs.7000/- 49706
3rd Prize Rs.3500/-
01278 19745 28507 31472 47676
70731 75181 80025 85969 92997
4th Prize Rs.200/-
2681 3513 4095 5965 6396
6556 7350 8813 9417 9694
5th Prize Rs.100/-
0436 0465 0993 1170 4122
6773 6927 7143 7268 9357
6th Prize Rs.50/-
0019 2417 3655 5823 7327 8884
0255 2531 3878 5893 7427 8951
0256 2568 3965 6113 7486 9096
0466 2573 4071 6174 7545 9161
0579 2651 4118 6250 7847 9189
0596 2883 4253 6432 7862 9191
0732 2885 4275 6492 8087 9226
0748 2945 4444 6500 8092 9393
1176 3121 4540 6511 8181 9492
1283 3224 4565 6616 8190 9573
1643 3280 4888 6761 8262 9625
1717 3298 5214 6807 8387 9685
1720 3299 5325 6808 8389 9715
1739 3305 5512 6943 8533 9856
1743 3437 5650 6990 8641 9942
1878 3543 5744 6998 8844
2067 3591 5765 7228 8874

**SINGAM SERIES Dr No:9**
1st Prize Rs.100000/- 626303
2nd Prize Rs.7000/- 29750
3rd Prize Rs.3500/-
42823 45664 47524 50087 63824
65558 84085 88752 95682 96099
4th Prize Rs.200/-
2236 2297 3832 4993 5674
5984 6089 6859 7024 9045
5th Prize Rs.100/-
0350 2398 2663 5459 5471
6298 6897 7696 8303 8772
6th Prize Rs.50/-
0005 1492 2971 4916 6596 8872
0022 1554 3024 5019 6679 8895
0032 1577 3028 5036 6764 8904
0137 1610 3043 5395 6913 9031
0286 1616 3217 5397 6978 9048
0474 1693 3251 5562 6983 9235
0570 1967 3292 5607 7194 9239
0742 2031 3488 5650 7210 9337
0949 2138 3564 5671 7213 9437
1064 2310 3669 5683 7293 9589
1069 2313 4185 5792 7567 9821
1110 2349 4350 5856 7605 9842
1141 2500 4465 5917 8119 9908
1196 2647 4542 5981 8312 9968
1247 2820 4615 6004 8627 9995
1329 2896 4641 6187 8646
1333 2929 4824 6295 8751

**KUIL SERIES Dr No:9**
1st Prize Rs.100000/- 249216
2nd Prize Rs.7000/- 83059
3rd Prize Rs.3500/-
18501 24300 43453 44910 45659
58774 59518 66000 86602 91948
4th Prize Rs.200/-
0074 0895 2997 4090 4468
4953 5170 5639 5991 6340
5th Prize Rs.100/-
0246 2850 3544 3800 5405
5495 7654 9184 9330 9531
6th Prize Rs.50/-
0029 1590 3842 5589 7170 9046
0100 2216 4040 5700 7297 9138
0107 2274 4095 5768 7346 9159
0137 2548 4097 5908 7545 9197
0433 2954 4164 6051 7721 9236
0475 3036 4305 6079 7803 9341
0503 3072 4340 6139 7832 9600
0605 3161 4681 6180 7836 9642
0615 3199 4752 6345 8132 9684
0830 3247 4837 6376 8280 9752
1018 3351 5010 6599 8596 9802
1176 3404 5027 6672 8624 9883
1248 3427 5122 6765 8787 9924
1253 3463 5127 6826 8803 9981
1268 3559 5206 6842 8829 9991
1395 3689 5458 7147 8858
1469 3693 5493 7151 9036

**ROSA SERIES Dr No:9**
1st Prize Rs.100000/- 825235
2nd Prize Rs.7000/- 78771
3rd Prize Rs.3500/-
12944 25583 35926 50119 55769
57032 57232 62326 62700 73073
4th Prize Rs.200/-
3332 4447 5678 5964 6101
6791 6982 7072 7090 9561
5th Prize Rs.100/-
0089 0232 0356 0649 2269
3563 5565 8662 8765 9353
6th Prize Rs.50/-
0022 1748 3416 5122 7075 8239
0216 1757 3454 5261 7089 8261
0280 1870 3613 5774 7093 8526
0362 1891 3643 5799 7115 8553
0475 1909 3711 5889 7138 8564
0545 2243 3745 5965 7275 8796
0554 2440 4014 6025 7345 8923
0749 2478 4057 6435 7399 8998
0847 2534 4248 6501 7521 9461
1001 2668 4372 6598 7547 9482
1004 2694 4452 6599 7568 9627
1069 2741 4654 6689 7689 9661
1108 3025 4765 6723 7724 9815
1203 3052 4800 6743 7954 9834
1358 3099 4842 6855 8022 9842
1370 3283 4968 6926 8175
1716 3286 5018 6984 8188

**DEAR SERIES Dr No:9**
1st Prize Rs.100000/- 334717
2nd Prize Rs.7000/- 43602
3rd Prize Rs.3500/-
05137 19736 20437 32663 34949
78566 79562 82645 89847 98253
4th Prize Rs.200/-
0121 1741 3270 4060 5018
5066 5086 5872 7997 8316
5th Prize Rs.100/-
0651 0840 1062 2865 3017
4742 4747 7424 7435 8538
6th Prize Rs.50/-
0036 1528 2791 5543 7316 8319
0173 1644 2818 5690 7377 8371
0241 1652 2993 5736 7401 8386
0243 1760 3180 5738 7432 8452
0617 1790 3298 5948 7760 8642
0652 1821 3380 5968 7814 8660
0679 1896 3532 6017 7964 8915
1153 1948 3788 6100 8009 8933
1192 2068 3862 6272 8088 8935
1238 2131 4116 6536 8120 9037
1271 2148 4199 6663 8163 9352
1358 2248 4499 6818 8200 9404
1360 2345 4503 6822 8219 9686
1367 2403 4846 6932 8241 9959
1443 2534 4872 7043 8272 9979
1446 2586 4959 7198 8282
1458 2717 5147 7290 8296

**THANGAM SERIES Dr No:9**
1st Prize Rs.100000/- 741232
2nd Prize Rs.7000/- 47833
3rd Prize Rs.3500/-
04461 22068 32457 36202 40928
42791 71964 72223 83197 90841
4th Prize Rs.200/-
1851 1891 2866 3416 7423
8009 8096 9235 9270 9520
5th Prize Rs.100/-
0435 3048 5278 7463 7694
7717 8111 8288 8477 9319
6th Prize Rs.50/-
0227 1972 2927 4611 6441 8304
0454 2121 2974 4741 6522 8345
0468 2169 3091 4813 6549 8677
0541 2319 3132 4969 6587 8720
0694 2347 3314 4999 6703 8734
1007 2354 3367 5182 6777 9010
1107 2394 3533 5253 6902 9017
1141 2427 3586 5255 6935 9083
1145 2512 3818 5312 6993 9093
1205 2622 3923 5458 7054 9121
1326 2664 4023 5509 7473 9181
1342 2739 4159 5541 7591 9367
1346 2806 4233 5670 7611 9809
1612 2840 4367 5726 7711 9992
1629 2906 4403 5856 7784 9997
1670 2912 4437 6013 8057
1958 2922 4511 6153 8134

## THE GOVERNMENT OF BODOLAND
Results of 29/08/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:9**
1st Prize Rs.100000/- 491801
2nd Prize Rs.7000/- 16742
3rd Prize Rs.3500/-
04958 22079 31809 32139 40551
43065 72911 73699 76349 86153
4th Prize Rs.200/-
1446 2288 3340 3520 3627
4729 4790 4802 6261 9391
5th Prize Rs.100/-
0684 1263 2555 2780 3815
4355 5072 8546 8682 9240
6th Prize Rs.50/-
0034 1874 3511 4983 6730 8290
0152 1918 3626 5053 6774 8472
0257 1941 3759 5144 6891 8664
0326 1984 4096 5207 6895 8855
0876 2119 4181 5293 7061 8971
0954 2127 4193 5451 7231 9034
0974 2283 4194 5651 7434 9346
1179 2610 4260 5679 7455 9433
1226 2885 4295 5708 7525 9438
1231 3020 4382 6193 7604 9504
1337 3090 4453 6206 7660 9544
1409 3182 4497 6386 7690 9623
1579 3241 4503 6388 7782 9696
1604 3328 4631 6409 8020 9903
1831 3384 4643 6489 8051 9964
1839 3387 4669 6592 8058
1854 3509 4684 6651 8103

**NALLANERAM SERIES Dr No:9**
1st Prize Rs.100000/- 462251
2nd Prize Rs.7000/- 55629
3rd Prize Rs.3500/-
01710 06807 19344 49834 55192
58338 58541 63287 86365 87123
4th Prize Rs.200/-
0658 2677 2815 4535 4640
5120 6237 8208 9057 9221
5th Prize Rs.100/-
0712 1894 3135 4231 6083
7722 8526 8629 9044 9579
6th Prize Rs.50/-
0271 2620 3852 5977 7101 8464
0282 2729 3863 6111 7246 8489
0453 2748 3955 6351 7299 8603
0471 2757 4030 6432 7329 8739
0728 2897 4069 6455 7379 9131
0754 2949 4206 6526 7598 9138
0810 2988 4310 6556 7754 9198
0834 3147 4498 6591 7859 9347
0847 3159 4558 6605 7899 9380
0878 3170 4650 6641 8002 9553
1127 3216 4712 6695 8043 9646
1279 3397 4775 6712 8178 9764
1766 3482 4889 6826 8269 9790
2013 3489 4892 6838 8300 9852
2117 3533 5476 6851 8329 9950
2226 3662 5516 6895 8408
2401 3819 5678 6977 8426

**KUMARAN SERIES Dr No:9**
1st Prize Rs.100000/- 257907
2nd Prize Rs.7000/- 11809
3rd Prize Rs.3500/-
09425 33830 35343 36726 56495
65283 67398 85140 87122 98026
4th Prize Rs.200/-
0558 1594 1930 2028 2343
3285 4348 4532 4600 5639
5th Prize Rs.100/-
3217 3548 3738 3785 4170
4617 4671 5312 7589 8271
6th Prize Rs.50/-
0154 2181 3734 6047 7196 8660
0210 2187 3887 6082 7418 8686
0269 2302 3899 6264 7507 8782
0355 2738 4021 6301 7615 8843
0497 2770 4048 6337 7716 8860
0520 2874 4099 6460 7721 8968
0680 3003 4477 6490 7782 9025
0848 3024 4674 6493 7805 9056
1454 3085 4675 6550 8125 9236
1478 3331 4867 6593 8197 9396
1486 3343 5078 6604 8220 9537
1547 3443 5487 6669 8226 9663
1592 3507 5508 6926 8249 9671
1652 3510 5748 7014 8324 9758
1688 3580 5763 7131 8412 9939
1743 3639 5769 7173 8555
2047 3693 5939 7190 8587

**VISHNU SERIES Dr No:9**
1st Prize Rs.100000/- 682116
2nd Prize Rs.7000/- 33092
3rd Prize Rs.3500/-
10811 21018 26946 27992 33168
33291 54842 61455 69294 90627
4th Prize Rs.200/-
0530 1286 3764 4158 5187
6331 8288 8459 8839 8998
5th Prize Rs.100/-
0086 1922 2540 3527 4617
6393 7451 7913 8011 9501
6th Prize Rs.50/-
0085 1035 2456 4034 5963 8076
0155 1052 2554 4050 6061 8084
0193 1205 2592 4136 6072 8929
0227 1226 3013 4221 6074 8947
0267 1249 3076 4333 6169 9019
0297 1298 3077 4336 6424 9110
0308 1315 3177 4425 6581 9236
0380 1320 3184 4565 6649 9296
0407 1394 3228 4643 6899 9379
0443 1458 3243 5194 7295 9490
0458 1551 3382 5294 7392 9628
0474 1585 3677 5343 7399 9649
0650 1617 3749 5449 7435 9829
0686 1670 3785 5544 7492 9910
0721 1874 3791 5616 7843 9996
0855 2022 3844 5739 7874
0926 2337 3876 5808 8055

**SWARNALAXMI SERIES Dr No:9**
1st Prize Rs.100000/- 351214
2nd Prize Rs.7000/- 73889
3rd Prize Rs.3500/-
16537 16857 49184 51657 62626
73115 73507 84201 84800 95772
4th Prize Rs.200/-
0837 1059 2562 3026 4498
4717 5135 7369 8738 8956
5th Prize Rs.100/-
0009 0453 1572 2249 2273
2436 7871 7961 9148 9923
6th Prize Rs.50/-
0048 2279 3830 5231 6952 8603
0127 2356 3843 5419 7096 8626
0331 2434 3905 5485 7232 8802
0467 2441 3932 5491 7290 8968
0725 2506 4018 5910 7337 9084
1004 2668 4139 5963 7351 9185
1057 2956 4217 6065 7460 9273
1092 3047 4262 6075 7858 9293
1176 3150 4388 6102 7925 9311
1329 3191 4427 6133 7999 9349
1348 3282 4480 6156 8248 9642
1580 3283 4605 6210 8295 9643
1756 3410 4656 6346 8300 9684
1965 3551 4690 6450 8413 9926
2092 3573 4898 6634 8449 9964
2177 3600 4906 6838 8488
2202 3648 4923 6855 8506

**LION SERIES Dr No:9**
1st Prize Rs.100000/- 126227
2nd Prize Rs.7000/- 94159
3rd Prize Rs.3500/-
15497 15753 26495 37248 48102
59410 61399 72331 83285 94775
4th Prize Rs.200/-
1395 2178 2744 3042 3133
3375 6101 6783 9542 9810
5th Prize Rs.100/-
0621 0941 2179 3953 4371
4450 4652 6356 9594 9672
6th Prize Rs.50/-
0070 1916 3450 5246 6989 8782
0113 2059 3526 5422 7180 8800
0132 2069 3657 5460 7255 8819
0255 2079 3694 5580 7263 8831
0409 2219 3917 5641 7441 8985
0412 2266 4001 5681 7456 9126
0441 2307 4441 5922 7600 9144
0563 2414 4503 5985 7606 9341
0665 2430 4532 6055 7708 9383
0764 2564 4625 6191 7791 9440
1192 2607 4868 6211 7855 9451
1332 2844 4974 6249 8317 9453
1488 2980 5000 6418 8554 9459
1529 3074 5012 6497 8598 9912
1672 3097 5104 6547 8653 9974
1681 3129 5178 6683 8712
1862 3201 5234 6952 8765

# దేవాదుల 2025 మార్చికి పూర్తి

## ఇక 170 రోజులు ఎత్తిపోయనున్న గోదావరి నీళ్లు
## ప్రాజెక్టు మూడు దశలతో 39.15 టిఎంసిల నీటివినియోగం
## ఐదు లక్షల 57వేల ఎకరాలకు సాగునీరు
## ఏడు జిల్లాలు సస్యశ్యామలం
## నేడు పంపింగ్ స్టేషన్‌వద్ద ప్రాజెక్టుపై మంత్రి ఉత్తమ్ సమీక్ష

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** దేవాదుల ఎత్తిపోతల పథకం పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి వస్తే గోదావరి నీళ్ళు 170 రోజులు ఎత్తిపోయడమే కాకుండా 89,312ఎకరాలలకు కొత్తగా సాగునీటి వసతి కలగడంతోపాటు తెలంగాణలోని ఏడు జిల్లాలు సస్యశ్యామం కానున్నాయి. దేవాదుల ఎత్తిపోతల పథకంకు తన మొదటి ప్రాధ్యానతగా రాష్ట్రప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకోవడమే కాకుండా మార్చి 2025నాటికి తుదిదశ పనులను పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకొంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించాలన్న రాష్ట్రప్రభుత్వ సంకల్పంమేరకు నీటిపారుదలశాఖ ఇంజనీర్లు పనులను వేగంగా చేయడానికి పూనుకున్నారు. దేవాదులను 2004-05ఆర్థిక సంవత్సరం రూ.6016 కోట్ల అంచనా వ్యయంతో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెట్టింది. కాలక్రమేణ ప్రాజెక్టును మూడు దశల్లో పూర్తిచేయాలనే ప్రణాళికతో విస్తరించారు,. దీనితో ప్రాజెక్టు వ్యయం రూ.17500కోట్లకు పెరిగింది.ఇప్పటి వరకు రూ.14,188కోట్ల ఖర్చుతో ప్రాజెక్టు నిర్మాణం పనులు తుది దశకు చేరుకున్నాయి. మొత్తం 33224 ఎకరాలుగా నిర్ణయించగా ఇప్పటివరకు 30,288 ఎకరాలను సేకరించారు. మరో 2,957ఎకరాలను సేకరించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మొదటి దశలో మూడు రిజర్వాయర్లు, నాలుగు పంపుహౌజ్‌లు నిర్మించారు. లక్షా24వేల ఎకరాకలు నీరు అందించారు. అదే విధంగా రెండో దశలో 9రిజర్వాయర్లు ఏడు పంపుహౌజ్‌లు నిర్మించారు. దీనితో లక్షా 93వేల ఎకరాకలు ఆయకట్టు ఏర్పడింది.మొత్తంగా ఇప్పటి వరకు దేవాదుల ఎత్తిపోథల పథకం కింద 20 పంపుహౌజ్‌ల నిర్మాణం పూర్తిచేశారు. ఐదు కొత్త చెరువులతోపాటు తొమ్మిది చెరువులను విస్తరించి అభివృద్ధి పరిచారు. మూడు కొత్త చెరువుల నిర్మాణం ముగింపు దశలో ఉన్నాయి. దేవాదుల ప్రాజెక్టు తుదిదశ కీలకమలుపులో ఉన్న ప్రస్తుత సమయంలో శుక్రవారం దేవాదుల పంపింగ్‌సైట్ తుపాకులగూడెంను నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, మహిళాశిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క సందర్శించి అక్కడే పనుల ప్రగతిపై సమీక్ష చేపట్టబోతున్నారు. యుద్ధ ప్రాతిపదికన మూడో దశను పూర్తి చేసి రెండులక్షల 40వేల ఎకరాలకు నీరు అందించడానికి అవసరమైన కార్యాచరణ రూపొందించే అవకాశం ఉంది. 10 పంపుహౌజ్‌ల ద్వారా 1750 కూసెక్కుల నీటిని ఎత్తిపోయాలనేది ప్రభుత్వ లక్ష్యం. బహుళ నీటి నిల్వలు కలిగిన ఎత్తిపోతల పథకంగా దేవాదుల పేరొందినది. గోదావరి నుంచి 469 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయాలనే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నం అందరు తప్పుపట్టినా ఇప్పుడు 170రోజులు ఎత్తిపోసే ఆనాటి ఆలోచన కార్యరూపం దాల్చింది. మొత్తంగా మూడు దశలు పూర్తి చేస్తే 39.15టిఎంసిలు దేవాదుల నుంచి ఎత్తిపోసి ఐదులక్షల 57వేల ఎకరాలకు సాగునీరు అందటంతోపాటు తాగునీరు కూడా ఇబ్బంది లేకుండా పోతుంది. ఈ పథకంకు 499మె.వా. విద్యుత్‌ను ఉపయోగిస్తారు.

# మొక్కలు పెంచడం అనివార్యం

## నిర్లక్ష్యం చేస్తే గాలిని కూడా కొనాల్సి వస్తుంది
## నర్సరీ మేళాను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మొక్కలు పెంచడం అనివార్యమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఇప్పటి వరకు నీళ్ల మాత్రమే కొంటున్నామని,ప్రకృతిని చెట్లను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో గాలిని కూడా కొనాల్సి వస్తుందని మంత్రి ఆందోళన వ్యక్తం చేసారు.గురువారం నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో 16వ గ్రాండ్ నర్సరీ మేళా పేరుతో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా హార్టికల్చర్ షోను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడారు.ఇప్పటికే కొన్ని పట్టణాలు ఆక్సిజన్‌ను కొనుక్కునే పరిస్థితి ఉందన్నారు.ఢిల్లీలో ఆక్సిజన్ కేంద్రాలు వెలుస్తున్నాయన్నారు.మంచినీళ్లు కొనుక్కోవడమే కాకుండా చివరికి గాలిని కూడా కొనుక్కునే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. నర్సరీ మేళాలో అందమైన పూల మొక్కలు రూ 50ల నుంచి ంరూ 3లక్షల వరకు ఖరీదైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మొక్కల ప్రియులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని,మేళాను విజయవంతం చేయాలన్నారు.వివిధ రాష్ట్రాల నుంచి 150స్టాల్స్ ఎగ్జిబిట్స్ వచ్చాయని వివరించారు.

# కొలనుపాక జైన దేవాలయాన్ని సందర్శించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**ఆలేరు, ప్రభాతవార్త:** ఆలేరు మండల కేంద్రం కొలనుపాక గ్రామంలో కొలనుపాక జైన దేవాలయంను సందంర్శించడానికి వచ్చిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డివ్డ, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్రలు ఘనంగా స్వాగతం పలికారు. కొలనుపాకలో శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని, అభిషేక పూజలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్, వేద పండితులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో రాష్ట్ర గవర్నర్‌కు స్వాగతం పలికారు. తొలుత దేవాలయం ముందు బతుకమ్మలు, బోనాలు, కోలాటలతో మహిళలు స్వాగతం పలికారు.

# మావోయిస్టు నేత మున్షీజెట్టీ అరెస్టు

## అతడి తలపై రూ.24 లక్షల రివార్డు



**చర్ల, ప్రభాతవార్త:** నిషేధిత సిపిఐ మావోయిస్టు సంస్థకు చెందిన మావోయిస్టు నేత వికాస్ అలియాస్ సైను మున్షీ అరెస్టు చేయడంలో ఫర్సెగఢ్, ఛస్బల్ 13/ఈ కార్ప్స్ పోలీసులు సంయుక్తంగా చర్యలు తీసుకుని భారీ విజయం సాధించారు. ఇతనిపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ.8లక్షలు, మహారాష్ట్ర ప్రభుత్వం రూ.16లక్షలు మొత్తంగా రూ.24లక్షల రివార్డును ఉంది. పోలీసు ఉన్నతాధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. వికాస్ అలియస్ సైనుజెట్టి సౌత్ గడ్చిరోలి డివిజన్ అహేరి దళం డీవీసీఎంగా పనిచేస్తూ మావోయిస్టు కార్యకలాపాల్లో చురుగ్గా వ్యవహరించాడు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర తెలంగాణ రాష్ట్రాల్లో మావోయిస్టులు నిరంతరం దాడులు చేస్తూనే ఉన్నారు. మహారాష్ట్రలోని గడ్చిరోలి అహేరి దళం యొక్క డీవీసీఎం అయినందున ఛత్తీస్ఘడ్‌కు చెందిన సర్వాది నేషనల్ పార్క్ ఏరియా కమిటీ నాయకుడు చికిత్సలో సహకారాన్ని అందించారు. చికిత్స కోసం తీసుకెళ్తుండగా డీవీసీఎం వికాస్‌ను ఫర్సెగఢ్ పోలీసులు పట్టుకున్నారు. తీవ్ర అనారోగ్యంతో సరైన చికిత్స తరువాత అరెస్టు చేశారు. అరెస్టు అయిన మావోయిస్టు వద్దనుంచి రూ.80వేల నగదు, మావోయిస్టు యూనిఫాం, మావోయిస్టు సాహిత్యం, కరపత్రాలు, నోట్‌బుక్‌లు, మందులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

# హైడ్రాతో సామాన్యులకు ఇబ్బంది ఉండదు

## హైడ్రా కమిషనర్ రంగనాథ్
## వెస్ట్‌జోన్ బిల్డర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం




వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్, వెస్ట్‌జోన్ బిల్డర్స్

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), ఆగస్టు 29, ప్రభాతవార్త:** సామాన్య ప్రజానికానికి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా,చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను కబ్జాచేసే వారిపై ప్రభుత్వం నిబద్ధతతో చర్యలు తీసుకుంటుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పేర్కొన్నారు. నేరేడ్కో వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైడ్రాపై అవగాహన సదస్సు నిర్వహించారు. అసోసియేషన్ ఛైర్మన్ మమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.లక్ష్మీనారాయణలు హైడ్రానుస్వాగతిస్తూ ఆక్రమణల నుంచి ప్రభుత్వ ఆస్తులను, చెరువులను రక్షించే అంశంలో అసోసియేషన్ సంపూర్ణ మద్దతు అందిస్తుందని ప్రకటించారు. అసోసియేషన్ శెక్రటరీ కెవి ప్రసాద్‌రావు మాట్లాడుతూ హైడ్రా పరిధిని ఇంకా విస్తరించి అక్రమ కట్టడాలను నివారించాలని కోరారు. తెలంగాణ నేరేడ్కో వైస్ ప్రెసిడెంట్ సత్యం శ్రీరంగం పలు సమస్యలను హైడ్రా కమిషనర్ దృషికి తీసుకువచ్చారు. అనంతరం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అసోసియేషన్ వారు చెప్పిన సమస్యలు, సూచనలను రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చి స్తానని తెలిపారు. సామాన్యులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించ కుండా హైడ్రా పనిచేస్తుందన్నారు. సభ్యులు అడిగిన సందేహాలకు కమిషనర్ రంగనాథ్ సమాదానం ఇచ్చారు. ఈకార్యక్రమంలో నేరేడ్కో వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ కోశాధికారి కే.సుభాష్ బాబు, ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, మన్నె రవి, నార్నె శ్రీనివాసరావు,నరేంద్ర ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తులకు జన్మనిచ్చిన నేలపై అడుగుపెట్టడం అదృష్టం

## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ఎందరో కళాకారులు, కవులు, రచయితలు ప్రఖ్యాతిగాంచిన మహోన్నత వ్యక్తులు జన్మనిచ్చిన ఈ నేలపై అడుగుపెట్టడం అదృష్టం అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. గురువారం జనగామ జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్‌తోపాటు అదనపు కలెక్టర్లు శాలువాలు కప్పి పూలమొక్కలతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను సందర్శించి పరిశీలించారు. అనంతరం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, జాయింట్ సెక్రటరీ భవాని శంకర్, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్, అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ గీతాన్ని ఆలపించి జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై వివిధ శాఖలజిల్లా అధికారులు,జిల్లాకు చెందిన ప్రముఖ కవులు, కళాకారులు, జాతీయ రాష్ట్ర పురస్కార గ్రహీతలతో సమావేశమయ్యారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ ఈసందర్భాన్ని జీవితకాలం జ్ఞాపకముంచుకుంటానని, ఎందరో కళాకారులు, కవులు, రచయితలు, ప్రఖ్యాతిగాంచిన మహోన్నత వ్యక్తులకు జన్మనిచ్చిన ఈ నేలపై అడుగుపెట్టడం తన అదృష్టం అన్నారు. సమాజ పరివర్తన, రూపకకర్తలు, విధి విధాన రూపకర్తలు, ఒకే వేదికపై ఇరువైపులా ఆసీనులై ఉండటం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. సమాజంలోని ఈరెండు వర్గాలు భుజం భుజం కలిపి పనిచేసినప్పుడే గొప్ప మార్పుని మనం చూడగలమని తెలిపారు.

# ఎసిబి వలలో కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్

## రూ. లక్ష లంచంతో పట్టుబడిన బొమ్మల శ్రీనివాస్‌రాజు
## 5 లక్షల రూపాయల లంచం డిమాండ్
## నిఘా పెట్టి పట్టుకున్న ఎసిబి అధికారుల బృందం



లంచం తీసుకుని ఎసిబికి పట్టుబడిన అసిస్టెంట్ రిజిస్ట్రార్ బొమ్మల శ్రీనివాస్‌రాజు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లోని డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కో ఆపరేటీవ్ సొసైటీస్ ఆఫీ స్‌లో అసిస్టెంట్ రిజి స్ట్రార్ బొమ్మల శ్రీనివాస్ రాజు లక్ష రూపాయల లంచం తీసుకుని ఎసిబి అధికారులకు పట్టుబడ్డా రు. ఎసిబి రైడ్స్ జరుగుతున్నాయని భావిం చి కలెక్టరేట్‌లోని ఆఫీస్‌లో ఉండి ప్రాంగణంలో ఉన్న తన కారులో డిక్కిలో లక్ష రూపాయలు పెట్టుమని బాధిత ఫిర్యాదుదారునికి చెప్పి ఎట్టకేలకు ఆ అధికారి ఎసిబి అధికారులకు ప ట్టుబడ్డారు. గురు వారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా డిప్యూటీ రిజి స్ట్రార్ కోఆ పరేటీవ్ సొసై టీస్ ఆఫీస్‌లో, కలె క్టరేట్ ప్రాంగణంలో ఎసిబి సిటీ రేంజ్-2 యూనిట్ డిఎస్‌పి శ్రీధర్ ఎసిబి అధికారుల బృందం నిఘా పెట్టి లక్ష రూపాయల లంచం సొమ్మును పట్టుకున్నారు. ఎసిబి అధికారులు నిఘా పెట్టి ఆ కారును సోదా చేసి కారు డిక్కీలో ఉన్న లక్ష రూపాయలను పట్టుకున్నారు. బొమ్మల శ్రీనివాస్‌రాజును కలెక్టరేట్ ప్రాంగణంలోని కారు ఎవరిది అని ప్రశ్నించి కారు వద్దకు వెళ్లి డిక్కీలో ఉన్న లక్ష రూపాయలు ఎసిబి అధికా రులు పట్టుకుని పరీక్షలు చేశారు. డిఎస్‌పి శ్రీధర్ విలేకరులతో మాట్లాడుతూ నవభారత్ కోఆపరేటీవ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ హైదరాబాద్ ద్వారా ఫిర్యాదుదారు కుటుంబసభ్యులు, అతని స్నేహితుడిపై దాఖలు చేసిన కేసులకు అనుకూలంగా వ్యవరించటానికి బొమ్మల శ్రీనివాస్‌రాజు 5లక్షల రూపాయలు వారి నుంచి డిమాండ్ చేసి లక్ష రూపాయలు లంచం కారులో పెట్టించి తీసుకున్నట్లు తెలిపారు. బాధితులు ఎసిబిని ఆశ్రయించటం జరిగిందన్నారు. డిక్కీలో పేపర్లపై ఉన్న లక్ష రూపాయలు పట్టుకోవటం జరిగిందన్నారు. ఆ వెంటనే లక్షరూపాయలు, డిక్కీలో ఉన్న పేపర్లను పరీక్షలు చేయగా లంచంగా తీసుకున్నారని తేలటంతో కేసు నమోదు చేయటం జరిగిందని డిఎస్‌పి శ్రీధర్ పేర్కొన్నారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ బొమ్మల శ్రీనివాస్ రాజు లక్ష రూపాయలు లంచం తీసుకున్నందున రికవరీ చేసి అరెస్ట్ చేసి ఎసిబి నాంపల్లి కోర్టుకు రిమాండ్ చేయటం జరిగిందని ఎసిబి అధికారులు పేర్కొన్నారు.

# సెప్టెంబర్ 1న లాసెట్ సీట్ల కేటాయింపు

## నేడు వెబ్‌అప్షన్ల ఎడిట్‌కు తుది గడువు
## సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వ హించిన లాసెట్, పీజీ లాసెట్-2024 కౌన్సె లింగ్‌లో భాగంగా వెబ్ ఆప్షన్ల గడువు ముగి యగా.. నేటితో వెబ్ ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం గడువు ముగియనుంది. సెప్టెంబర్ 1న మొదటి విడత సీట్ల కేటాయింపు చేపట్టను న్నారు. లాసెట్ కౌన్సెలింగ్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేయ డానికి ఈ నెల24 వరకు అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. జులై 24న కౌన్సెలింగ్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. ఈ నెల 5 నుంచి 24 వరకు విద్యార్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేయడానికి అవకాశం కల్పించారు. దరఖాస్తు సమయంలోనే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా నిర్వహించారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను ఈ నెల 25న ప్రకటించారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారు ఈ నెల 27, 28 తేదిల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి గడువును ఇచ్చారు. వెబ్ ఆప్షన్లకి ఎడిట్ చేసుకోవడానికి ఈ నెల 29, 30 తేదిల్లో అవకాశం కల్పించారు. మొదటి విడత సీట్ల కేటాయింపును సెప్టెంబర్ 1న చేపట్టనున్నారు. గతంలో ఈ నెల 31న సీట్ల కేటాయింపు చేయాలని నిర్ణయించినప్పటికీ కొన్ని కాలేజీలకి అనుమతులు ఆలస్యంగా రావడంతో షెడ్యూల్‌లో మార్పులు చేసినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబు తెలిపారు. సీటు పొందిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ట్యూషన్ ఫీజు చెల్లించి సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాష్ట్రంలోని లా కాలేజీలకి అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో కౌన్సెలింగ్‌లో వెబ్ ఆప్షన్లకి అవకాశమిచ్చారు. గత ఏడాది రాష్ట్రంలో 30 కాలేజీలకు అనుమతి ఉండగా.. వాటిలో 3 సంవత్సరాల లా కోర్సు కాలేజీలు 25 ఉంటే .. వాటిలో 4910 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 5 సంవత్సరాల లా కోర్సుకు సంబంధించి 22 కాలేజీలు ఉండగా.. వాటిలో 2280 సీట్లున్నాయి. పీజీ లా కోర్సుకు సంబంధించి 19 కాలేజీలుంటే.. వాటిలో 990 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# కృష్ణా బేసిన్‌కు పోటెత్తిన వరద

## జూరాల 42గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల
## 2,95,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు
## శ్రీశైలం డ్యాం 10గేట్లు ఎత్తివేత
## ప్రాజెక్టుల్లో కొనసాగుతున్న విద్యుదుత్పత్తి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 29, ప్రభాతవార్త:** కర్ణాటక ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణాబేసిన్‌లోని ప్రాజెక్టులకు వరద మళ్లీ పెరిగింది. కర్ణాటలోని ఎగున నుంచి జూరాల డ్యాంకు భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. గురువారం జూరాలకు రాత్రి 9గంటల వరకు అందిన సమాచారం మేరకు 2,95,000 క్యూసెక్కుల వరద చేరగా 42గేట్లు ఎత్తి స్పిల్ వే ద్వారా 2,85,600 క్యూసెక్కులు దిగువకు వదిలారు. పవర్ హౌజ్‌కు 19వేల683క్యూసెక్కులు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 8.010టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. జూరాల ఎడమ కాలువకు 820క్యూసెక్కులు, కుడి కాలువకు 620, ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు 50, సమాంతర కాలువకు 500, కోయిల్‌సాగర్‌కు 630క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల నుంచి మొత్తంగా 3,07,627 క్యూసెక్కులు అవట్‌ఫ్లో నమోదైంది.

- నారాయణపూర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది. మధ్యాహ్నం ఒంటిగంటకు అందిన సమాచారం మేరకు ప్రాజెక్టుకు 1,85,000 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో నమోదు అయింది. దీంతో ప్రాజెక్టు 30గేట్లు ఎత్తి 1,85,318 క్యూసెక్కులు దిగువకు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నీటిమట్టం 492.25మీ. 33.313టీఎంసీలు కాగా ప్రస్తుతం 491.14మీటర్లు, 28.41టీఎంసీల నీట్టిమట్టం ఉన్నది.

**శ్రీశైలం డ్యాం 10గేట్లు ఎత్తివేత**

శ్రీశైలం జలాశయం బుధవారం నుంచి మళ్లీ తెరుచుకున్నాయి. ఈ ఏడాది ఇది రెండోసారి. గురువారం సాయంత్రం 6గంటలకు డ్యాం అధికారులు అందించిన సమాచారం మేరకు జలాశయానికి జూరాల గేట్ల ద్వారా 2,66,097,పవర్‌హౌజ్ ద్వారా 20,337 క్యూసెక్కుల వరద వచ్చి చేరగా మొత్తంగా 2,86,434 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. దీంతో డ్యాం 10గేట్లను 10అడుగులకు మేర ఎత్తి సాగర్‌కు నీటి విడుదల చేశారు. ఏపీ పవర్ హౌజ్‌కు 30,523క్యూసెక్కులు, తెలంగాణ పవర్ హౌజ్‌కు 37,822క్యూసెక్కులు విడుదల చేయగా స్పిల్‌వే ద్వారా 2,79వేల830 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేశారు.

## గచ్చిబౌలిలో ప్రేమోన్మాది ఘాతుకం..

# కత్తితో దాడిచేసి ప్రియురాలి దారుణహత్య

## అడ్డుకునేందుకు యత్నించిన మరో ముగ్గురు యువతులకు గాయాలు
## ఆత్మహత్యకు యత్నించిన ప్రేమోన్మాది- తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స



నిందితుడు రాకేష్(ఫైల్)



దీప్నా తమాంగ్(ఫైల్)

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 29, ప్రభాతవార్త:** గచ్చిబౌలి పరిధిలోని గోపన్‌పల్లిలో ఓ ప్రేమోన్మాది ఘాతుకానికి ఒడిగట్టాడు. అనుమానంతో తన ప్రియురాలిని కత్తితో పొడిచి దారుణంగా హత్య చేశాడు. అడ్డుకునేందుకు యత్నించిన మరో ముగ్గురు యువతులపైనా దాడి చేయడంతో వారు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. హత్య చేసిన తర్వాత పరారైన నిందితుడు మోయినాబాద్ వద్ద విద్యుత్ తీగలను పట్టుకొని ఆత్మహత్యకు యత్నించి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. పశ్చిమబెంగాల్‌లోని కుచ్‌బీహార్ జిల్లా లంకపారకు చెందిన దీప్నా తమాంగ్(26) కొన్ని రోజుల క్రితం నగరానికి వలసవచ్చి గోపన్‌పల్లిలో నివాసం ఉంటుంది.బ్యూటీపార్లర్‌లో బ్యూటిషియన్‌గా పనిచేస్తున్న దీప్నా తమాంగ్ తనతో పాటు పనిచేసే మరో ముగ్గురు యువతులు సావిత్రి, పునితా, క్రిష్ణ తమాంగ్‌లతో కలిసి గోపన్‌పల్లిలో గది అద్దెకు తీసుకొని ఉంటుంది. దీప్నా తమాంగ్‌కు పెళ్లయి కుమారుడు ఉన్నాడు. భర్తతో విబేధాలు రావడంతో విడిగా ఉంటుంది. కాగా బెంగళూరులో దీప్నా తమాంగ్ పనిచేసే సమయంలో బీదర్‌కు చెందిన రాకేష్(25) అనే యువకుడితో పరిచయం ఏర్పడింది.దీప్నా హైదరా బాద్‌కు రాగా రాకేష్ కూడా నగరానికి వచ్చి మాదా పూర్‌లోని ప్రైవేటు హాస్టల్‌లో నివాసం ఉంటూ బ్యూటీపార్లర్‌లో పనిచేస్తున్నాడు.

ఇదిలా ఉండగా మూడేళ్లుగా వీరు ప్రేమించుకుంటుండగా, కొన్ని రోజులుగా దీప్నా మరొకరితో సన్నిహితంగా ఉంటుందనే అనుమానంతో ఇద్దరి మద్య విబేధాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో బుధవారం రాత్రి 11 గంటలకు దీప్నా ఇంటికి వచ్చిన రాకేష్ మాట్లాడాలంటూ బయటకు పిలిచాడు. ఆమె బయటకు రాగానే కత్తితో దీప్నా తమాంగ్ మీద విచక్షణారహితంగా దాడి చేయడంతో రక్తపు మడుగులో పడిపోయింది. గొడవ శబ్దం విని గదిలో ఉన్న సావిత్రి, పునితా, క్రిష్ణ తమాంగ్‌లు వచ్చి రాకేష్‌ను అడ్డుకునేందుకు యత్నించగా, వీరిమీద సైతం దాడి చేసి గాయపరిచాడు. అక్కడి నుంచి నిందితుడు రాకేష్ పారి పోయాడు. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు దీప్నాతో పాటు ముగ్గురు యువతులను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే దీప్నా మ ృతిచెందినట్లు డాక్టర్లు ద ృవీకరించారు. దీప్నా మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి పోలీసులు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

**దాడిచేసి చివరిరోజు అంటూ తల్లిదండ్రులకు మెసేజ్**

దీప్నా తమాంగ్ మీద దాడి చేసిన అనంతరం బీదర్‌లో ఉన్న తన తల్లిదండ్రులకు ఇదే తన చివరి రోజు అంటూ రాకేష్ మెసేజ్ పెట్టాడు. అనంతరం గోపన్‌పల్లి నుంచి పరారయ్యాడు. రాకేష్ పెట్టిన మెసేజ్ చూసిన అతని తల్లిదండ్రులు కర్ణాటక పోలీసులను సంప్రదించగా, వారు ఇచ్చిన సమాచారంతో గచ్చిబౌలి పోలీసులు రాకేష్ కోసం గాలింపు చేపట్టారు. చివరికి మోయినాబాద్ సమీపంలోని కనకమామిడి వద్ద రాకేస్ సెల్‌ఫోన్‌ను గుర్తించిన పోలీసులు స్థానికంగా గాలించగా, విద్యుత్ తీగలను పట్టుకొని ఆత్మహత్యకు యత్నించిన రాకేష్ సగం కాలిన గాయాలతో పోలీసులకు కనిపించాడు.

# ఎన్ఎస్ఆర్ హాస్పిటల్లో దారుణం

## ఠాగూర్ సినిమా సీన్ తలపించేలా ఎన్ఎస్ఆర్ నిర్వాకం

**హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:** కాలుకు ఫ్రాక్చర్ అవ్వడంతో ఎన్ఎస్ఆర్ హాస్పిటల్లో హరిప్రసాద్ అనే పేషంట్‌ని అడ్మిట్ చేసిన తరువాత సర్జనీ ఫెయిల్ అవ్వడంతో అదే కాలుకి మరలా సర్జరీ చేయడం వల్ల ఆ సర్జరీ కూడా ఫెయిల్ అవ్వడం వల్లే చనిపోయాడని బంధువులు ఆరోపిస్తున్నారు. చనిపోయిన విషయం కూడా డాక్టర్లు తమకు చెప్పకుండా ఠాగూర్ మూవీ సీన్ క్రియేట్ చేసినట్లు బాధితులు ఆరోపించారు.

ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌లో మెరుగైన వైద్యం కోసం వెళ్తే ప్రాణాలు పోయాయని రోధిస్తున్నాటువంటి మృతుని కుటుంబ సభ్యులు ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ డాక్టర్లు, యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే చనిపోయాడని రోధిస్తున్న మృతుని కుటుంబ సభ్యులు ముందుగా గొడవలు అవతాయని పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేసకున్న హాస్పిటల్ యాజమాన్యం ఉన్నతాధికారులు ఇటువంటి హాస్పి టల్‌పై ఓ నజరానా వేసినట్లయితే ముందు ముందుగా ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉంటాయని బాధితులు ఆరోపిస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం : నాగర్‌కర్నూల్
నాగర్‌కర్నూల్ జిల్లా
ఫైల్ నం.E2/739/2024 కొటేషన్‌లు ఆహ్వానిస్తూ ప్రకటన తేది: 29.08.2024
'నాగర్‌కర్నూలు మునిసిపాలిటీలో 250 లీటర్ సామర్థ్య ట్రాక్టర్ Towed SM కొరకు సైడ్ మరియు సెంటర్ బ్రష్‌ల కొనుగోలు' చేపట్టే పని ఆ మునిసిపాలిటీ ప్రతిపాదిస్తోంది. దీనిలో భాగంగా, అనుభవం ఉన్న ఉత్పత్తిదారులు/డీలర్లు/ఫ్యాబ్రికేటర్‌ల నుండి పై పని ప్రతిపాదనకు విడిభాగాల నిమిత్తం క్రింది చిరునామాకు 03 రోజులలోపుగా పోటీ సీల్డ్ కొటేషన్‌లు కోరబడుతోంది. ఆ మునిసిపాలిటీ, మునిసిపల్ ఇంజనీర్ నుండి ప్రతిపాదిత విడిభాగాలు టెక్నికల్ స్పెసిఫికేషన్‌లు పొందవచ్చును. కొటేషన్‌లను పోస్ట్ లేదా ఇ-మెయిల్ ద్వారా క్రింది చిరునామాకు దాఖలు చేయవచ్చును. ప్రస్తుతం ఎటువంటి బయానా చెల్లించనక్కర్లేదు. కొటేషన్‌ల దాఖలుకు చివరి తేది: 02.09.2024 సా.4.00 గం. క్ర.సం.1 ప్రత్యేక వివరణ: 250 లీటర్ సామర్థ్యం గల ట్రాక్టర్ Towed SM కొరకు ఒక (1) సైడ్ బ్రష్, సెంటర్ బ్రష్ (1) తగిన వాహనం న్యూ హాలాండ్, సోనాలికా (GST మినహాయింపు), యూనిట్: ఒక్కొక్కటి, ధర: -, ఏవైనా ఇతర వివరాలకు నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీ ఇంజనీరింగ్ సెక్షన్‌ను పనివేళలలో సంప్రదించవచ్చును. సం/- కమిషనర్, నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీ
DIPR.No.3391-PP/CL/Advt/1/2024-25, తేది: 29.08.2024

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No. 6042/2000/F5/PH/CVO/CMOH, Dt.28.08.2024
Number of Works: 8, Value of Works: Zone-I - Rs.5,97,600, Zone-II- Rs.18,06,000/-, Zone-III - Rs.18,48,000/- Zone-IV-Rs.19,87,200/-, Zone-V - Rs.32,44,800/- Zone-VI - Rs.33,88,800/-, Zone-VII- Rs. 14,76,000/- Zone-VIII- Rs. 13,92,000/-
Tender Opening Date: 31.08.2024, Closing Date: 06.09.2024.
Note: Further details at http://www.apeprocurement.gov.in
O/o. the CMOH, Cell: 8886338111 - For Commissioner

మనిషి ఆకలితో ఉన్నప్పుడు అభిమానం, కులం, విద్య, జ్ఞానం, హోదా, అనురాగం అన్నీ మర్చిపోతాడు.

-అవ్వైయార్

# మాటలతో ధరలు తగ్గవు!

సన్నాయి నొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల నియంత్రణ విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. అదుపు, ఆజ్ఞాలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్ల బజారుదారులపై ఉక్కుపాదం మోపుతామంటూ పాలకులు పదేపదే చెప్తున్నారు తప్ప ఆచరణలో ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదే పరిస్థితి. స్వరం మారుతుందే తప్ప పాటమాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆందోళనచేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతున్నారు. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో అన్నివర్గాల ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పండుగల సీజన్‌లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి ఒకవ్యూహం ప్రకారం కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలను పెంచుకుంటున్నారు. ఒక్క రోజు ఉన్న ధర మరుసటిరోజు ఉండడం లేదు. ఒక ప్రాంతంలో ఉన్న ధర మరొక ప్రాంతంలో ఉండడం లేదు. ఈ ధరలు ఇలా కొండెక్కడానికి కారకులెవరు? కారణాలు ఏమిటి? ఎవరికి చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతో పాటు మధ్యతరగతి కుటుంబాలు కొట్టుమిట్టాడుతున్నాయి. పోనీ ఉత్పత్తి చేస్తున్న రైతుకు గిట్టుబాటు ధర వస్తున్నదంటే అదీ లేదు. అక్కడ ఊహకందని రీతిలో పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అల్లాడిపోతున్నారు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటికి ధరలు పాతాళంలోకానికి దిగజారిపోతున్నాయి. వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే ఆకాశానికి ఎదిగిపోతున్నాయి. ఇదేదో ఇప్పుడు కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఈ విషయం పాలకులకు తెలియంది కాదు. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు ఇటు రైతులు, అటు వినియోగదారులకు భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపు చేయలేక పోగా కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు. అనేక సందర్భాల్లో రైతులు ఉద్యమించి ధర్నాలు చేశారు. కొన్ని చోట్ల దాడులకు కూడా పాల్పడ్డారు. కేసులు పెట్టి రైతులను వేధించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి ఉపన్యాసాలు ఇచ్చిన పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేశారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు ప్రవేశపెట్టారో కానీ ఈ కమార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికకావాల్సిన రైతు ప్రతినిధులకు బదులుగా నేతల బంధుమిత్రులనో, లేక తమ తోకలుగానో, బకాలుగానో ఉన్న రాజకీయ కార్యకర్తలనో ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలతో తిరస్కరించబడిన వారు ఎన్నికల్లో పోటీచేసే సత్తాలేనివారు, తమకు అవకాశం రానివారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని సైతం ఈ కమిటీల్లోకి చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాల మీద ఎంపికైన ఈ కమిటీల ఉనికి నామమాత్రంగానే మిగిలిపోతున్నది. దళారుల సంక్షేమంగా పనిచేస్తున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. అవసరం అనుకుంటే ఇతర ప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్న దళారులపై చర్యలు తీసుకోలేకపోతున్నారు. అందుకే ఏవస్తువు ధర ఎప్పుడు పెరుగుతుందో, ఎప్పుడు తగ్గుతుందో తెలియని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. బియ్యాన్నే తీసుకుందాం. రికార్డుస్థాయిలో గత మూడునాలుగు యేళ్లుగా వరి ధాన్యం దిగుబడులు వచ్చాయి. నిల్వ చేసుకునేందుకు గోదాములు కూడా సరిపోవడంలేదు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారేది. ఇలాంటి పరిస్థితుల్లో బియ్యం ధర ఇప్పుడు కిలో అరవై రూపాయలకు దాటిపోయింది. ఒక్క బియ్యమే కాదు పప్పుదినుసులు కానీ, మిర్చిలాంటి వాణిజ్యపంటలు కానీ అన్నిధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కూరగాయల ధరల గురించి చెప్పలేని పరిస్థితి. ఒకపక్క ప్రభుత్వ ప్రోత్సాహకాలు తగ్గడం, మరొకపక్క వాతావరణ పరిస్థితులు కూడా అనుకూలించకపోవడంతో కూరగాయల సాగుగణనీయంగా తగ్గిపోతున్నది. నూనెల పరిస్థితి చెప్పలేం. పెరిగిన ధరలతో ప్రజలు విలవిల్లాడుతున్నా పాలకులు హెచ్చరికలు, ప్రకటనలు, సమీక్షలతో కాలం గడుపుతున్నారే తప్ప ఏమీచేయలేకపోతున్నారు. ప్రభుత్వం అనేది ఒకటి ఉందా? నియంత్రణ చేసే అధికారం దానికి ఉందా అనే సందేహాలు కూడా కలుగుతున్నాయి. ఉంటే ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారన్న ప్రశ్నకు సమాధానం దొరకదు. పెరుగుతున్న ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేదవర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. పరిమితిలేని ఆదాయం గలవారిగూర్చి చింతలేదు కానీ రెక్కాడితే డొక్కాడని ప్రజలు, నెలసరి జీతగాళ్లు పరిమితి ఆదాయం గలవారి పరిస్థితి అయోమయంగా ఉంది. పాలకులు కళ్లుతెరవాలి. ధరల నియంత్రణను మాటల్లోకాదు చేతల్లో చూపాలి.

ఇతరులకు మంచి చేసే వ్యక్తి, తనకు తాను మంచి చేసుకున్న వాడు అవుతాడు.



సెనెకా

విద్యకు మించిన శక్తివంతమైనదేదీ లేదు. అందుకే విద్యావంతుడు అజేయుడు.



మాక్సింగోర్కీ

# ప్రజావాక్కు



### పారదర్శకంగా ఉండాలి

**ఇటీవల** తెలంగాణలో కాంగ్రెసుప్రభుత్వం తమ ఎన్నికల హామీలో భాగంగా కొత్త రేషన్ కార్డులు జారీ కోసం ప్రక్రియ మొదలుపెట్టింది. ఇది ముమ్మాటికీ హర్షణీయం. ఇందులో ఆచితూచి వ్యవహరించాలి. కొత్త కార్డుల జారీ పారదర్శకంగా ఉండాలి. భారాసా అధికారంలో ఉన్నప్పుడు ఇదిగో, అదిగో అని ప్రజలను ఊరించింది. కానీ జారీ చేయలేదు. ఇక ఈప్రభుత్వం జారీచేసేందుకు కృషి చేస్తుంది. ఇక్కడ కొంత ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ కొత్త రేషన్ కార్డులు ఇష్టానుసారంగా కాకుండా అసలైన అర్హులకే చెందాలి. అంతేకానీ పార్టీల వారికీ అధికార పార్టీ నేతలకు వారి అనుచరులకు అందకుండా అడ్డుకోవాలి. రాష్ట్రంలోఎంతోమంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారు. అటువంటి వారికి మాత్రమే ఈ కార్డులు అందేలా జాగ్రత్త పడాలి. అప్పుడే ప్రజలకు ప్రభుత్వం పట్ల నమ్మకం విశ్వాసం కలుగుతాయి. రేషన్ కార్డులను మరే ఇతర పథకాలకు అనుసంధానం చేయవద్దు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### తెలుగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

**దేశభాషలందు** తెలుగు లెస్స అన్నారు శ్రీకృష్ణదేవరాయలు. గత దశాబ్దకాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని పాఠశాలల్లో తెలుగు మాధ్యమంలో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. ఆంగ్లభాషలో మాట్లాడడం గొప్పగా భావిస్తున్న ఈ తరుణంలో తమిళనాడు ఎంపి గోపీనాథ్ లోక్‌సభలో ప్రమాణస్వీకారం తన మాతృభాష తెలుగులో చేయడం హర్షణీయం. అలాగే ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ కూడా తెలుగులో మాట్లాడటం ఈపరిణామంతెలుగు భాషాభిమానులను పులకింపచేసింది. ఇదేస్ఫూర్తిని చట్టసభల్లో జరిగే చర్చల్లోనూ, ప్రశ్నలను లేవనెత్తడంలోనూ చేయాలి.

-ఎన్.రాజశేఖర్, నల్గొండజిల్లా

### ధరలను తగ్గించండి

సామాన్యుడి నడ్డి విరిచే విధంగా ధరలు పెరుగుతున్నాయి. గత కొన్నివారాలుగా నిత్యావసరాలకు రెక్కలొచ్చాయ్. కందిపప్పు, పెసరపప్పు, నూనె, చింతపండు ఎండు మిర్చిఅన్నిధరలు ఆకాశాన్ని అంటాయి. వాటికితోడు కూరగాయల ధరలు కూడా పెరగడం భారంగా మారింది. ప్రభుత్వం తక్షణం ధరలను నియంత్రించాలి.

-జి. భాస్కర్, హైదరాబాద్

### తప్పడు మాటలు

**దేశంలో** సాంకేతిక విప్లవానికి నాంది పలికినవారు పంచాయతీలను పటిష్టపరిచి గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారు 18 సంవత్సరాలకే ఓటుహక్కు కల్పించిన వారు దేశంలోనూ పాలనలోనూ ఎన్నోమార్పులు తెచ్చినవారు మృదుభాషి, స్నేహశీలి, మంచిమనసున్న వారు దివంగత మాజీప్రధాని రాజీవ్ గాంధీని అవమానిస్తూ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని హైదరాబాద్‌లో స్థాపించడమేంటని దాన్నిమేము కూలగొడతామని రాజీవ్‌గాంధీ విమానాశ్రయం పేరును మార్చి వేస్తామని అంటూ మాట్లాడటం కాంగ్రెస్ పార్టీ నాయకులకే కాక రాజీవ్ గాంధీని వ్యక్తిగతంగా ఇష్టపడేవారందరికి చాలా బాధ కలిగిస్తోంది. కొద్దిరోజుల క్రితం మహిళలను కూడా కెటిఆర్ తన మాటలతో అవమానించి చాలా మందికి బాధ కలిగించారు.

-మిథునం, హైదరాబాద్

### రెండు ఇళ్లకు ఒకే నంబర్

**తెలంగాణ** ప్రభుత్వం రాజధాని మహానగరానికి అనేక సౌకర్యాలు కలిగించడానికి అంటూ సర్వే చేస్తామంటోంది. రాజధానిలో కలిసిపోయిన మునిసిపాలిటీలతోనో మహానగర్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అయింది. ఈ కలిసిపోయిన మున్సిపాలిటీలలో ఖాళీ స్థలంలో నిర్మితమైన భవనాకి ఇంటి నెంబర్ ఉదాహరణకు 18 ఇస్తే, ఎడమ పక్కన, కుడిపక్కన నిర్మితమైన వాటికి రెంటికీ 19 నెంబరు ఇచ్చేశారు సిబ్బంది. బ్యాంకు ఎటియం కార్డుల వంటివి తికమకలో తిరిగి వెళ్తున్నాయి. ఇలాంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే సరిచేయాలి.

-వి.ఆర్.ఆర్.రాజు, హైదరాబాద్

### పెరుగుతున్న నిరుద్యోగం

**భారత్‌లో** నిరుద్యోగం వివిధకమిటీల ద్వారా అవగతం అయింది. అది దంత్వాల కమిటీ 1969 రూపంలోనూ, 1973 భగవతి కమిటీరూపంలో నిర్వచనాలు వచ్చిన కార్మికశక్తి మొదలైన సామాజిక ఆర్థిక అంశాలపైన ప్రామాణీకరణ జరిగింది. భగవతి ప్రకారం 183రోజుల కంటే తక్కువ రోజులు పని చేసిన వారు నిరుద్యోగిగా పరిగణించి 12వ పంచవర్ష ప్రణాళిక కాలంలో అసంఘటిత రంగంలో ఉద్యోగాల కల్పనమూలంగా సంఘటిత రంగంలో ఉద్యోగాలకల్పన జరగలేదు అని మాంటెక్‌సింగ్ అహ్లువాలియా లాంటి వాళ్లు ప్రతిఘటించారు. అసంఘటిత రంగం ద్వారా 50శాతం ఆదాయం లభించినా అందులో ఐదు శాతం ఉపాధి వృద్ధి లభిస్తున్నది.

-భారత అవినాష్, జనగామ

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com


# 'హైడ్రా'తో అక్రమాలకు చరమాంకం?

***తెలంగాణకు ప్రధాన ఆర్థిక కేంద్రంగా ఉన్న హైదరాబాద్ ప్రతిష్టకు మచ్చతెచ్చే ఏ ప్రయత్నాన్నీ కాంగ్రెస్ సర్కారు ఉపేక్షించడం లేదు. డ్రగ్స్‌మీద ఉక్కుపాదం, శాంతి భద్రతల వంటి అంశాలలో ఇప్పటికే ప్రభుత్వ చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. అటు గొర్రెల స్కామ్, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలోనూ ప్రభుత్వ నిర్ణయాలు సామాన్యుల మన్ననలు అందుకున్నాయి. ఈ క్రమంలో అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌కు మరోగుర్తింపు తెచ్చేందుకు రాజధానిని ఆనుకుని మరో నగర నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. స్కిల్‌వర్సిటీ, స్పోర్ట్స్ హబ్, ఐటిపార్కులు, హెల్త్‌హబ్, ఏఐ ఆధారిత సంస్థలు ఈ కొత్తనగరంలో కొలువుదీరనున్న వేళ భాగ్యనగరపు భవి తనుదెబ్బతీసే ఏచర్యనూ సహించకూడదనే ధోరణితో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారు.***



మన్నారం నాగరాజు

అక్రమం, అరాచకం, అన్యాక్రాంతం వంటివి అంతరించేందుకు అడుగులు వేస్తున్న హైడ్రాకు జేజేలు. గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చెరువులు, కుంటలు, కబ్జాకు గురైనట్టు ఎప్పుడూ కాలేదంటే అతిశయోక్తి కాదు. అబద్ధం అంతకంటే కాదు. ఇక రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలోనైతే ఈ పరిస్థితి మరీ దారుణంగా తయారు అయింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇష్టారాజ్యంగా చెరువులు, కుంటల కబ్జాలు జరిగాయన్న విషయం చిన్న పిల్లలను అడిగినా చెప్పే పరిస్థితి ఉన్నది. కాగా, గతేడాది డిసెంబర్‌లో తెలంగాణలో అధికార పగ్గాలు చేపట్టిన రేవంత్ సర్కారు, కెసిఆర్ హయాంలో అవకతవకలను ఒక్కొక్కటిగా వెలికి తీస్తూ అడుగులు వేస్తున్నది. తొలుత కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ అంశం, తాజాగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) చర్యలతో రాజధాని హైదరాబాద్‌లోని చెరువుల్లో ఆక్రమణలపై ప్రభుత్వం చాలాదృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నది. ఇప్పటికే హైడ్రా అధికారులు హైదరాబాద్ పరిధిలోని అనేక ప్రదేశాలలోని ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు, లే అవుట్లలో సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, పరిశ్రమల శాఖకు చెందిన స్థలాల్లోని అక్రమ భవనాలను కూల్చుతున్నారు. చట్టాల పరిధిలో పనిచేస్తూ, చట్టాలను తోసిపుచ్చి నిర్మించిన అనేక భవనాలను బుల్డోజర్లతో కూల్చేస్తూ ఆక్రమణలకు గురైన చెరువులు, పార్కులు ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవడం సర్వత్రా సంతోషకరమైన అంశం. ఈ పరిణామం అందరం స్వాగతించాల్సిన విషయం. అయితే పేదల గుడిసెల వైపు హైడ్రా చూడటం సరికాదు. గతవారం రోజులుగా హైడ్రా అధికారులు చేపట్టిన ఈ కార్యక్రమంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. హైడ్రా వేగం చూసే జన్వాడ ఫాంహౌస్ కేసులో మాజీ మంత్రి కెటిఆర్ తన బినామీ వ్యక్తి (పేరుకే లీజుకు తీసుకున్న అని చెప్పారు)తో హైకోర్టును ఆశ్రయించినా అక్కడేం ఊరట కల్గలేదు. ఇక ప్రముఖ సినీ నటుడు తుమ్మిడికుంట చెరువును కబ్జా చేసి కట్టిన ఎన్ కన్వెన్షన్ కూల్చి వేయడం సాహసోపేతలమైన చర్యగా అభివర్ణించవచ్చు. చెరువులు, కుంటలు ఆక్రమించి నిర్మించిన కట్టడాలు తన మిత్రులైనా విడిచిపెట్టేది లేదని ముఖ్యమంత్రిఅన్నారు. హైడ్రాకు స్వయంప్రతిపత్తి కల్పించి ఆ సంస్థ కమిషనర్‌గా ఏవి రంగనాథ్‌ను నియమించిన ప్రభుత్వం చాలా మంచి పని చేసిందని చెప్పవచ్చు. ఆయనకు మంచి సిన్సియర్ అధికారి అని పోలీసు డిపార్టుమెంటులో పేరుంది. అందుకే అన్యాక్రాంతమైన భూములను రక్షిస్తూ, అక్రమార్కులు, విక్రమార్కుల గుండెల్లో ఆయన రైళ్లను పరిగెత్తిస్తున్నారు. ఆ సంస్థ స్వతంత్రంగా పనిచేసే అవకాశాన్ని కల్పించి, రాజకీయ విమర్శలు రాకుండా జాగ్రత్తపడుతోంది. ఇదే సమయంలో గత పదేళ్లకాలంలో తమ ప్రాంతాలలో జలసిరితో



కళకళలాడిన చెరువులు, కుంటలను పూడ్చి అక్రమ నిర్మాణాలు చేపట్టిన బిఆర్ఎస్ నేతల అక్రమాలను బయటపెట్టడమే హైడ్రా లక్ష్యమని, వారు చెరపట్టిన ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూముల కబ్జాల అంతు చూడాలని కూడా సామాజిక పర్యావరణ వేత్తలు బలంగా కోరుకుంటున్నారు. గతంలో అక్రమ నిర్మాణాలపై కెసిఆర్ ప్రభుత్వం చెప్పిన మాటలు నీటి మూటలుగా మిగిలిపోగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలు, వర్గాలకు అతీతంగా ప్రభుత్వ భూములను చెరబట్టిన వారి పీచమణచటమనే పనిని మొదలు పెట్టి తన నిబద్ధతను చాటుకుంటోందనే ప్రశంసలు తెలంగాణ ప్రజానీకం నుంచి వెల్లువెత్తుతున్నాయి. అయితే విపక్ష బిఆర్ఎస్ నేతలు మాత్రం హైడ్రా తమ పార్టీ నేతలను భయభ్రాంతులకు గురి చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని విమర్శలకు దిగుతున్నారు. హైడ్రా కూల్చివేతలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అయితే ఒక అడుగు ముందుకువేసి ఏకంగా ఎదురుదాడి మొదలు పెట్టారు. హైడ్రా కేవలం తమ పార్టీ నేతల నిర్మాణాలనే లక్ష్యంగా చేసుకుంటోందని, కాంగ్రెస్ మంత్రులు, టిడిపి అధినేత నిర్మాణాల జోలికిపోగలదా? అంటూ పసలేని వాదనను తెరపైకి తెచ్చే యత్నం చేశారు. తద్వారా ఒక స్వతంత్ర ప్రభుత్వ సంస్థ తీసుకుంటున్న నిర్ణయాలకు ఆటంకం కలిగించడమే కాకుండా వాటికి రాజకీయ రంగు పూసే ప్రయత్నం చేస్తున్నారు. తద్వారా తమ పార్టీ నేతలు అక్రమ నిర్మాణాలు చేపట్టారనే విషయాన్ని ఆయన పరోక్షంగా అంగీకరించారని భావించాల్సివస్తోంది. హైడ్రా తీసుకుంటున్న చర్యలను సామాన్యులు స్వాగతిస్తున్నారు. ఇది హైదరాబాద్‌కే పరిమితం కాదని, రానున్నరోజుల్లో జిల్లా, మండల స్థాయి వరకు హైడ్రా చర్యలు తీసుకోనున్నదనే వార్తలతో క్షేత్రస్థాయిలోని గులాబీ శ్రేణుల్లో కలకలం నెలకొంది. ఇదే సమయంలో గత పదేళ్లుగా వీరు చేపట్టిన అక్రమ నిర్మాణాల గురించి ఫిర్యాదులు చేసీ చేసీ విసిగిపోయిన సామాజిక కార్యకర్తలు, పర్యావరణ ప్రేమికులు, మరోసారి ధైర్యంగా తమ ప్రాంతాల్లోని అక్రమ నిర్మాణాల మీద ఫిర్యాదులు చేసేందుకు సిద్ధమవుతున్నారు. గత ఎనిమిది నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ హయాంలో సాగిన పలు అక్రమాలను గుర్తించి, వెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది. వీటిని రాజకీయ కోణంలోచూస్తూ విపక్షాలూ విమర్శలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం ధైర్యంగా ముందుడగు వేస్తోంది. మరీ ముఖ్యంగా తెలంగాణకు ప్రధాన ఆర్థిక కేంద్రంగా ఉన్న హైదరాబాద్ ప్రతిష్టకు మచ్చతెచ్చే ఏ ప్రయత్నాన్నీ కాంగ్రెస్ సర్కారు ఉపేక్షించడం లేదు. డ్రగ్స్‌మీద ఉక్కుపాదం, శాంతి భద్రతల వంటి అంశాలలో ఇప్పటికే ప్రభుత్వ చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. అటు గొర్రెల స్కామ్, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలోనూ ప్రభుత్వ నిర్ణయాలు సామాన్యుల మన్ననలు అందుకున్నాయి. ఈ క్రమంలో అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌కు మరోగుర్తింపు తెచ్చేందుకు రాజధానిని ఆనుకుని మరో నగర నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. స్కిల్‌వర్సిటీ, స్పోర్ట్స్ హబ్, ఐటి పార్కులు, హెల్త్‌హబ్, ఏఐ ఆధారిత సంస్థలు ఈ కొత్తనగరంలో కొలువుదీరనున్న వేళ భాగ్యనగరపు భవి తనుదెబ్బతీసే ఏచర్యనూ సహించకూడదనే ధోరణితోముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారు. ఈ సాహసోపేతమైన అడుగుల ద్వారా సిఎం రేవంత్ ఒక మార్కునైతే సృష్టించగలిగారని స్పష్టంగాచెప్పవచ్చు. ఇదేవిధంగా ప్రభుత్వం ముందుకెళ్లి అక్రమార్కులు, వక్రమార్కులకు తగిన గుణపాఠంచెప్పాలి. ●

# చిన్న పరిశ్రమలతో దేశానికి పెద్ద ప్రయోజనాలు!

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

దేశ సర్వతోముఖాభివృద్ధికి, పారిశ్రామిక ప్రగతికి చిన్న తరహా పరిశ్రమలు వెన్నెముకగా నిలవడంతోపాటు ఉద్యోగ ఉపాధుల కల్పనలో పెద్దఎత్తున దోహదపడుతున్నాయి. ఈ విషయాలను గ్రహించిన భారత ప్రభుత్వం 30 ఆగస్టు 2000ను చిన్నతరహా పరిశ్రమలకు ఊతం ఇవ్వాలనే సదుద్దేశ్యంతో సమగ్ర పాలసీ ప్యాకేజీని తీసుకురావడం జరిగింది. సమగ్ర దేశాభివృద్ధిలో సింహభాగం తీసుకోవడంతో ఆ రోజుకు గుర్తుగా 2001 నుంచి ప్రతియేటా 30 ఆగస్టు రోజున దేశవ్యాప్తంగా పౌరసమాజం, పరిశ్రమ వర్గాలు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, జాతీయ చిన్న పరిశ్రమ దినం (నేషనల్ స్మాల్ ఇండస్ట్రీ డే) పాటించడం ఆనవాయితీగా మారింది. దేశాభివృద్ధిలో చిన్నతరహా పరిశ్రమల పాత్రను కొనియాడడం, ప్రోత్సహించడం, ఆర్థిక సహాయం చేయడం, సఫల చిన్న పరిశ్రమల యాజమాన్యాలను సన్మానించడం, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చేయూతనివ్వడం, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం, ప్రజల్లో వీటిపట్ల అవగాహన పెంపొందించడం, కష్ట సమయాల్లో ఆదుకోవడం, వాటి అవసరాలను సింగిల్‌విండో విధానంలో పరిష్కరించడం లాంటి ఉద్దేశాలను ప్రచారం చేసే వేదికగా 'జాతీయ చిన్న పరిశ్రమ దినం' ఉపయోగపడుతున్నది. పదికోట్లకు మించని పెట్టుబడులతో ప్రారంభమై, 50కోట్లకు మించని వార్షిక ఆదాయాన్నిచ్చే పరిశ్రమలను చిన్నపరిశ్రమలు అంటారు. నేడుఅత్యంత భారీ పరిశ్రమలను నడుపుతున్న యాజమాన్యాలు తొలినాళ్లలో చిన్న పరిశ్రమల స్థాపనతోనే ఎదిగిన వారే అని గమనించాలి. రిలియన్స్, ఇన్ఫోసిస్ లాంటి అనేక ప్రఖ్యాత కంపెనీలు కొన్ని దశాబ్దాల క్రితం చిన్న పరిశ్రమలుగానే ప్రారంభమైనట్లు మనకు చరిత్ర వివరి స్తున్నది. సృజనశీలురు, విలక్షణ ఆలోచనపరులు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా వేల, లక్షలమంది సూక్ష్మ, చిన్న పరిశ్రమ స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నారు. ఉన్నత విద్య అభ్యసించిన యువత ఉద్యోగాల వెంట



పడకుండా సొంత చిన్న పరిశ్రమలను ప్రారంభిస్తున్నారు. అనేకులు సఫలం కూడా అవుతున్నారు. పేదవర్గాలకు చెందిన యువ విద్యావేత్తలకు చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలతో కూడిన లేదా వడ్డీ లేని రుణాల రూపంలో ఆర్థికసహాయం కూడా అందించడం జరుగుతోంది. డిజిటల్ ప్రపంచ ఆలోచనలను పసిగట్టి వైవిధ్యమైన వస్తువులను తయారు చేయడం, భారీ పరి శ్రమలకు ముడిసరుకు లేదా మధ్యంతర వస్తువులను అం దించడం, వస్తు పంపిణీ వ్యవస్థలో కీలకపాత్ర వహించడం లాంటి ప్రధాన బాధ్యతలను సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమ లు సమర్థవంతంగా మోస్తున్నాయి. అధికశాతం దేశ యువత ఎంఎస్ఎంఈ రంగాల్లో ఉద్యోగ ఉపాధులు పొందుతున్నారని గమనించాలి. భారత దేశవ్యాప్తంగా 6.3 కోట్లకుపైగా ఎంఎస్ఎంఈలు పనిచేస్తున్నాయి. ఈ పరిశ్రమలు భారీ అంతర్జాతీయ సంస్థలకు అవసరమైన విడి భాగాలను సరఫరా చేయడం జరుగుతోంది. దేశ ఎగుమతుల్లో అధిక భాగం ఈ రంగంలోనే ఉత్పత్తి అవుతున్నాయి. ఔళి, తోలు, ఔషధాలు, ఆటోమొటివ్స్, ఆభరణాలు, రత్నాలు లాంటి అనేక ఉత్పత్తులు 45శాతం వరకు ఎంఎస్ఎంఈల ద్వారానే జరుగుతున్నాయి. ఎంఎస్ఎంఈల కృషితో 2025 నాటికి ఐదు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ వ్యవస్థగా అవతరించనున్నది. 2020 నుంచి 'ఆత్మనిర్భర్ భారత్' ప్యాకేజీ కింద ఎంఎస్ఎంఈలకు భారీ ఎత్తున ఊతం ఇవ్వడం కొనసాగుతున్నది. చిన్న పరిశ్రమల ద్వారా ఉపాధికల్పన, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, సాంస్కృతిక వారసత్వాన్ని, సంప్రదాయాలను సంరక్షించడం లాంటి పలు ప్రయోజనాలు కలిగి ఉన్న ఎంఎస్ఎంఈలను కాపాడుకోవడం మనందరి కనీస బాధ్యత అని గమనించాలి. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించడానికి ఎగ్జిబిషన్స్, ట్రేడ్ ఫెయిర్స్, సెమినార్లు, వర్క్‌షాపులు, అవార్డులు, గుర్తింపులు, విధానపరమైన మద్దతు ఇవ్వడం నిరంతరం కొనసాగాలి. ఆర్థిక సహాయం, డిజిటల్ టెక్నాలజీని అందుబాటులోకి తేవడం లాంటివని కాలానుగుణంగా జరగాలి. దేశాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తున్న ఎంఎస్ఎంఈలను అక్కున చేర్చుకొని, అవసరమైన మద్దతు ఇస్తూ నిబద్ధతతో కూడిన చేయూతను అందించాలి. ●

# ప్రజాపాలనలో మహిళకు భద్రత కల్పించలేమా?

మేకిరి దామోదర్

మన దేశాన్ని 'భారతమాత'గా సమాజంలో మహిళను తల్లిగా, ఇల్లాలిగా, చెల్లిగా, కన్నబిడ్డగా సమున్నతంగా, సముచితంగా మర్యాదపూర్వకంగా గౌరవించాల్సిన నాగరిక సమాజం మనది. కానీ నేడు మనిషి విచక్షణ కోల్పోయి మహిళలపై ఇంటా, బయట కనీస భద్రత లేని తీరుతో హింస, హత్యాచారాలు, హత్యలు, అఘాయిత్యాలు, నానాటికి పెరిగిపోతున్నాయి. మానవ మృగాలు అనేక విధాలుగా ఆకృత్యాలకు పాల్పడుతూ, అనాగరికతకు ముఖచిత్రంగా మారుతోంది. ప్రజాస్వామ్యదేశంలో చట్టబద్ధ పాలనలో ఆడపిల్లలు, మహిళలపై అమానుష ఆకృత్యాలకు బరితెగిస్తూ, తెగబడుతున్న కీచకులకు సకాలంలో కఠినశిక్షలు విధించలేనప్పుడు, లింగ వివక్షను సమూలంగా సమాజం నుండి నిర్మూలించనప్పుడు చట్టబద్ధపాలన ఎలా అవుతుంది? కోల్‌కత్తాలోని ఆర్జీకర్ వైద్యకళాశాల ఆస్పత్రిలో ట్రైనీ డాక్టర్‌పై ఘోరాతి ఘోరంగా, అమానుషంగా హత్యాచార ఘటనకు పాల్పడిన రాబందులకు శిక్షపడుతుందా? చట్టాలు చట్టుబండలై, నేరస్తులకు చుట్టాలవుతున్నాయని యావత్ దేశం దిగ్భ్రాంతికి లోనవుతుంది. గత 12యేళ్ల క్రితం దేశ రాజధానిలో కదులుతున్న బస్సులో 'నిర్భయ'పై జరిగిన అత్యాచారం దేశవ్యాప్తంగా గగ్గోలు రేపింది. స్త్రీలకు సరైన రక్షణ కల్పించలేని వ్యవస్థఅసమర్థతను చీత్కరిస్తూ ఆనాడు యువత పెద్దఎత్తున ఉద్యమించింది. ఇకపై అటువంటి ఘోరకృత్యాలు దేశంలో చోటుచేసుకోకుండా చూస్తామంటూ మాటలెన్నో చెప్పిన నాటిపాలకులు హడావుడి చట్టాలకు పదును పెట్టారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన కీచకులకు కఠినశిక్షలు పడేలా చట్టాలను రూపొందించారు. అయినా ఆతర్వాత కూడా హైదరాబాద్‌లో 'దిశ' ఉదంతం చూశాం. ఇలా మహిళలపై అకృత్యాలు నిత్యం దేశంలో జరుగుతూనే ఉన్నాయి. చట్టాలు ఎన్ని వచ్చినా 'శిక్ష పడుతుందనే భయం లేకనే' ఇంత అమానవీయంగా వ్యవహరిస్తున్నారు. ఆనాటితో పోలిస్తే పరిస్థితులు ఇంకా అధ్వాన్నంగా తయారయ్యాయి. అధికారిక గణాంకాల ప్రకారమే 2012లో దేశ వ్యాప్తంగా స్త్రీలపై దాదాపు పాతికవేల అత్యాచారాలు చోటు చేసుకున్నాయి. 2022లో అవి 31,516కు పెరిగినాయి. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానా, ఒడిశాలో మృగాళ్లు స్వేచ్ఛా విహారం చేస్తున్నట్లు సర్కారీ నివేదికలే వెల్లడిస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలలో స్త్రీలపై లైంగిక దాడులు ఎక్కువగానే జరుగుతున్నాయి. గృహహింస, అపహరణ, హత్యాచారం, బాలికలు, మహిళల అక్రమ రవాణా, లైంగిక వేధింపుల వంటివి యేడాది యేడాదికి అధికమవుతున్నాయి. ఇది మహిళలకు ప్రాణసంకటంగా, ప్రగతికి ఆటంకంగా మారుతుంది. ఇదిలా



ఉంటే బాలికలు, మహిళలపై నమోదవుతున్న అనేకానేక ఘోర ఘటనలు అసలువెలుగులోకి రావడంలేదు. ఫిర్యాదు చేసేందుకు బాధితులు వెనుకాడడమే అందుకు ప్రధాన కారణం. వారు ధైర్యంగా ఫిర్యాదు ఇచ్చిన సందర్భాల్లోనూ కేవలం 1.6శాతం కేసుల్లోనే నిందితులకు శిక్షలు పడుతుండటం వాస్తవపరిస్థితికి అద్దంపడుతుంది. ఇలాంటి అలసత్వం మూలంగా దేశంలో మహిళలు, బాలికలపై హింస అంతకంతకూ పెరిగిపోతోంది. కేంద్ర గణాంకాలు కార్యక్రమాలు అమలు మంత్రిత్వశాఖ తాజాగా విడుదల చేసిన 'భారత్‌లో మహిళలు- పురుషుల పరిస్థితి- 2023' నివేదిక ప్రకారం మహిళలపై జరిగిన దారుణాలపై విచారణకు వచ్చిన ఉదంతాల్లో కేవలం రెండు శాతంలోపు కేసుల్లో మాత్రమే శిక్షలు పడుతున్నాయి. ఇలా అనేకరకాలుగా స్త్రీలపై హింస, లైంగిక దాడులు, అత్యాచారాలు, బలవంతపు వివాహాలు, సైబర్ వేధింపులు, అక్రమ రవాణా, దాష్టీకాలు జరుగుతున్నాయి. ఈ హింసాత్మక పరిస్థితులు వారి ఎదుగుదలకు ప్రధాన అవరోధంగా మారుతున్నాయని నివేదిక వివరించింది. దాన్ని అంతం చేయడం ద్వారానే అతివల సాధికారతకు అడ్డంకులు తొలుగుతాయని ఆ నివేదిక పేర్కొంది. ఈ ఘటనల్లో బాధితుల్లో అత్యధికులు 18 నుంచి 30 యేళ్లలోపు మహిళలే అధికంగా ఉండడం, బాధితుల్లో పనిచేసే వారిలోనే ఎక్కువ మందిపై ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఇంటా, బయట పనిచేసే చోటుకు వెళ్తున్నప్పుడు అఘాయిత్యాలకు బలవుతున్నారు. రాత్రిపూట పని వేళల్లో పనిచేసే ప్రదేశాలలోఅత్యాచారాలు జరుగుతున్నాయి. హత్యాచార నిరోధానికి ప్రభుత్వాలు అనేకచర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఘటనలు జరగడం మాత్రం ఆగడం లేదు. ఘటనల్లో చాలావరకు ఎక్కువగా వెలుగుచూడడంలేదు. తమపై జరిగిన హింసాత్మక ఘటనలు బయటపెట్టడం తమకు కళంకంగా, అవమానంగా మారుతుందనే భయాందోళన, అపోహలతో చాలా మంది ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడం లేదు. భారతదేశం ప్రగతి పథంలో ఆర్థిక శక్తిగా దూసుకుపోతుందని గొప్పలుచెప్పుకున్నా పాలకులారా ఆర్థిక కార్యకలాపాల్లో అన్ని రంగాల్లో, విభాగాల్లో మహిళా భాగస్వామ్యం పెరగాలి. అది సాధ్యపడాలంటే పని ప్రదేశాల్లో కనీస రక్షణ చర్యలుచేపట్టాలి. కానీ అన్నిచోట్ల విపరీతమవుతున్న లైంగిక వేధింపులు మహిళా అభ్యున్నతికి ఆటంకంగా నిలుస్తున్నాయి. సమాజాన్ని వెనక్కి నడిపించే ఇటువంటి వాటిని అరికట్టాలంటే పని ప్రదేశాల్లో ఇంటా, బయట లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని పక్కాగాఅమలు చేయాలి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో కేసులను సత్వరం విచారణ జరిపి దోషులకు కఠినమైన శిక్షలు విధించాలి. సమాజంలో నైతిక విలువలు పెంపొందించడంలో ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. దేశానికి తలవంపు తెస్తున్న ఈ హత్యాచార విష సంస్కృతిని రూపుమాపినప్పుడే ఈ దేశం బాగుంటుంది. మహిళలు ఆగ్రహిస్తే ఈ సృష్టికి, మానవజాతికి పుట్టగతులుండవు. పాలకా, పొలిటికల్ మైలేజ్ వీడుమా? ఓ ఆధునిక సమాజమా? విద్యాబుద్ధులతో చైతన్యవంతులైన కూడా అనాగరికంగా విచక్షణ కోల్పోయి మహిళలపై నీచాతినీచమైన అమానుష, ప్రవర్తన వీడండి. సమాజంలో నైతిక విలువలు పెంపొందించడంలో పాలకులు, పాలితులు తమ తమ బాధ్యతలను తు.చ తప్పక పాటిస్తే మనం ఆశించిన సమున్నత విలువైన సమాజం ఏర్పడుతుంది. ●

# సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలను ముంచేస్తున్న వర్షాలు



## విశ్వామిత్రి నది పొంగడంతో వీధుల్లోకి వచ్చిన మొసళ్లు

**అహ్మదాబాద్, ఆగస్టు 29:** గుజరాత్‌లో ఉప్పొంగిన వరదలకు గాను ఇప్పటివరకూ 26 మంది ప్రాణాలు కోల్పోయారు. గడచిన మూడు రోజులుగా గుజరాత్‌లో సౌరాష్ట్ర, కచ్ జిల్లాలతోపాటు ఇతర జిల్లాల్లోకూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వరద పీడిత ప్రాంతాలనుంచి మూడురోజుల్లోను 18 వేలమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భారీ ఎత్తున ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు రాష్ట్రాన్ని ముంచెత్తుతున్నాయి. ట్రాక్టర్‌ట్రాలీ ఒకటి కొట్టుకుపోయిన సంఘటనలో ఏడుగురి మృతదేహాలు ఇప్పటికీ లభించలేదు. వడోదరలో కూడా భారీఎత్తున వర్షాలుకురిసి లోతట్టుప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. విశ్వామిత్రి నది గట్లు తెగిపోవడంతో నివాసిత ప్రాంతాలు, రోడ్లను ముంచెత్తింది. దీనితో వాహనాలు కూడా కొన్ని కొట్టుకునిపోయాయి. ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్, సైన్యం రంగంలోకి దిగి సహాయక కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఒక్క వడోదర నుంచే ఐదువేల మందిని సురక్షితప్రాంతాలకు తరలించారు. సౌరాష్ట్ర ప్రాంతంలో దేవ్‌భూమి ద్వారక, జామ్‌నగర్, రాజ్‌కోట్, పోర్బందర్ జిల్లాలు 50 మిల్లీమీటర్లనుంచి 200 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసినట్లు వాతావరణశాఖ ప్రకటించింది. భనవాద్ తాలూకాలో అత్యధిక వర్షపాతం అంటే 185 మిల్లీమీటర్లు కురిసిందని తేలింది. 120కిపైగా ఉన్న రిజర్వాయర్లు పూర్తిస్థాయి నీటిమట్టంతో నడుస్తున్నాయి. 24 నదులు ప్రమాదకరస్థాయినిమించి ప్రవహిస్తున్నాయి. ట్రాఫిక్, రైలు సర్వీసులకు తీవ్ర విఘాతం కలిగింది. గురువారంకూడా సౌరాష్ట్రప్రాంతంలో వర్షాలు కురిసాయి. సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లో మరింతగా వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా హెచ్చరికలుచేసింది. ప్రస్తుతం గుజరాత్‌కు 105శాతం సగటు వార్షికవర్షపాతం నమోదయింది. మరింతగా వర్షాలు కురిస్తే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే భారీ వర్షాలకు విశ్వామిత్రి నది పొంగిప్రవహిస్తుండటంతో నదిలో ఉన్న మొసళ్లు అన్నీ బయటకు వచ్చేసాయి. వడోదరలో పెద్దసంఖ్యలో మొసళ్లు రోడ్లపైకి రావడంతో స్థానికులు, ఆప్రాంత వాసులు భీతిల్లిపోయారు. స్థానికులు ఒక 15 అడుగులమొసలిని పట్టుకుని అటవీశాఖకు అప్పగిస్తే ఆమొసలిని తిరిగి నదిలో వదిలివేసారు. అకోటా స్టేడియం ప్రాంతంలో ఈ భారీ మొసలి రోడ్డుపైకి వచ్చింది. ఇదే ప్రాంతంలో ఒక మొసలి వీధి శునకాన్ని తన పళ్లబిగువున పట్టుకుని నీటిలో కదులుతుండటం కనిపించింది. విశ్వామిత్రి నది పొంగి ప్రవహించడమే ఇందుకు కారణమని చెపుతున్నారు.

## పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు

### ముగ్గురు మహిళా నక్సల్స్ మృతదేహాలు లభ్యం

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా, కాంకేర్ సరిహద్దులోని మాద్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశమయ్యారన్న సమాచారంతో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, బీఎస్‌ఎఫ్ సంయుక్త బృందాలు యాంటీ నక్సల్ పెట్రోలింగ్ శోధనకు బయలుదేరగా గురువారం ఉదయం సుమారు 8 గంటల ప్రాంతంలో మావోయిస్టులు తారసపడడంతో బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయని నారాయణపూర్ జిల్లా ఎస్పీ ప్రభాత్‌కుమార్ నిర్ధారించారు. కాల్పుల అనంతరం సంఘటన స్థలంలో శోధించగా ముగ్గురు మహిళా నక్సలేట్ మృతదేహాలు లభ్యమయ్యాయని వెల్లడించారు. అదేవిధంగా పెద్ద ఎత్తున ఆయుధాలతో సహా నక్సల్స్‌కు సంబంధించిన సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. సైనికులదరూ సురక్షితంగా ఉన్నారని, శోధన ఆపరేషన్ జరుగుతోందని, ప్రచారం పూర్తయిన తరువాత వివరణాత్మక సమాచారం విడుదల చేయబడుతుందని ఎస్పీ వెల్లడించారు.

## హర్యానా మాజీ సిఎం ఆస్తులు జప్తుచేసిన ఇడి

**చండీగఢ్, ఆగస్టు 29:** హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేంద్రసింగ్ హుడాకేసు విషయంలో ఇడి కీలక చర్యలు తీసుకుంది. ఎంజిఎఫ్ డెవలెప్‌మెంట్ లిమిటెడ్‌తోసహా హుడా ఎమ్మార్ ఇతర నిందితులపై మనీలాండరింగ్‌కేసులో రూ.834 కోట్ల విలువైన ఆస్తులను దర్యాప్తు సంస్థ అటాచ్‌చేసింది. ఈ ఆస్తులు గురుగ్రామ్ ఢిల్లీలోని 20 గ్రామాల్లో ఉన్నాయి. ఎమ్మార్ ఎంజిఎఫ్, హుడా, డైరెక్టర్ డిటిసిపి త్రిలోక్‌చంద్ గుప్తాతో కలిసి చౌకధరలకు భూమిని లాక్కున్నారనే ఆరోపణలున్నాయి. దీనితోప్రజలకే కాకుండా ప్రభుత్వానికి కూడా నష్టం వాటిల్లిందని అధికారులు చెపుతున్నారు. సిబిఐ నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి దర్యాప్తుచేస్తోంది. ఈ ఎఫ్ఐఆర్‌లో అప్పటి హర్యానా సిఎం భూపేంద్రసింగ్ హుడా అప్పటి డిటిసిపి డైరెక్టర్‌త్రిలోక్‌చంద్ గుప్తా ఎంఎస్ ఎమ్మార్‌ఎంజిఎఫ్ ల్యాండ్ లిమిటెడ్, 14 వలసదారుల కంపెనీలపై చర్యలుచేపట్టారు. ఎమ్మార్ ఇండియాకు చెందిన 501.13 కోట్లు, ఎంజిఎఫ్ డెవలప్‌మెంట్స్ లిమిటెడ్‌కు చెందిన 332.69 కోట్ల విలువైన 401.654 ఎకరాల్లో విస్తరించిన స్థిరాస్తులను ఈడీ జప్తుచేసింది. ఈ ఆస్తులు హర్యానా, ఢిల్లీలోని 20 గ్రామాల్లో ఉన్నాయి.

## బెంగాల్‌లో బిజెపి అరాచకం

### ఆర్జేడి నేత తేజస్వియాదవ్

**పాట్నా, ఆగస్టు 29:** పశ్చిమబెంగాల్‌లో బిజెపి అరాచకం సృష్టిస్తోందని బీహార్‌లో విపక్ష ఆర్జేడి నేత తేజస్వియాదవ్ ఆరోపించారు. బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ప్రకటనపై తేజస్వి గురువారం స్పందించారు. మార్కెట్లలో దుకాణాలను కాషాయ శ్రేణులు లూటీచేస్తున్నారని ఆరోపించారు. శాంతియువత వాతావరణాన్ని భగ్నంచేయాలని బిజపి కోరుతోందని మండిపడ్డారు. వారు ప్రజలను నిరంతరం రెచ్చగొడుతూ అలజడులకు ప్రేరేపిస్తున్నారని దుయ్యబట్టారు. ఇక లైంగిక దాడుల పరంగాచూస్తే యూపి సహా బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే అధికంగా వెలుగు చూస్తున్నట్లు తెలిపారు.

బీహార్‌లోను లైంగిక దాడుల ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నా యనిఅన్నారు. వీటిపై వారు ఎందుకు మౌనంగా ఉంటున్నారని తేజస్వియాదవ్ నిలదీసారు. బిజెపి ప్రతిచోటా భయానక వాతావరణం సృష్టించాలని కోరుకున్నా అలాచేయడంలో ఆపార్టీ ఎప్పుడూ ఫలప్రదం కాలేదని అన్నారు. కాగా కోల్‌కత్తాలోని రాధాగోవింద్‌కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలోట్రైనీ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా పెనుదుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ బిజెపి ఇచ్చిన బెంగాల్ బంద్ హింసాత్మకంగా మారింది.

# బంగ్లాదేశ్‌లో ఆర్థిక సంక్షోభం..

## ప్రపంచ బ్యాంకు సాయానికి వినతి



**ఢాకా, ఆగస్టు 29:** రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్‌లో బీభత్సం సృష్టించింది. అల్లర్ల కారణంగా దేశానికి ఎంతో నష్టం జరిగింది. ప్రస్తుతం బంగ్లా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. తాత్కాలిక ప్రభుత్వం.. ఆర్థిక మద్దతు కోసం ప్రపంచ బ్యాంకు సాయం కోరినట్లు స్థానిక మీడియా కథనాలు ప్రచురించాయి. ఆర్థికవేత్త, నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. తమకు ఆర్థిక మద్దతు అందించాలని ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్, ఎడిబిలను సాయం కోరింది. 8 బిలియన్ డాలర్లను సమకూర్చాలని విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం ఈ దేశానికి 100 బిలియన్ డాలర్లకుపైగా విదేశీ అప్పు ఉంది. ఈ రుణాలు చెల్లించడానికి ఐఎంఎఫ్ నుంచి 300 బిలియన్ డాలర్లు, పునరావాస కార్యక్రమాలకు మరో 300 డాలర్లు కావాల్సి ఉంది.

ఈ నేపథ్యంలోనే తాత్కాలిక ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు ఐఎంఎఫ్ బృందం వచ్చే నెల ఢాకాకు వెళ్లనున్నట్లు సమాచారం. గతేడాది షేక్ హసీనా ప్రభుత్వం రుణ కార్యక్రమం కింద ఐఎంఎఫ్ నుంచి 4.7 బిలియన్ డాలర్లకు గాను ఇప్పటివరకు 2.3 బిలియన్ డాలర్లను పొందింది. ప్రస్తుతం బంగ్లాలో ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. ఆహార ఉత్పత్తుల ధరలు 14 శాతానికి పైగా పెరిగింది. 13 యేళ్లలో ఇదే అత్యధికం. ఇలాంటి పరిస్థితుల్లో బ్యాంకింగ్ రంగంలో ఒత్తిడిని అధిగమించేందుకు యూనస్ ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్‌ను సాయం కోరినట్లు తెలుస్తోంది.

కాగా.. రిజర్వేషన్లకు స్వస్తిపలికి ప్రతిభ ఉన్నవారికి పట్టం కట్టాలనే డిమాండ్.. షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూల్చేసింది. దీంతో ఆమె ప్రధాని పదవితోపాటు దేశాన్ని వీడారు. ఆ తర్వాత ఏర్పాటైన తాత్కాలిక ప్రభుత్వం పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా యత్నించింది. రాజకీయ అనిశ్చితితో తీవ్ర పరిణామాలు ఎదుర్కొన్న బంగ్లాదేశ్‌లో పరిస్థితులు సద్దు మణిగినట్లు ప్రభుత్వం తాజాగా వెల్లడించింది.

# వెస్ట్‌బ్యాంక్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

## 9 మంది పాలస్తీనియన్ల మృతి



**జెరూసలెం, ఆగస్టు 29:** ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌పై ఇజ్రాయెల్ భారీ స్థాయిలో విరుచుకుపడింది. జెనిన్ సహా పలు నగరాల్లో సోదాలు నిర్వహించింది. డ్రోన్లు, ప్రత్యేక దళాలతో ఉగ్రవాదుల కోసం జల్లెడ పట్టింది. బుల్‌డోజర్లను రంగంలోకి దించింది. ఈ సందర్భంగా జరిగిన కాల్పుల్లో తొమ్మిది మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. అక్టోబరు 7న హమాస్ చేసిన దాడి తర్వాత గాజాపైనే కాదు వెస్ట్‌బ్యాంక్‌లోని పలు నగరాలపై తరచుగా ఇజ్రాయెల్ దాడులు చేస్తూనే ఉంది.

తుల్కరెమ్ నగరంలోపాటు, అల్ ఫరా శరణార్థి శిబిరాన్ని కూడా ఇజ్రాయెల్ దళాలు లక్ష్యంగా చేసుకున్నాయి. హమాస్, పాలస్తీనా, ఇస్లామిక్ జిహాదీ సంస్థలకు చెందిన మిలిటెంట్లు కూడా కాల్పులు జరిపారు. అల్ ఫరా శరణార్థి శిబిరానికి వెళ్లే రహదారులన్నింటిని ఇజ్రాయెల్ దిగ్బంధించింది. గత 20 ఏళ్లలో వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయెల్ చేపట్టిన అతి పెద్ద ఆపరేషన్ ఇదేనని రక్షణ రంగ విశ్లేషకులు పేర్కొంటున్నారు. గాజాలోని ఉగ్రవాద మౌలిక వసతులను నాశనం చేస్తున్న తరహాలోనే వెస్ట్‌బ్యాంక్‌లోను దాడులు చేయాల్సిన అవసరం ఉందని ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కాంట్జ్ పేర్కొన్నారు. గత 10 నెలలుగా ఇజ్రాయెల్ దాడుల్లో వెస్ట్‌బ్యాంక్‌లో 652 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. మరోవైపు ఇజ్రాయెల్, హెచ్‌బొల్లా మధ్య జరుగుతున్న దాడులు, ప్రతిదాడులపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని 15 దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ఇరు పక్షాలు సంయమనం పాటించాలని కోరాయి. ఉద్రిక్తతలు పెరిగితే సంఘర్షణ విస్తృతమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించాయి.

# జపాన్‌లో జనాభాకు టోక్యోనే అడ్డంకి

## పల్లెకు వెళ్లి పెళ్లి చేసుకుంటే ప్రభుత్వ సాయం!

**టోక్యో, ఆగస్టు 29:** జపాన్‌లో వేగంగా తగ్గిపోతున్న జనాభా సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం వినూత్న పథకాన్ని సిద్ధం చేసింది. టోక్యోలోని ఒంటరి యువతులు పల్లెటూళ్లకు వెళ్లి పెళ్లి చేసుకుంటే ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించింది. 2025 ఆర్థిక సంవత్సరం నుంచి ఈ నిర్ణయాన్ని అమలుచేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక మహిళ టోక్యో నుంచి గ్రామీణప్రాంతాలకు వెళ్లి పెళ్లి సంబంధాలను చూసుకోవడానికి అవసరమైన ఖర్చులను ప్రభుత్వం భరించనుంది. అదే ఆ మహిళలు పూర్తిగా గ్రామీణ ప్రాంతాలకే తమ మకాం మారిస్తే మరింత నగదును సాయం రూపంలో అందించాలని నిర్ణయించింది. ఇటీవల కాలంలో గ్రేటర్ టోక్యోకు భారీ సంఖ్యలో యువతులు విద్యా, ఉద్యోగాలు, ఇతర ఉపాధి అవకాశాల కోసం వలస వచ్చినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

వీరి సంఖ్య పురుషులతో పోలిస్తే అధికంగా ఉంది. సదరుమహిళలు తిరిగి తమ ప్రాంతాలకు వెళ్లకుండా టోక్యోలోనే స్థిరపడుతున్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీ, పురుష నిష్పత్తి గణనీయంగా పడిపోయింది. జపాన్‌లోని మొత్తం 47 ప్రిఫెక్చర్స్‌లో టోక్యోను మినహాయిస్తే 46 చోట్ల 15,49 ఏళ్ల మధ్య మహిళల సంఖ్య 91 లక్షలు. అదే ప్రాంతాల్లో పురుషుల సంఖ్య 1.11 కోట్లుగా ఉంది. కొన్ని ప్రిఫెక్చర్స్‌లో స్త్రీ పురుషుల సంఖ్య మధ్య తేడా 2:30 శాతాన్ని మించిపోయింది. జపాన్‌లో తగ్గిపోతున్న జనాభా సంఖ్యను అడ్డుకోవడానికి గ్రామీణ ప్రాంతాల్లో స్థిరపడాలనే యువతులను ప్రోత్సహించడం ప్రధాన కర్తవ్యంగా భావిస్తోంది. ప్రస్తుతం జపాన్‌లో అతి తక్కువగా 7,27,277 జననాలు మాత్రమే నమో దయ్యాయి. ప్రస్తుత జనాభా సంఖ్య కొనసాగాలంటే ఇది 2.1గా ఉండాల్సిన అవసరం ఉంది.

# జీతాలు వద్దనుకున్న సిఎం, మంత్రులు..



**సిమ్లా,ఆగస్టు29:** ప్రకృతి విపత్తుతో అల్లకల్లోలమైన రాష్ట్రానికి అండగా నిలిచేందుకు సిఎం, మంత్రులు కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు నెలల పాటు జీతభత్యాలు తీసుకోకూడదని నిర్ణయించుకున్నారు. అందులో చీఫ్ పార్లమెంటరీ సెక్రటరీలు, ఇతర ఉన్నతాధికారులు భాగం కానున్నారు. ఈ ప్రకటన చేసింది హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు. గురువారం అసెంబ్లీలో ఈ మేరకు ఆయన ప్రకటన చేశారు. అధికార, విపక్ష ఎమ్మెల్యేలు కూడా ఈ దిశగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. హిమాచల్‌ప్రదేశ్ భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడడటంతో అల్లకల్లోలమైంది. ఆగస్టు నెలలో కులు, మండి, శిమ్లా జిల్లాల్లో కురిసన వర్షాల కారణంగా సంభవించిన వరదల్లో సుమారు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురి ఆచూకీ గల్లతయింది. జూన్ 27 నుంచి ఆగస్టు 9 మధ్యలో 100 మంది మృతి చెందారు. బ్రిడ్జ్‌లు, రోడ్లు, పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి. దాంతో రోజువారీ కార్యకపలాపాలతో పాటు పర్యాటకంపై ప్రభావం పడింది. గత ఆగస్టులో కూడా హిమాచల్‌ప్రదేశ్‌కు ఇదే పరిస్థితి ఎదురైంది. రూ.10 వేల కోట్ల ఆస్తినష్టం సంభవించిందని అప్పట్లో సిఎం వెల్లడించారు. ఈ విలయంతో ఉక్కిరిబిక్కిరి అయిన రాష్ట్రానికి గత ఏడాది, ఈసారి కేంద్రం ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. విపత్తు అనంతరం పునర్నిర్మాణంకింత రూ.9వేలు కోట్లు అవసరమవుతాయని ఈ రోజు అసెంబ్లీలో సుఖు వెల్లడించారు. కేంద్రం ఇంకా నిధులు విడుదల చేయలేదని చెప్పారు. 68 సభ్యుల అసెంబ్లీలో కాంగ్రెస్ 40, బిజెపికి 28 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.

# త్వరలో భారత్ మొత్తం డోజోయాత్ర!

### -రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** కాంగ్రెస్ నాయకుడు ఎంపి రాహుల్‌గాంధీ త్వరలోనే భారత్‌జోడో యాత్ర తరహాలో భారత్ డోజోయాత్రను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తన సోషల్‌మీడియా హ్యాండిల్ ఎక్స్ ఖాతాలో ఈ అంశాన్ని తెలియజేసారు. మార్షల్ ఆర్ట్సుకు స్కూలుగా ఈ డోజో యాత్ర పనిచేస్తుందని అన్నారు. గతంలో నిర్వహించిన భారత్ జోడో న్యాయ్ యాత్రలో కూడా జియు-జిట్సు అభ్యాసాలను చేసారు. జర్మనీ వ్యాయామ క్రీడను తన జోడోయాత్రలో తానుచేయడంతోపాటు ఔత్సాహికులతో కూడా చేయించారు. రెండునెలలపాటునిర్వహించిన భారత్‌జోడో న్యాయ్‌యాత్ర మణిపూర్‌నుంచి ముంబయి వరకూ సాగింది. భారత్ జోడో యాత్ర నిర్వహించిన ఏడాది తర్వాత భారత్‌జోడో న్యాయ్‌యాత్ర నిర్వహించారు. జోడో యాత్రను 2022 సెప్టెంబరునుంచి 2023 జనవరి వరకూ నిర్వహించారు. సోషల్‌మీడియా ఎక్స్ ఖాతాలో విడుదలచేసిన ఎనిమిది నిమిషాల విడియోలో చిన్నారులకు వివిధ మెళుకువలను నేర్పుతూ కనిపించారు. ఐయికిడోలో తనకు బ్లాక్ బెల్ట్‌రాగా జియు-జిట్సు క్రీడలో ఆయనకు బ్లూబెల్ట్ లభించినట్లు తేలింది. మెడిటేషన్‌కు అత్యంత వీలుగా ఉంటే జియు జిట్సు, ఐయికిడో కళను భావితరానికి చేరువచేసేందుకు కొన్నిమెళుకువలు వారికి అలవడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మీ అందరితో ఉన్న అనుభవాన్ని షేర్‌చేసుకోవాలనే డోజో యాత్రగురించి వివరించినట్లు రాహుల్ తెలిపారు. ఆయనవిడుదలచేసినవిడియోకు భారత్‌డోజో యాత్ర సత్వరమే వస్తోంది అన్న శీర్షికను జతచేసారు.

# తెలుగుభాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మోడీ

### తెలుగులోనే ట్వీట్ చేసిన ప్రధాని



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** భాషా జ్ఞాని గిడుగురామ్మూర్తి పంతులు జయంతిరోజున తెలుగుభాషా దినోత్సవం అమలవుతున్న సంగతి తెలిసిందే. గురువారం తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా ప్రధానిమోడీ శుభాకాంక్షలు తెలియజేసారు. తెలుగుభాషాభివృద్ధికి పాటుపడుతున్న అందరికీ, ముఖ్యంగా యువతకి నా ధన్యవాదాలు అంటూ మోడీ తెలుగులోనే ట్వీట్‌చేయడం విశేషం. తన సాహిత్యంతో తన సాంఘిక సంస్కరణా ధృక్పథంతో ఎన్నో తరాలపై చెరగని ముద్రవేసిన గిడుగు వెంకట రామ్మూర్తికి ఈరోజు నివాళులు అర్పిస్తున్నాను అంటూ మోడీ తన ట్వీట్‌లో వెల్లడించారు. నేడు విద్యార్థులతో జరిగిన ఒక విడియోకాన్ఫరెన్స్‌లో మోడీ ఆసక్తికర వ్యాఖ్యలుచేసారు. టోనీ అనే తెలుగు విద్యార్థితోమాట్లాడుతూ తనకు తెలుగు బాగా వచ్చునని చమత్కరించారు. టోనీ తెలుగులో మాట్లాడిన కొన్ని మాటలు విని చూడు నాకెంత బాగా అర్థం అయిందో అంటూ నవ్వేసారు.

# బిజెపిచీఫ్ నడ్డాను కలిసిన ఎంపి కంగనా రనౌత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** రైతుల నిరసన ప్రదర్శనలపై వివాదాస్పద వ్యాఖ్యలుచేసి హైకమాండ్ మందలింపులకు గురయిన బాలివుడ్‌నటి ఎంపి కంగనా రనౌత్ పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డాను ఆయన నివాసంలో కలిసారు. ఈవారంలో రైతులపట్లచేసిన వ్యాఖ్యలపై తీవ్ర నిరసనలు వ్యక్తం అయిన తర్వాత కంగనా రెండోసారి బిజెపి అధ్యక్షుడిని కలిసారు. రైతులు వివాదాస్పద మూడు రైతు చట్టాలను రద్దుచేయాలని, కనీస మద్దతుధరకు చట్టబద్ధత కల్పించాలంటూ రైతులు సుదీర్ఘకాలంగా ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. రైతు ఆందోళనలు బంగ్లాదేశ్ తరహా ఆందోళనను తలపిస్తున్నా యని, అయితే దేశంలో పటిష్టమైన నాయకత్వం ఉందని కంగనా వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల్లో చైనా, అమెరికాల కుట్ర కూడా ఉండి ఉంటుందని చేసిన వ్యాఖ్యలపై విపక్షాల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం అయ్యాయి.

పార్టీపరంగా బిజెపి వెంటనే స్పందించింది. పార్టీకి సంబంధంలేదని ఆమె వ్యక్తిగత వ్యాఖ్యలని, పార్టీకి ఆమె వైఖరికి ఎలాంటిసంబంధం లేదని వివరించింది. అంతేకాకుండా ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయవద్దంటూ పార్టీ హైకమాండ్ ఆమెను సున్నితంగా మందలించింది. బిజెపి ముందునుంచి సబ్‌కాసాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్,సబ్‌కా ప్రయాస్, సామాజిక సామరస్యం కూడా పాటిస్తుందని ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలకుతావులేదని వ్యాఖ్యానించింది.

# భారత్‌కు రెండో అణుజలాంతర్గామి సిద్ధం

## పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతోనే ఐఎన్ఎస్ అరిఘాత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** దేశ నావికాదళంలోకి మరో కొత్త నౌక వచ్చిచేరింది. అణుసంపత్తిని మెండుగా కలిగి ఉన్న ఐఎన్ఎస్ అరిఘాత్ నౌక తాజాగా పరీక్షల అనంతరం వాడుకలోనికి తెచ్చేందుకు సముద్రజలాల్లోకి వదిలారు. విశాఖపట్టణంలోని షిప్ బిల్డింగ్ సెంటర్ రూపొందించిన ఈ అరిఘాత్ జలాంతర్గామి గంటకు 44 కిలో మీటర్లవేగంతో ప్రయాణిస్తుంది. అలాగే గంటకు 2228 కిలోమీటర్ల వేగంతో జలాల అంతర్భాగంలోకి వెళ్లిపోతుందని నేవీ అధికారులు ప్రకటించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, భారతీయ వ్యూహాత్మక కమాండ్ వైస్ అడ్మిరల్ సూరజ్ బెర్రి, చీఫ్ ఆఫ్‌నేవల్ స్టాఫ్ దినేశ్ త్రిపాఠిలు ఇతర డిఆర్‌డిఒ అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. శత్రువులను నిర్మూలించే శక్తిగా అరిహాంత్‌ను సంస్కృతంలో భావిస్తారు. అన్నివర్గాలనుంచి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే మొదటి అణుజలాంతర్గామికి అరిహాంత్ అని పేరుపెట్టారు. ఇపుడు అరిహాంత్‌కు అప్‌గ్రేడెడ్ వెర్షన్‌గా ఐఎన్ఎస్ అరిఘాత్‌ను వైజాగ్‌లోని షిప్‌బిల్డింగ్‌సెంటర్ నిర్మించింది. కొత్త అణు జలాంతర్గామి 83 మెగావాట్ల ఒత్తిడితోకూడిన జల రియాక్టర్ల సాయంతో పనిచేస్తుంది. ఎక్కువ కాలం సముద్రం అడుగున నిలిచి ఉండే సామర్థ్యంతో ఉంటుంది. దీర్ఘకాలిక రక్షణరంగ ప్రయోజనాల నిమిత్తం ఐఎన్ఎస్ అరిఘాత్‌ను రూపొందించినట్లురక్షణ శాఖ ఒక ప్రకటనను విడుదలచేసింది.

# ఎమ్మెల్యే ఇంటిముందే పార్టీ కార్యకర్త ఆత్మాహుతియత్నం



**చెన్నై, ఆగస్టు 29:** తమిళనాడులోని డిఎంకె కార్యకర్త ఒకరు మదురై ఎమ్మెల్యే జి తలపతి ఇంటివద్ద సజీవదహనానికి పాల్పడ్డాడు. తీవ్రంగా కాలిన గాయాలతో ఆసుపత్రిలో చేరాడు. గణేశన్ అనే వ్యక్తి సుదీర్ఘకాలంపాటు పార్టీకి సేవలు అందిస్తున్నాడు. గురువారం హటాత్తుగా పార్టీ డిఎంకె ఎమ్మెల్యే ఇంటివద్దకు ఉదయం ఎనిమిది గంటల సమయంలో వచ్చి తనకుతానుగా సజీవదహనానికి ప్రయత్నించాడు. అంతేకాకఉండా తళపతికి వ్యతిరేకంగా నినాదాలు కూడాచేసాడు.

పలువురు జోక్యంచేసకునే ముందే తనకుతానుగా కాల్చుకుని చనిపోవాలని ప్రయత్నించాడు. వెంటనే ఆతడిని తిరుపరకుంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఐసియులో చేరి చికిత్సపొందుతున్నాడు. పార్టీలో తన హోదాను తగ్గించడంలో ఎమ్మెల్యే గణేశన్ పాత్ర ఎంతో ఉందని అందువల్లనే ఆత్మాహుతికి పాల్పడినట్లు చెపుతున్నారు. పోలీసులు ఈ సంఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తును ప్రారంభించారు.

# ఒలింపిక్స్‌లో పతకాలే లక్ష్యంగా తెలంగాణ స్పోర్ట్స్ వర్సిటీ



ధ్యాన్‌చంద్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క

### ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

### గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవాలు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 29, ప్రభాతవార్త:** విశ్వ క్రీడావేదిక ఒలింపిక్స్, ఏషియన్ గేమ్స్‌లో తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు పథకాలు సాధించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్ ్స యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుందని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను గురువారం గచ్చిబౌలిలోని జీఎంసి బాలయోగి స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర పంచయతీ రాజ్ శాఖ మంత్రి డి.సీతక్కతో కలిసి మంత్రి శ్రీధర్‌రాబు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హాకీ స్టేడియంలో గల మేజర్ ద్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం ద్యాన్‌చంద్ స్మారక హాకీ మ్యాచ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన తెలంగాణ క్రీడాకారులు ఈషాసింగ్, నిఖత్ జరీన్ తదితరులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని రంగాల్లో మార్పును తీసుకువస్తుందన్నారు.

గత పది సంవత్స రాలుగా తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు ప్రాధాన్యం లేకుండా పోయిందని వాపోయారు. ప్రస్తుత ప్రభుత్వం మరోసారి క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఉత్తమంగా రాణించే క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. క్రీడాకారులు నిఖత్ జరీన్, క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌లను రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ వన్ ఉద్యోగాలతో సత్కరించడంతో పాటు ప్రోత్సాహకాలను అందజేసిందని తెలిపారు. రాష్ట్ర క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేత ృత్యంలో ప్రతే ్యకంగా తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో సౌత్ కొరియాలో పర్యటించి అక్కడి శిక్షణా విశేషాలు, సదుపాయాలను పరిశీలించామని, తెలంగాణ రాష్ట్రంలో సైతం అంతర్జాతీయ స్థాయి శిక్షణను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. క్రీడాకారులు తమ లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం క ృషి చేయాలని, తమ వెంట రాష్ట్ర ప్రభుత్వం ఉందనే నమ్మకంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా ద్రోణాచార్య, అర్జున అవార్డు గ్రహీత ముఖేష్ కుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాజ్‌ఠాకూర్, మధుసూధన్‌రెడ్డి, మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాలచారి, సాట్స్ చైర్మన్ శివసేనరెడ్డి, హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కొండా విజయ్‌కుమార్, అధికారులు వాణిప్రసాద్‌లతో పాటు హాకీ క్రీడాకారులు, అధికారులు పాల్గొన్నారు.

# త్వరలో రాష్ట్రానికి కొత్త రవాణా పాలసీ

### ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో అధికారుల అధ్యయనం

### ఆదాయ మార్గాలు, వినియోగదారులకు సేవలపై నివేదిక

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా శాఖకు అధిక ఆదాయం వచ్చేలా చేపట్టాల్సి న చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఇతర రాష్ట్రాలు రవాణా శాఖలో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్రానికి చెందిన అధికారుల బృందం పలు రాష్ట్రాలలో పర్యటించింది. ముందుగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్రలో బృందాలు పర్యటించింది. రెండు రోజుల క్రితం తమిళనాడులో రంగారెడ్డి జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం అధికారుల బృందం బయల్దేరి వెళ్లింది. ఈ బృందంలో ఉప్పల్ ఆర్టీవో వాణి, కామారెడ్డి ఎంవీఐ జింగి శ్రీనివాస్ ఉన్నారు. తమిళనాడు రాష్ట్రంలో అమలవుతున్న విధానాలను రెండు రోజుల పాటు ఈ బృందం అధ్యయనం చేసింది. ఇందులో భాగంగా ఆ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ షణ్ముగ సుందరంతో భేటీ అయ్యారు. గత మూడేళ్ల నుంచి రెవెన్యూ, మెయింటెనెన్స్ ఆఫ్ సెల్ఫ్ లైఫ్ ఆఫ్ రికార్డ్ తదితర అంశాలపై తమిళనాడులో అమలవుతున్న తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నట్లు డీటీసీ చంద్రశేఖర్ తెలిపారు. అలాగే, మంగళవారం ఆ రాష్ట్రంలో ఆర్టీవో కార్యాలయాల నిర్వహణ, పనితీరును పరిశీలించింది. కాగా, తెలంగాణ అధికారుల బృందం అధ్యయనానికి వీలుగా తమిళనాడు జేటీసీ సురేశ్, ఆర్టీవో సంపత్ కుమార్, ఎంవీఐ కార్తీక్‌లను ఆ రాష్ట్ర రవాణా శాఖ నియమించింది. ఇతర రాష్ట్రాలలో రవాణా శాఖ పనితీరు, ఆదాయ మార్గాలపై అధ్యయనం చేసిన మేరకు తమిళనాడులో రవాణా శాఖ వినియోగదారులకు సేవలపరంగా అలాగే, ఆదాయం పరంగానూ ముందు వరుసలో ఉన్నట్లు గుర్తించారు. అలాగే, కేంద్ర ప్రభుత్వ వాహన్ పోర్టల్‌లో చేరే అంశంపై కూడా అధ్యయనం చేసిన బృందం ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ఈ అంశాన్ని కూడా పొందుపరచినట్లు సమాచారం. కాగా, రవాణా శాకు సంబంధించి అధ్యయనం చేసిన వాహన, స్క్రాపింగ్ పాలసీ వంటి అంశాలను గత నెల మొదటి వారంలోనే కమిషనర్‌కు నివేదిక రూపంలో సమర్పించామనీ, ఇక దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఈ సందర్భంగా చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.

# హైడ్రా పేరుతో అమాయకుల నుంచి డబ్బు వసూలుచేస్తే చర్యలు

### సిఎం రేవంత్‌రెడ్డి సీరియస్ వార్నింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 29:** హైదరాబాద్‌లో హైడ్రా పేరు చెప్పి భయపెట్టి,బెదిరించి కొందరు కింది స్థాయి అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని వచ్చిన ఫిర్యాదులపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పందించారు. గతంలో ఇచ్చిన నోటీసులు, రెండు,మూడేండ్ల కిందటి ఫిర్యా దులను అడ్డంగా పెట్టుకొని కొన్నిచోట్ల రెవెన్యూ, మున్సిపల్ ,ఇరిగేషన్ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇటు వంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి వసూళ్లకు పాల్పడే వారిపై ఫోకస్ పెట్టాలని ఏసీబీ,విజిలెన్స్ అధికారులను ముఖ్యమంత్రి అప్రమత్తం చేశారు.

# బిసి రిజర్వేషన్ ప్రకటించాకే.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### టిజెఎస్ రాష్ట్ర కమిటీ తీర్మానం

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** 42 శాతం బీసీ రిజర్వేషన్లు ప్రకటించిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ జన సమితి (టీజేఎస్) డిమాండ్ చేసింది. టీజేఎస్ రాష్ట్ర కమిటీ శిక్షణా తరగతులు ఈనెల 24, 25 తేదీల్లో నిర్వహించారు. ఈ సమావేశాలలో పలు అంశాలపై ఆమోదించిన తీర్మానాలను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్, రమేశ్ వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికలు నిర్వహించాలనీ, దీనిపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. అలాగే, సీతారామ ప్రాజెక్టు నిర్మాణం తలెత్తిన అంశాలపై ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సమావేశం నిర్వహించాలనీ, వక్ఫ్ బోర్డు భూములపై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలకు నిరసన తెలపాలనీ, ధరణి చట్టంపై కరీంనగర్‌లో చర్చా వేదికను నిర్వహించాలనీ, సెప్టెంబర్ 30న రాష్ట్ర ప్లీనరీని నిర్వహించాలని తీర్మానించారు. అలాగే, పార్టీ ప్లీనరీని నిర్వహించి జిల్లా కమిటీలను ఎన్నుకోవాలని తీర్మానించింది.



మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన రాష్ట్ర విశ్రాంత రెవెన్యూ అధికారులు, ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ యూనియన్ ప్రతినిధులు

# ఆర్ఓఆర్-2020 ప్రామాణికంగా తీసుకుంటే అక్రమాలకు చట్టబద్ధతే!

### మంత్రిని కలిసిన విశ్రాంత రెవెన్యూ అధికారుల సంఘం ప్రతినిధులు

**హైదరాబాద్ ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆర్ఓఆర్-2024 ముసాయిదాలో నూతన ఆర్ఓఆర్ బిల్లు విషయంలో ఆర్ఓఆర్-2020లోని(ధరణి పోర్టల్)లో తయారుచేసిన రికా ర్డులనే బేస్ రికార్డ్స్ గా పరిగణనలోకి తీసుకుంటే అవకతవకలు, అక్రమాలకు చట్టబద్ధత కలిగించినట్లవుతుందని రాష్ట్ర విశ్రాంత రెవెన్యూ అధికారులు, ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ యూనియన్ చైర్మన్ కె.లక్ష్మయ్య వివరిం చారు. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఇదే అంశాల ఆధా రంగా ధరణ ి పోర్టర్‌లోని రికార్డును గ్రామసభలో మాన్యువల్‌గా, ఎలక్ట్రానిక్స్ రూపంలో చదివి వినిపించాలని, డ్రాఫ్ట్ బిల్‌లోని రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, పిపిబి జారీ చేసే పద్ధతిని పునఃపరిశీలించాలని సూచించారు. 2015లో హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులమేరకు నిషేధిత జాబితాను తయారు చేసి గ్రామసభలో నోటిపై చేస్తూ, వీలైతే సుమోటోగా డిలీట్ చేసే అధికారం కలెెక్టర్‌లకు ఇవ్వాలని తెలిపారు. డ్రాఫ్ట్ బిల్లుపైవచ్చిన సూచనలను ప్రస్తుతం పనిచేస్తున్న రెవెన్యూ అధికారులతో ఎంతో అనుభవం ఉండి రిటైర్ అయిన విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎం.జగదీశ్వర్, రెవెన్యూ అధికారులతో బిల్లును రూపొందించాలని,డ్రాఫ్ట్ రూల్స్‌ను పబ్లిక్ డొమైన్‌లో పెట్టి సలహాలు తీసుకోవాలని కోరారు. కాగా డ్రాఫ్ట్ బిల్లుపై ప్రజలు,మేధావులు, అన్నివర్గాల నుంచి సలహాలు తీసుకోవాలన్న సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.

# రైలు ప్రయాణికులకు సదుపాయాలు మెరుగుపరచండి

### దమరైల్వే జిఎంను కలిసిన భువనగిరి ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ప్రయాణికులకు మెరుగైన ప్రయాణసదుపాయాలు కల్పించి వారి ఆర్థిక ఉన్నతికి తోడ్పాటు కలిగించాలని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు విన్నవించారు. గురువారం చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మహబూబాబాద్‌ఎంపి బలరామ్ నాయక్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామిరెడ్డితో కలసి దక్షిణ మధ్య రైల్వే జనరల్‌మేనేజర్‌ను కలిసినారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో రైల్వే ప్రయాణికులకు ఏర్పాటు చేయాల్సి న సదుపాయాలను వివరించారు. పద్మావతి ఎక్స్‌ప్రెస్ జిల్లా కేంద్రమైన భువనగిరిలో నిలుపాలని ఆయన కోరారు. మచిలిపట్నం బీదర్ రైలును భువనగిరి ఆలేరు, జనగామాస్టేషన్‌లో ఆపాలని ఆయన సూచించారు. కాకతీయ ఎక్స్‌ప్రెస్ భువనగిరి స్టేషన్‌కు ఉదయం ఎనిమిది గంటలకు చేరుకోవాలని ప్రస్తుత్తం ఉదయం 10 నుంచి 11గంటలకు మా నియోజకవర్గంలోని జనగామా ఆలేరు భువనగిరి నుంచి పోతున్నదని ఆయన తెలిపారు. సికిందరాబాద్- వరంగల్ పుష్‌పుల్ ట్రైన్ రోజూ నాలుగు పర్యాయాలు నడిచేందని ఇప్పుడు ఉదయం అప్ సాయంత్రం డౌన్ ట్రైన్ మాత్రమే నడుస్తున్నదని ఇది గతంలో వలే నడిపితే విద్యార్థినిలు, ఉద్యోగులకు మెరుగైన ప్రయాణ సౌకర్యం ఉంటుందని కోరారు.

# కన్హా ప్రపంచ శాంతికి సోపానం

### హార్ట్‌ఫుల్‌నెస్ గ్లోబల్ గైడ్ దాజీ సేవలు అభినందనీయం

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**నందిగామ, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మానవాళి మనుగడ కోసం ప్రపంచ శాంతి కోసం హార్ట్ ఫుల్‌నెస్ గ్లోబల్ గైడ్ దాజీ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క అన్నారు. గురువారం నందిగామ మండలం చేగూరు గ్రామంలో ఉన్న కన్హా శాంతి వనంలో హార్ట్‌ఫుల్‌నెస్ ఆధ్వర్యంలో ఇంటి గ్రేటెడ్ ట్రీట్‌మెంట్ కేంద్రాన్ని ఆయన ప్రారం భించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. దేశ విదేశాల నుంచి వచ్చే వారికి యోగ కే ంద్రం ద్వారా మాన సిక ప్రశాంతతను అందించడం తెంగాణకే తల మానికమన్నారు. అంతేకాకుండా విద్యా ర్థులకు మంచి విద్య బోధన యువతను ప్రోత్స హించ డానికి క్రీడా మైదానాలు వ్యవసాయంలో ఆధునిక మెలుకువలపై ప్రదర్శన సంపూర్ణ ఆరోగ్యం కోసం అన్ని రకాల రోగాలను నయం చేసే విధంగా ఇంటిగ్రేటెడ్ ట్రీట్‌మెంట్ ఒకే చోట లభించే అదృ ష్టం దొరకడం ఈ ప్రాంత ప్రజలకు వరమన్నారు. ప్రపంచ శాంతి కోసం మానవ మనుగడ కోసం మనమందరం భాగస్వా మ్యం అవుదామని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మధు ఆర్ట్ ఫుల్ నెస్ ఇన్‌చార్జి డాక్టర్ అనిత వైద్య బృందం ఆచారి సాత్విక్ ఇక్తా ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం ప్రియాంక మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్ నాయకులు బాబర్ అలీఖాన్ జంగా నరసింహులు యాదవ్ కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్‌గౌడ్ చంద్రపాల్‌రెడ్డి పసుల బుచ్చయ్య సూక్య నాయక్ బుగ్గ నరసింహులు బుగ్గ శ్రవణ్ మంకాల శ్రీశైలం బుయ్యని వీరేందర్ గౌడ్ గుండాల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



కన్హ శాంతి వనంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

# ఆర్టీసీ బస్సులు, మెట్రో బోగీలను పెంచాలి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తమ్మినేని వీరభద్రం లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆర్‌టీసీ బస్సుల సంఖ్యను పెంచడంతోపాటు.. మెట్రో రైలులో బోగీలను పెంచాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేస్తూ మహిళలకి ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించడాన్ని సీపీఎం ఆహ్వానించిందని లేఖలో పేర్కొన్నారు.

రాష్ట్రంలో సుమారు 4 కోట్ల మంది ప్రజలు ఉన్నారని.. ఒక్క హైదరాబాద్‌లోనే 1.10 కోట్ల మంది నివసిస్తున్నట్టు తెలిపారు. గతంలో వివిధ రకాల వాహనాలలో ప్రయాణించే ప్రజలు, ప్రత్యేకించి మహిళలు ప్రస్తుతం అత్యధికభాగం ఆర్‌టీసీ బస్సుల్లోనే ప్రయాణాలు చేస్తున్నారని తెలిపారు. 100 శాతానికిపైగా ఆర్‌టీసీ ఆక్యూపెన్సీ రేషియో పెరిగిందని ప్రభుత్వమే ప్రకటించిందన్నారు. ప్రయాణీకుల సంఖ్య రోజుకి 30 లక్ష నుంచి 60 లక్షలకి పెరిగినప్పటికీ .. బస్సుల సంఖ్య పెరగలేదన్నారు. ఫలితంగా ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని తమ్మినేని సీఎంకి రాసిన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ పథకం అమలు చేసిన తరువాత కేవలం 100 బస్సులు మాత్రమే పెంచిందని గుర్తు చేశారు. గ్రామాలకు ప్రజా రవాణా మెరుగుపరిచేందుకు బస్సు సంఖ్యను పెంచాలని, రద్దీ రూట్లలో తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని లేఖలో కోరారు. హైదరాబాద్‌లో మెట్రో రైళ్లు కిక్కిరిసి నడుస్తున్నాయని.. పీక్ టైమ్‌లో రద్దీ ఎక్కువగా ఉండటంతో రైలు ఎక్కడం, దిగడం కూడా కష్టంగా మారిందన్నారు. మూడు బోగీలతో నడుస్తున్న మెట్రో రైలును 6 బోగీలకి పెంచాలని కోరారు. బోగీలను పెంచాలని ప్రయాణీలకు ఎంతోకాలంగా ఎల్ అండ్ టీ సంస్థను కోరుతున్నప్పటికీ ఆ సంస్థ పెడచెవిన పెడుతోందన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రిగా జోక్యం చేసుకొని ఆర్‌టీసీ బస్సుల సంఖ్యను పెంచడంతోపాటు.. మెట్రో రైలులో బోగీలను పెంచేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు.

# హైడ్రాకు కులాలు, మతాలు లేవు

### సిఎం సోదరుడికి నోటీసులు ఇవ్వడం హర్షణీయం

### బిజెపి నేతల్లో ఓ విధానం అంటూ లేదు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** హైడ్రాకు కులాలు మతాలు లేవు ఎవరు అక్రమ కట్టడాలని నిషేధిత ప్రాంతాల్లో కట్టినా కూల్చుడే దాని పని అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు కూడా స్వచ్ఛందంగా ముందుకొచ్చి సహకరిస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా హైడ్రా పరిధిలో ఉంటే కూల్చండి అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడికి నోటిసులు ఇవ్వడాన్ని ఆదిశ్రీనివాస్ హర్షం వ్యక్తంచేశారు. వేములవాడలో కూడా హైడ్రా తరహా ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. బిజెపి నేతల్లో ఒక విధానంలేదు ఒకరు హైడ్రాకు మద్దతు ఇస్తే మరొకరు హైడ్రాను వ్యతిరేకిస్తారని ఎద్దేవా చేశారు. హైడ్రాపై ముందు బిజెపి నేతలు అవగాహన పెంచుకోవాలని హితవు చెప్పారు. సామన్య ప్రజలైనా ధనవంతులైనా హైడ్రా ముందు ఒకటే . హరీష్‌రావు చిట్‌చాట్ కాదు సోని చాట్ అని అన్నారు. పదేండ్ల అధికారంలో ఉండి ఏం చేయ లేదు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి చేస్తుంటే ఈర్ష్య పడుతున్నారని ఆరోపించారు. గతంలోనే హైడ్రా లాంటిది ఎందుకు పెట్టలేదు అని ఆయన ప్రశ్నించారు.

రుణమాఫీ చేసి రైతుల గుండెల్లో సిఎం రేవంత్‌రెడ్డి నిలిచిపోతారు. బిఆర్ఎస్ పావలా పావలా చొప్పున నాలుగుసార్లు గత ప్రభుత్వం ఇచ్చింది అని అన్నారు. వరంగల్‌లో ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని ఆయన తెలిపారు. మూసి ప్రక్షాళన చేస్తాం అని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ ఫోర్త్‌సిటి ఏర్పాటు చేస్తున్నామని ఆది తెలిపారు. చెరువులు నాలాలు రక్షించే పనిలో ప్రభుత్వం ఉంది చెరువును కబ్జాచేసి కట్టిన ఎన్ కన్వెషన్ కూల్చాం అని ఆయన వివరించారు. రేవంత్ ఏపనిచేసినా ప్రతిపక్షాలు ఒప్పుకోవని ఆవేదన చెందారు.

# రేవంత్‌రెడ్డి.. పేదల ఇళ్ల జోలికి వస్తే ఖబడ్దార్

### 60 గజాల్లో ఇల్లు కట్టుకున్న వారి జోలికొస్తే ఊరుకునేది లేదు

### హస్మత్‌పేట బోయిన్‌చెరువు పరిసరాలను పరిశీలించిన ఎంపి ఈటల



ఓల్డ్‌బోయిన్‌పల్లి హస్మత్‌పేట బోయిన్‌చెరువు చుట్టూ ఉన్న ఇళ్లను పరిశీలిస్తున్న ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 29, ప్రభాతవార్త:** పేదల ఇళ్ల జోలికి వస్తే ఊరుకునేది లేదు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అంటూ ఎంపి ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. గురువారం ఓల్డ్‌బోయిన్‌పల్లిలోని హస్మత్‌పేట బోయిన్‌చెరువు చుట్టూ ఉన్న పేదలకు నోటీసులు ఇవ్వడంతో వారి దగ్గరకు వచ్చిన ఎంపి ఈటల రాజేందర్ వారిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. భయపడవద్దంటూ భరోసా ఇచ్చారు. పేదలకు నోటీసులు ఇవ్వడం ఏంది. అరవై గజాల్లో ఇళ్లు కట్టుకున్న వారి జోలికివస్తే ఖబడ్దార్ అంటూ ఈటల ఘాటుగా హెచ్చరించారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ వంటి వారికి ఒక్క ఎన్ కన్వెన్షన్ మాత్రమే కనిపిస్తుంది. ఈ పేదలకు ఎందుకు నోటీసులు ఇచ్చినట్లు.. ఈ పేదలు మేధావులకు కనిపించడం లేదా, సోషల్ మీడియాలో ట్రెండింగ్ చేసేవారు ఈ పేదలను కూడా చూయించండి అంటూ ఆయన ప్రశ్నించారు. ఇక్కడ పేదలు 1982లో ఇళ్లు కట్టుకున్నారని, 125 మంది పేదలకు నోటీసులు ఇచ్చారని అన్నారు. అల్వాల్ చెరువు దగ్గర ఉన్న 120 మందికి కడు పేదరికంలో ఉండి 40, 45 యేళ్లుగా ఇక్కడే పనిచేసి 60, 70 గజాల్లో భూములు కొను క్కొని ఇల్లు కట్టుకుని నివసిస్తున్నారని అన్నారు. ఏ పార్టీ కానీ ఏ నాయకుడు కానీ చెరువులు ఉండాలని, చెరువుల్లో నిండుగా నీళ్లు ఉండాలని, భూగర్భ జలాలు పెరగాలని, మంచి ఎకలాజికల్ బ్యాలెన్స్ ఉండాలని కోరుకుంటారని, కానీ సిఎం రేవంత్‌రెడ్డి ఇవ్వాళే రాష్ట్రం ఏర్పడినట్లు, తానే మొట్టమొదటి ముఖ్యమంత్రి అయినట్లుగా వారు చేస్తున్న పనులు చూస్తుంటే తనకు బాధనిపిస్తుం దన్నారు. రాష్ట్రాన్ని 17 సంవత్స రాలు టీడీపీ పాలించిందన్నారు. పది సంవత్స రాలు టీఆర్ఎస్ పాలించిందన్నారు. కానీ 40సంవత్స రాలకు పైగా పాలించిన పార్టీ కాంగ్రెస్ పార్టీయేనన్నారు. అంతకు ముందు ఉన్న ముఖ్యమంత్రులు,అధికారులు వీటిన్నింటిపైనా రిపోర్టులు తీసుకొచ్చి పేదలకు విఘాతం కలగని పద్దతిలో చెరువులకు కట్టలు పోసి చెరువు నుంచి నీరు బయటకు వెళ్లే మార్గాల నుంచి నీటిని కాపాడారన్నారు. పెద్దోళ్లకు చెందిన ఒకటో రెండో కొట్టి వందల మంది పేదలకు నోటీసులు ఇవ్వడం బాధాకరమైన విషయమ న్నారు. హైడ్రా పేరుతో మీరు ఏం చేస్తున్నారో తెలియదు. పేదోళ్ల జోలికి వస్తే మాత్రం ఊరుకునేది లేదంటూ ఈటల హెచ్చరించారు. నోటీసులు ఎందుకు పంపారో చెప్పాలన్నారు. పేదల భూములు గుంజుకున్నా, ఇబ్బంది కలిగించినా కన్నీళ్లు తెప్పించినా దానికి తాను వ్యతిరేకం అని అన్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో ఎంపి అనిల్‌కుమార్‌యాదవ్ భేటీ

### ఎంపి ల్యాడ్స్ నుంచి రూ. 25 లక్షలు కేటాయించిన ఎంపి



బుద్ధభవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు నిధుల లేఖను అందజేస్తున్న ఎంపి అనిల్‌కుమార్‌యాదవ్

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 29, ప్రభాతవార్త:** హైడ్రా కమిషనర్ రంగ నాథ్‌ను ఎంపి అనిల్ కుమార్‌యాదవ్ గురు వారం బుద్ధభవన్‌లో కలి సారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్‌యాదవ్ ఎంపీ ల్యాడ్స్ నుంచి 25లక్షల రూపాయలను హైడ్రాకు కేటయిస్తూ లేఖను కమిషనర్ రంగ నాథ్‌కు అందజేసారు. ఈ సందర్భంగా ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ హైడ్రా పనితీరు ఎంతో బావుం దని హర్షం వ్యక్తం చేసా రు. హైదరాబాద్ నగరంలోని చెరువులను కబ్జాల నుంచి కాపాడేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రా ఏర్పాటు చేసారన్నారు. హైడ్రాకు కమిషనర్ గా మంచి అధికారి రంగనాథ్‌ను నియమించడాన్ని స్వాగతిస్తున్నానని అనిల్ కుమార్‌యాదవ్ అన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కే సీ ఆర్ హైదరాబాద్ నగరాన్ని మహానగరంగా తీర్చిదిద్దుతాం అన్నారు కానీ హైదరాబాద్‌లోని అన్ని చెరువులు కబ్జాలకు గురయ్యా యన్నారు. కనీసం ఒక్క చెరువును కూడా కబ్జా కాకుండా కేసీఆర్ కాపాడలేక పోయారని అనిల్‌కుమార్ యాదవ్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్ తరాల గురించి ఆలోచించి హైదరాబాద్ అద్భుతమైన నగరంగా ఉండాలని కీలక నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేసారు. హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టిన విషయాన్ని అనిల్‌కుమార్ యాదవ్ ఈ సందర్భంగా గుర్తు చేసారు.

# నిరుద్యోగ కళాకారులకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం

### టిపిసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగ ఉపాధికల్పనకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని టిపిసిసి సాంస్కృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలోని కళాకారులను రెచ్చగొట్టే పద్ధతి టిఆర్ఎస్ మానుకోవాలని హితవు చెప్పారు. పదేళ్ల అధికారంలో ఉండి కళాకారులకు మోసం చేసింది టిఆర్ఎస్ పార్టీ అని ఆయన ఆరోపించారు. నిజమైన ఉద్యమకారులకు కాకుండా వారి వెంట తిరిగిన వారికి ఉపాధి కల్పించారని ఆవేదన చెందారు. మోసపూరిత పాలన వద్దని బిఆర్ఎస్‌ను పాతిపెట్టారని ఆయన తెలిపారు. ఇందిరమ్మరాజ్యం ప్రజపాలన తెచ్చుకోవడంతో ఇప్పుడు అందెశ్రీని గౌరవించుకున్నామని గద్దరన్న జయంతిని అధికారికంగా జరిపామని రఘు గుర్తుచేశారు. గద్దరన్న పేరుతో సినిమా అవార్డు ఇచ్చారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కళాకారులకు ఎంతో గౌరవం ఇస్తున్నారని కళాకారులు తప్పుదోవలో వెళ్ళి ఉద్యమాలు చేయవద్దని ఆయన కోరారు. ఉద్యమాలు వద్దు ఉద్యోగాలు ముద్దుఅని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం సుధాకర్‌గార్య యకన్న పాలాంటి రాజు, బిర్రు సురేందర్ కొండ్రూకమార్ నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర అధ్యక్షుడు దరువు అంజన్న, నకిరేకంటి కిరణ్ కుమార్ గుగ్గిల నర్స య్య పాల్గొన్నారు.

# బిజెపి మహిళా నేత కంగనారనౌత్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభాపక్షనేత రాహుల్‌గాంధీపై ఎంపీ, బీజేపీ నేత కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో కంగనాపై ఫిర్యాదు చేశారు. తక్షణమే రాహుల్ గాంధీకి కంగనా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆమె పాపులారిటీ కావటం కోసమే రాహుల్ పై వ్యాఖ్యలు చేశారని, కంగనా ఏదైనా పార్లమెంటులో మాట్లాడాలని సూచించారు. ఆమె రాహుల్‌తో పాటు బడుగు, బలహీన వర్గాల ప్రజలందరినీ అవమానించారని మండిపడ్డారు.

**హైడ్రా వ్యవస్థ భేష్**

హైదరాబాద్ మహానగరంలో చెరువులు, ఇతర జల వనరుల పరిరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ తీసుకువచ్చిన హైడ్రా వ్యవస్థ భేష్ అని వి.హనుమంతరావు కొనియాడారు. హైడ్రా కమీషనర్ రంగనాథ్ చక్కగా పనిచేస్తున్నారని కితాబిచ్చారు. ప్రభుత్వం పేదల ఇళ్లు కూల్చాల్సి వస్తే మాత్రం వారికి వేరేచోట డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన కుటుంబ సభ్యుల ఉన్నాయని తేలినా కూల్చేయాలని చెప్పటం అభినందనీయమని అన్నారు.

# రేపటితో ముగియనున్న తెలంగాణ బిసి కమిషన్ గడువు

## కొత్త కమిషన్ ఏర్పాటుపై ప్రభుత్వం కసరత్తు

## దాని ఆధ్వర్యంలోనే స్థానిక సంస్థల ఎన్నికలు

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర బీసీ కమిషన్ పదవి కాలం ఈ నెల 31తో ముగియనుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏర్పడిన రెండో బీసీ కమిషన్ గడువు 31తో ముగియనుంది. కొత్తగా బీసీ కమిషన్ నియామకాన్ని త్వరలోనే చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజుల క్రితం విలేకరులతో జరిపిన చిట్‌చాట్‌లో తెలిపారు. కమిషన్ పదవి కాలం ముగిసిన వెంటనే కొత్త కమిషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. సీఎం మాటల్లో కొత్త కమిషన్ అధ్వర్యంలోనే స్థానిక సంస్థల ఎన్నికలకి వెళ్లే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుత కమిషన్‌ను 2021 ఆగస్టు 23న ప్రకటించారు. ఈ నెల 31తో మూడు సంవత్సరాలు పూర్తి కానున్న నేపథ్యంలో కమిషన్ పదవి కాలం ముగియనుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో కొత్త కమిషన్‌ను సెప్టెంబర్ మొదటి వారంలోనే నియమించే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాల్సి ఉన్నందున.. వాటిలో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. ఓటర్ల జాబితాను ఫైనల్ చేయడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం గురువారం అధికారులతో సమావేశం నిర్వహించింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఓటర్ల జాబితాను ప్రకటించి అనంతరం అభ్యంతరాలను స్వీకరించి.. మార్పులు, చేర్పులు చేసిన అనంతరం ఫైనల్ ఓటర్ల జాబితాను ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుత బీసీ కమిషన్ పదవికాలం ముగియనున్న నేపథ్యంలో ప్రస్తుత ఛైర్మన్ మరోసారి తనకి అవకాశం వస్తోందనే ఆశాభావంతో ఉన్నట్టు తెలుస్తోంది. అయితే బీసీ కమిషన్‌ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన నేపథ్యంలో వారి పదవి కాలం ముగియగానే.. కొత్త కమిషన్‌ను నియమించనున్నట్టు తెలుస్తోంది.



# సిఎం రేవంత్‌ను కలిసిన తెలంగాణ ఫుట్‌బాల్ టీమ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 29:** జూనియర్ బాయ్స్ నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ డాక్టర్ బీసీ రాయ్ ట్రోఫీ 2024-25ని గెలుచుకున్న తెలంగాణ టీమ్‌ను సిఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. అస్సాం నాగాన్‌లోని నూరుల్ అమిన్ స్టేడియంలో ఈనెల 11నజరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మణిపూర్‌తో తలపడి తెలంగాణ టీమ్ విజయం సాధించారు.

# మార్కెట్లో పోటీ పడేలా వ్యవసాయ ఉత్పత్తులు

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ప్రపంచ మార్కెట్లో పోటీ పడేలా వ్యవసాయ ఉత్పత్తులు ఉండాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన ఇంటర్నేషనల్ అగ్రి బిజినెస్ ఎక్స్‌పోలో మాట్లాడుతూ వ్యవసాయంలో పెరుగుతున్న కూలీల ఖర్చు, మార్కెటింగ్ సమస్యలు, దిగుబడులు తగ్గడం, పెరుగుతున్న పెట్టుబడులతో పాటు, పోటీ మార్కెట్‌ను తట్టుకునే పరిస్థితి లేకపోవడం వంటి సమస్యలను రైతులు ఎదుర్కొంటున్నారన్నారు. అంతేకాకుండా డిమాండ్ అధారంగా ఆ పంటలు ఎంచుకోకపోవడం, భూసార లోపం, పంటల నాణ్యత లోపించడం వంటి వాటిని ఎదుర్కొంటున్న రైతులకు వాటి పరిష్కారం చూపించే దిశగా కృషి జరగాల్సి ఉందని చెప్పారు.



మీట్ ది ప్రెస్‌లో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

# క్రీమిలేయర్‌పై సుప్రీంకోర్టు వ్యాఖ్యలను ఆహ్వానిస్తున్నాం

## మూడు దశాబ్దాలపాటు వర్గీకరణ ఉద్యమం చేసి విజయం సాధించాం

## మీట్ ది ప్రెస్‌లో మంద కృష్ణమాదిగ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణతోపాటు క్రీమిలేయర్‌పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను స్వాగతిస్తున్నానని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చెప్పారు. ఎదిగిన కులాల చేతుల్లో పార్లమెంట్ ఉందని, ఇటీవల 100 మంది ఎంపిలు ప్రధానిని కలిసి వర్గీకరణ విషయంలో ఎలాంటి నిర్ణయిం తీసుకోరాదని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఎదిగిన దళిత, గిరిజనులు పార్లమెంట్‌లో ఉంటే ఎదగని కులాల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. ఇటీవల సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి వర్గీకరణను వీలేనంత త్వరగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశామని, ఆయన అంగీకరించి ఒక్కసారి ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కలవాలని సూచించారని అన్నారు. దేశంలో ఎక్కడ జరగని విధంగా వర్గీకరణ ఉద్యమం మూడు దశాబ్దాలు పాటు కొనసాగిందని, చిట్టచివరికి విజయం సాధించామని, ఎంతో మంది ప్రాణ త్యాగం చేశారని, సమాజం కూడా అన్ని విధాల సహకరించిందన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రియాంకారెడ్డి ఘటనపై రాజకీయాలకు ప్రతి ఒక్కరూ స్పందించి, ప్రభుత్వం నలుగురు యువకులను ఎన్‌కౌంటర్ చేసిందని, ఆ ఘటనకు ముందు వరంగల్, ఆదిలాబాద్, ప్రస్తుత మేడ్చల్ జిల్లాలోని అజిపూర్‌లో అమ్మాయిలపై జరిగిన అత్యాచారం, హత్యలపై ఏ ఒక్కరూ స్పందించలేదని ఆరోపించారు. ఈ మీట్ ది ప్రెస్‌లో టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విరాహత్‌ఆలీ, రాంనారాయణ, ఐజెయు కార్యదర్శి వి.నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ తెలంగాణ ఉద్యమ గడ్డమీద కుల వివక్ష తగదు

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య

**మర్కుక్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** విప్లవ, తెలంగాణ ఉద్యమం జరిగిన తెలంగాణలో నేటికి కుల వివక్ష, అంటరానితనం పాటించడం విచారకరమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య విచారం వ్యక్తం చేశారు. దళితులను తోటి మనుషులుగా సమానంగా చూడాలని, కుల వివక్ష పాటిస్తే తగిన చర్యలు తప్పవని సున్నితంగా హెచ్చరించారు. దుర్గమ్మ పండుగలో దళితుల బోనాలను అడ్డుకొని అంటరానితనం పాటించిన మర్కుక్ మండలం శివారువెంకటాపూర్ గ్రామంలో గురువారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, కె.లక్ష్మినారాయణ, రాంబాబునాయక్ బృందం పర్యటించి దళిత వాడలోని ఎల్లమ్మ, మాతమ్మ ఆలయాల వద్ద గజ్వేల్ ఆర్డీఓ బన్సిలాల్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన సంఘటనపై దళితులను అడిగి తెలుసుకున్నారు.

# విపత్తుల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేస్తాం



గురువారం సచివాలయంలోని వరద కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవాలి

## తొమ్మిది విభాగాలతో రెవెన్యూ మంత్రి పొంగులేటి సమీక్ష

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విపత్తులు సంభవించినప్పుడు వాటిని తట్టుకుని ప్రాణ నష్టం, ఆస్తి నష్టం తగ్గించడానికి ఆకస్మికంగా ఎదురయ్యే పరిస్థితులను సైతం ఎదుర్కొనేలా విపత్తుల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో వరద కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్ కుమార్, రెవెన్యూ జాయింట్ సెక్రటరీ హరీష్, హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పదేళ్ల తరువాత తొలిసారిగా వరదలపై యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నామనీ, వరదలతో సంబంధం ఉన్న ప్రతి విభాగం రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో వరదలపై కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు.

గోదావరి, కృష్ణా పరివాహక ప్రాంతాలలో వరద ముప్పును తగ్గించడానికి అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ తరఫున ఒక టోల్ ఫ్రీ నంబరును ఏర్పాటు చేయాలన్నారు. వరద కాలువలు, చిన్న డ్రైనేజీలు, హైరైజ్ భవనాల వరకు ఏ పరిస్థితి ఎదురైనా అధిగమించడానికి వీలుగా అధునాతన పరికరాలను సిద్ధం చేసుకోవాలన్నారు. హైడ్రా పరిధిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

గతంలో 30 బృందాల ఉండగా, దాన్ని 70కి పెంచామనీ, అలాగే, సిబ్బంది సంఖ్యను 1800 నుంచి 3500 వరకు పెంచామన్నారు. దీనిపై మంత్రి పొంగులేటి స్పందిస్తూ డిజాస్టర్ మేనేజ్మెంట్‌కు సంబంధించి హైడ్రాకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

హైడ్రాకు కావాలసిన అధునాతన పరికరాలు అందిస్తామనీ, ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని సూచించారు.

# అసెంబ్లీ ఓటరు లిస్టు ఆధారంగానే వార్డులవారీగా ఓటరు లిస్టు

## 6న ముసాయిదా ఓటరు జాబితా పంచాయతీల్లో ప్రచురణ

## గ్రీవెన్స్ మాడ్యూల్‌ను విడుదల చేసిన ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి



**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా తయారుచేసిన అసెంబ్లీ నియోజకవర్గాల ఓటరు లిస్టులను యధావిధిగా పరిగణలోకి తీసుకుని, వార్డులవారీగా గ్రామపంచాయతీల వారీగా ఓటరు లిస్టులను తయారు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారధి అధికారులను ఆదేశించారు. త్వరలో జరగనున్న గ్రామపంచాయతీల రెండవ సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కోసం వార్డుల వారీగా, గ్రామపంచాయతీల వారీగా ఓటరు లిస్టుల తయారీ, ప్రచురణ పురోగతిపై ఎన్నికల కమిషనర్ పార్థసారధి జిల్లాల కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, అసెంబ్లీ నియోజకవర్గాల ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటరు లిస్టులను పరిగణలోకి తీసుకుని వార్డులవారీగా పంచాయతీలవారీగా తయారు చేసి సెప్టెంబరు 6వ తేదిన ముసాయిదా జాబితాను పంచాయతీలలో ప్రచురణ చేయాలని ఆదేశించారు. తరువాత మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసి వారి సూచనలు సలహాలు స్వీకరించాలన్నారు. ఈ ముసాయిదా జాబితాలో వార్డుల వారీగా, పంచాయతీ వారీగా ఓటర్లలకు సంబంధించిన పొరపాట్లు ఉంటే సెప్టెంబరు 13వ తేది వరకు మండల పరిషత్, అధికారులకు, జిల్లా పరిషత్ అధికారులకు రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ఆ అధికారులు చర్యలు తీసుకుని తుది ఓటర్ల జాబితాను సెప్టెంబరు 21న ప్రచురించాలని ఆదేశించారు. ఒకవేళ ఎవరైనా అర్హులైన ఓటర్లు తమ పేర్లను గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలో చేర్చు కోవాలన్న, ఎవరైనా ఓటరు గ్రామపంచాయతీ ఓటరు లిస్టులో కొనసాగించడానికి ఆక్షేపణలు ఉన్నా, వారు నిర్దేశించిన ఫాంలను అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోరల రిజిస్ట్రేషన్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని, అసెంబ్లీ నియోజకవర్గంలో ఆ ఓటరు చేర్పు, తొలగింపు జరిగిన తరువాతే గ్రామపంచాయతీ లిస్టులో పరిగణలోకి తీసుకుంటారని తెలియజేశారు. ఓటరు లిస్టుల తయారి తరువాత, వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్‌ల వారీగా ఏర్పాటు, పోలింగ్ సిబ్బంది వివరాల సేకరణ, రిటర్నింగ్ అధికారుల నియామకం పోలింగ్ సిబ్బంది శిక్షణ తదితర విషయాల గురించి వివరించారు. వీటన్నింటికి రాష్ట్ర ఎన్నికల సంఘం తయారుచేసిన సర్కులర్‌ను తూచ తప్పకుండా పాటించాలన్నారు. అనంతరం జిల్లాల వారీగా జరుగుతున్న ఓటరు లిస్టుల తయారీల పురోగతి, ఇబ్బందుల గురించి జిల్లా కలెక్టర్‌ల నుంచి సేకరించారు. రాష్ట్రఎన్నికల సంఘం, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సహకారంతో తయారుచేసిన గ్రీవెన్స్ మాడ్యుల్‌ను ఎన్నికల కమిషనర్ ఆవిష్కరించారు. ఈ మాడ్యూల్ ద్వారా ఎన్నికల ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలు, నిబంధనల ఉల్లంఘనపై సాధారణ పౌరులు కూడా ఫిర్యాదు చేయవచ్చుని, ఆ ఫిర్యాదు దారుడి వివరాలు గోపనయంగా ఉంటాయన్నారు. ఈ ఫిర్యాదులను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీని వల్ల ఎన్నికలు మరింత పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరగడానికి తోడ్పడుతాయన్నారు. ఈ సమావేశంలో అధికారులు పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్‌కుమార్, కమిషనర్ అనితా రామచంద్రన్‌లు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల కట్టడిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

## డిఎంహెచ్‌ఓలతో విడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధుల కట్టడిలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. డెంగ్యూ, ఇతర సీజనల్ వ్యాధులపై అధికారులు వివిధ ప్రభుత్వ అనుబంధ శాఖలైన పట్టణ మున్సిపల్ కార్పొరేషన్‌లు, పురపాలక, గ్రామ పంచాయతీ, నీటిపారుదల, విద్యా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు. ఈమేరకు గురువారం మంత్రి ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్‌లో అన్ని జిల్లాల డీఎంహెచ్‌వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో డీఎంహెచ్‌వోలు క్షేత్రస్థాయిలో పర్యటించి తీసుకుంటున్న చర్యలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఎలిసా టెస్ట్ చేయకుండా రాపిడ్ టెస్ట్ ద్వారా డెంగ్యూ వ్యాధిని నిర్ధరించి ప్రజలను ఆందోళనకు గురి చేసే ఆసుపత్రులకు గుర్తించి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# నేరాల కట్టడికి ద్విముఖ వ్యూహం

## మానవ అక్రమ రవాణా నివారణ సదస్సులో మంత్రి సీతక్క

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), ఆగస్టు 29, ప్రభాతవార్త:** శిక్ష, శిక్షణ రెండే ఏకకాలంలో జరిగినప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయని తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు నేరం జరిగిన వెంటనే బాధితులకు సత్వర న్యాయం చేయటంతో పాటు నిందితులకు త్వరగా శిక్షపడేలా వ్యవస్థలను మెరుగుపరచాలని ఆమె సూచించారు. మానవ అక్రమరవానా నివారణ కోసం చేపట్టాల్సిన చర్యలపై హైదరాబాద్ హెచ్‌ఐసీసీలో తెలంగాణ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి సీతక్క ప్రసంగించారు. తెలంగాణ యువతులు, మహిళ భద్రత కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలను ఆమె వివరించారు. మహిళలపై జరుగుతున్న నేరాలను తగ్గించే విధంగా ఉమెన్స్ సేఫ్టీవింగ్ డీజీ షికాగోయల్, పోలీస్ శాఖ పనిచేస్తుందని ఆమె అభినందించారు. మహిళల పట్ల చిన్నచూపు కొనసాగటమే హత్యలకు, రేప్‌లకు కారణమవుతుందన్నారు. మహిళలను సెక్స్ సింబల్‌గా, వ్యాపార వస్తువుగా చూసే విధానం పోవాలన్నారు. సమాజంలో ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికి మనుషుల ఆలోచన ధోరణిలో మార్పు రావటం లేదని ఆమె పేర్కొన్నారు. మహిళలను గౌరవించటాన్ని పాఠశాల స్థాయి నుంచే పాఠ్యాంశంగా బోధిస్తామన్నారు. హైడ్రా తరహాలో అందరిపట్ల ఒకే రకంగా వ్యవహరించాలని పోలీసులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ జితేందర్, ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీ శిఖా గోయల్, ఎస్ఈఆర్‌పి సీఈఓ దివ్యా దేవరాజన్, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ప్రజ్వల పౌండేషన్ నిర్వాహకురాలు సునీతా కృష్ణన్‌తో పాటు ఐదు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

# ఓఆర్ఆర్ పరిధిలో ఆక్రమణ తొలగింపుపై హైడ్రాదే బాధ్యత

## విధివిధానాలు ఖరారు చేయాలి

## పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శికి సిఎస్ శాంతికుమారి ఆదేశం



**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఆక్రమణల తొలగింపు నోటీసులన్నింటిని హైడ్రా ద్వారానే చేపట్టేందుకు విధి విధానాలు ఖరారు చేయాలని పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శిని ప్రభుత్వ ప్రధాన ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై గత కొన్ని రోజులుగా రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను పరిగణలోకి తీసుకుంటూ సమగ్ర కార్యచరణ ప్రణాళిక రూపొందించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం గురువారం సచివాలయంలో నిర్వహించారు. ఓఆర్ఆర్ పరిధిలోని అన్ని చెరువులు, పార్కులు, నాలాలతో పాటు అన్ని ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యతలను పూర్తిస్థాయిలో హైడ్రాకు అప్పగించేందుకు విధి విధానాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకై హైడ్రాకు మరిన్ని అధికారాలను, సిబ్బందిని అప్పగించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో శశిధర్‌రెడ్డి, శాంతిభద్రల విభాగం అడిషనల్ డిజి మహేష్‌భగవత్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ, హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు అడ్వకేట్ జనరల్ రజనీకాంత్‌రెడ్డి, ఏసిబి డైరక్టర్ తరుణ్‌జోషి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చేల్ జిల్లాల కలెక్టర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణ తొలగింపుపై ప్రస్తుతం నీటిపారుదల శాఖ జిహెచ్ఎంసి, పురపాలక శాఖ, పంచాయతీరాజ్, వాల్టా తదితర విభాగాలు వేర్వేరుగా నోటీసులు జారీ చేస్తున్నారని, దీని కారణంగా కొంత ఇబ్బందులు ఏర్పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో అన్ని రకాల ఆక్రమణలు తొలగింపు నోటీసులను హైడ్రా ద్వారానే చేపట్టేందుకు విధివిధానాలు ఖరారు చేయాలని పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశించారు. జిహెచ్ఎంసి, లాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్ యాక్ట్, లాండ్ గ్రాబింగ్ యాక్టు, వాల్టా చట్టం, నీటిపారుదల శాఖ చట్టాల ద్వారా జారీ చేసే అన్ని రకాల నోటీసులు, తొలగింపు అన్ని పూర్తిగా ఒకేవిభాగం హైడ్రా పరిధిలోకి తేనున్నట్లు వివరించారు. హైడ్రాకు కావాల్సిన అదనపు అధికారులు, సిబ్బందిని త్వరలోనే కేటాయించనున్నట్లు తెలిపారు. ఎఫ్‌టిఎల్, నాలా ఎన్‌క్రోచ్‌మెంట్, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, పార్కుల పరిరక్షణలను హైడ్రా పరిధిలోకి తేనున్నామని చెప్పారు. గండిపేట, హిమాయత్‌సాగర్ చెరువుల పరిరక్షణ కూడా జలమండలి నుంచి హైడ్రా పరిధిలోకి తీసుకుని వస్తామని వెల్లడించారు. హైడ్రా ఆధ్వర్యంలో 72 బృందాలు ఏర్పాటు అయ్యాయని, వీటిని మరింత బలోపేతం చేయడానికి కావాల్సిన పోలీసు, సర్వే నీటిపారుదల శాఖల నుంచి అధికారులు, సిబ్బందిని త్వరితగతిన కేటాయించనున్నట్లు సిఎస్ తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్లు అనుదీప్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, మేడ్చేల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిలు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ కవిత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 29:** ఢిల్లీ లిక్కర్ కేసులో బెయిల్‌పై విడుదలైన ఎమ్మెల్సీ కవిత గురువారం మధ్యాహ్నం బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును కలిశారు. తన బిడ్డ కవితను చూడగానే తండ్రి కెసిఆర్ భావోద్వానికి లోనయ్యారు. తండ్రి పాదాలకు కవిత నమస్కరించారు. బిడ్డను ఆప్యాయంగా గుండెలకు హత్తుకుని ఆశీర్వదించారు. ఎర్రవెల్లి నివాసానికి కవిత తన భర్త, కుమారుడితో కలిసి వెళ్లారు, కూతురును చాలా రోజుల తర్వాత చూసిన ఆనందం కెసిఆర్ ముఖంలో కనిపించింది. కవిత రాకతో ఎర్రవెల్లిలోని ఫాంహౌస్ కోలాహలంగా మారింది. 10 రోజుల పాటు ఫాంహౌస్‌లోనే కవిత విశ్రాంతి తీసుకోనున్నారు. బెయిల్‌పై కవిత విడుదల కావడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో సంతోషం నెలకొంది. మరోవైపు తనను కలిసేందుకు ఎవరూ ఫామ్‌హౌస్‌కు రావద్దని కవిత పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు విన్నవించారు.

# ఓటు నోటు కేసు పురోగతి విచారణ బదలీ పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 29:** ఓటుకు నోటు కేసు విచారణను బదిలీ చేయాలని మాజీ ముఖ్యమంత్రి జగదీశ్‌రెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌ను దేశ అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. గురువారం ఓటుకు నోటు కేసుపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ కేసులోని నిందితుడు ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నారని, దర్యాప్తు సంస్థ ఏసీబీ చూసే హోం శాఖ కూడా ఆయన వద్దే ఉందని జగదీశ్‌రెడ్డి తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. పిసిసి అధ్యక్షుడిగా మహబూబ్‌నగర్‌లో జరిగిన ర్యాలీలో పలు మార్లు పోలీసులపై బెదిరింపు ధోరణి ప్రదర్శించారని తెలిపారు. సిఎంగా రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చూస్తేనే కేసుపై ప్రభావం ఎలా ఉందో తెలుస్తుందని, ప్రభుత్వం దాఖలు చేసే కౌంటరన ఆఫిడవిట్‌లో కూడా వైఖరి వారిందని జగదీశ్‌రెడ్డి తరఫు న్యాయవాది చెప్పారు. ఈ నేపథ్యంలో వాదనలు విన్న సుప్రీంకోర్టు కేవలం అపోహలతో విచారణ బదిలీ చేస్తే న్యాయవ్యవస్థపై నమ్మకం లేదన్నట్లే అవుతుందని వ్యాఖ్యానించింది. అలాంటప్పుడు స్వతంత్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్‌న ఏర్పాటు చేస్తామని పేర్కొంది. పిటీషన్‌ను డిస్మిస్ చేస్తామని, తమకు న్యాయ వ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని ధర్మాసనం వెల్లడించింది.

# ఎల్‌ఐసిలో జాతీయ క్రీడా దినోత్సవం

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** హకీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎల్‌ఐసీలో ఈ నెల 29 నుండి 31వ తేదీ వరకూ జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటోంది. ఈ మేరకు గురువారం దీనికి సంబంధించి



ఒక ప్రకటనలో ఈ కాలంలో కార్పొరేషన్ యొక్క వివిధ కార్యాలయాలు ఇండోర్, అవుట్‌డోర్ క్రీడలను నిర్వహిస్తాయని తెలిపింది. రోజువారీ ఫిట్‌నెస్ కార్యకలాపాల్లో పాల్గొనేలా ఉద్యోగులను ప్రోత్సమించడానికి ఏ దైనా ఒక రోజులో ఒక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో గురువారం కార్పొరేషన్‌లోని ఉద్యోగులందరూ ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేసినట్లు పేర్కొంది. అలాగే ఈ నెల 31వ తేదీన ముంబైలో ఫిట్ ఇండియా వాకథాన్‌ని నిర్వహిస్తోందని తెలియచేసింది.

# కులగణనచేసి స్థానిక సంస్థల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలుచేయాలి

## అఖిలపక్ష సమావేశంలో ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమేర్పడి 8నెలలు గడుస్తున్నా ఇప్పటికీ కులగణన చేపట్టకపోవడం,



అఖిలపక్ష సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, హనుమంతరావు, మల్లన్న, రమణ, గుజ్జకృష్ణ తదితరులు

తదనుగుణంగా బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలుకు ఒక్క అడుగూ ముందుకు పడకపోవడం బిసి వ్యతిరేక చర్యగానే పరిగణించాల్సి వస్తుందని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆరోపిస్తూ వెంటనే రాష్ట్రంలో కులగణన మొదలుపెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని, త్వరలో అకిలపక్ష సమావేశం నిర్వహించాలని రాజకీయ, బిసి కులసంఘాల అకిలపక్ష సమావేశంలో ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈ నెలతో గడువు ముగుస్తున్న డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు బిసి కమిషన్ ఛైర్మన్ పదవిని ఆయనకున్న అనుభవం, నిపుణత దృష్ట్యా పార్టీలకు అతీతంగా కొనసాగించాలని, ఈ అంశాలపై వెంటనే సమగ్ర నివేదికలను తెప్పించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరుతూ అకిలపక్ష సమావేశం ఏకగ్రీవ అభిప్రాకం వ్యక్తపరిచింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బిసిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టాలని ఆర్.కృష్ణయ్య కోరారు. ఈమేరకు గురువారం లక్డీకాపూల్‌లోని ఒక హోటల్‌లో ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో అకిలపక్ష రాజకీయ బిసి, కులసంఘాల విస్తృతస్థాయి సమావేశం అర్థవంతంగా జరిగి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బిసి కులసంఘాల ప్రతినిధులు పెద్దయెత్తున పాల్గొని గళంవిప్పి కులగణన, బిసిలకు స్థానికసంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు, బిసి కమిషన్‌పై సమావేశం సుదీర్ఘంగా చర్చించింది. కులగణన ఉద్యమానికి జాతీయస్థాయిలో కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీ నిబద్ధత కలిగిన నాయకుడుగా ముందుకు వెళుతుంటే రాష్ట్రంలో మాత్రం పూర్తి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందని కృష్ణయ్య దుయ్యబట్టారు. కులగణనకు ప్రభుత్వం జీఓ26ను విడుదలచేసి అందుకు నిధుల కేటాయింపు, విధులను బిసి కమిషన్‌కు సూచించకపోవడం ప్రభుత్వ నిర్లక్షానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఒకపక్క ప్రజాప్రభుత్వమని చెప్పుకొంటూ మెజార్టీ ప్రజలైన బిసిల డిమాండ్లను పరిష్కరించాలన్న సోయిలేకపోవడం ఏమిటని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని మార్చుకొని తమ డిమాండ్లను పరిష్కరించి ప్రజలు అసహనానికి లోనుకాకుండా సానుకూల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గుజ్జకృష్ణ, వి.హెచ్.హనుమంతరావు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా

సినీ ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'పుష్ప-2' ది రూల్‌కు కౌంట్‌డౌన్‌స్టార్ట్ అయ్యింది. మరో 100 రోజుల్లో అంటే డిసెంబర్ 6న పుష్ప-2 రూల్ బాక్సీఫీస్‌పై దండయాత్ర ప్రారంభం కానుంది. ఇక రికార్డులు లెక్కపెట్టుకోవడమే..'పుష్ప దిరైజ్'లో బార్డర్‌లు దాటిన ఇమేజ్‌తో ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేయని క్రేజ్‌తో దూసుకుపోతున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప-2' లో అద్వితీయమైన నటన కోసం, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ టేకింగ్..మేకింగ్.. కోసం.. అందరూ ఎంతగానో ఎదురు చూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ సంస్థల పతాకంపై ప్రముఖ నిర్మాతలు, నవీన్ ఏర్నేని, వై రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం

# డిసెంబర్ 6న 'పుష్ప-2'



నుంచి వచ్చిన రెండు సాంగ్స్, టీజర్‌కు ఎంతటి అనూహ్యామైన స్పందన వచ్చిందో తెలిసిందే. దేవిశ్రీ ప్రసాద్ అందించిన ట్రెండీ పాటలకు అద్వితీయమైన స్పందన వచ్చింది. ఇక పుష్ప-2 దిరూల్ నుండి రానున్న ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కూడా అంతే క్రేజీతో రాబోతోంది. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో వున్న ఈ చిత్రం, మరోవైపు నిర్మాణానంతరం పనులను కూడా శరవేగంగా జరుపుకుంటోంది. కంటెంట్‌పరంగా కాకుండా టెక్నీకల్‌గా కూడా పుష్ప-2 అత్యున్నత స్థాయిలో వుండబోతుంది. మీరు ఎంత ఎక్స్‌పెక్ట్‌చేసినా అంతకు మించి పుష్ప-2 వుండబోతుందని హింట్ ఇస్తున్నారు మేకర్స్.. ఇక డిసెంబరు 6న అందరూ డబుల్ మార్క్ చేసుకొని రెడీ వుండడి!

# నాగార్జునకు 'కుబేర' టీమ్ జన్మదిన శుభాకాంక్షలు



సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, నేషనల్-అవార్డ్-విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల మోస్ట్-వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ కుబేర. లీడ్ రోల్స్‌తో సహా రష్మిక మందన్న పాత్రని పరిచయం చేసిన పోస్టర్లు, గ్లింప్స్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. నాగార్జున పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో నాగార్జున న్యూలుక్‌లో, స్టైలిష్‌గా ఎదురుగా ఉన్నవారికి ఆప్యాయంగా పలకరిస్తూ కనిపించారు. అతని చిరునవ్వు అప్పియరెన్స్‌కి ఎలిగెన్స్‌ని యాడ్ చేసింది. హై బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో జిమ్ సర్భ్ కీలక పాత్ర పోషిస్తు న్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు నిర్మిస్తున్న కుబేర, తమిళం, తెలుగు, హిందీ భాషల్లో మల్టీలింగ్వువల్ ప్రాజెక్టుగా రూపొందుతోంది. రజనీకాంత్, లోకేశ్ కనగరాజ్ 'కూలీ' నుంచి సైమన్‌గా కింగ్ నాగార్జున రజనీకాంత్ 'జైలర్ బ్లాక్ బస్టర్ తర్వాత ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ కూలీ సినిమా చేస్తున్నారు. ఈ చిత్రంలో కింగ్ నాగార్జున ప్రత్యేక పాత్ర పోషించినట్లు అనౌన్స్ చేశారు. నాగార్జునన్ సైమన్‌గా పరిచయం చేశారు.

# 'లగ్గం' టీజర్ లాంచ్!

సుభిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా లగ్గం. ఈ సినిమాకు రమేష్ చెప్పాల కథ-మాటలు-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం వహిస్తున్నారు. పెళ్లిలో ఉండే విందు, చిందు, కన్నుల విందుగా చూపించబోతున్నారు. ఇది తెలంగాణ నేపథ్యంలో జరిగే తెలుగు సినిమా. రెండు రాష్ట్రాల వాళ్లు ఈ చిత్రం చూసి మాట్లాడుకుంటారు. ఈ చిత్ర టీజర్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్‌తో పాటు హీరో ఆది సాయికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో ఆది సాయికుమార్ మాట్లాడుతూ..."లగ్గం" టీజర్ చాలా బాగుంది, విజువల్స్ అదిరిపోయాయి. డైరెక్టర్ రమేష్ చెప్పాలగారు మంచి టేస్ట్‌తో ఈ సినిమాను తీశారనిపిస్తుంది. నిర్మాత వేణుగారికి, చిత్ర యూనిట్ సభ్యులందరికి బెస్ట్ విషస్. ఈ సినిమాలో నటించిన రాజేంద్రప్రసాద్‌గారితో, రోహిణిగారితో, కృష్ణుడుగారితో నాకు మంచి ట్రావెల్ ఉంది. నాకు బాగా దగ్గరివారందరు ఈ సినిమాలో ఉండడం సంతోషంగా ఉంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు. డైరెక్లర్ రమేష్ చెప్పాల మాట్లాడుతూ...లగ్గం



సినిమా ఇంత అద్భుతంగా రావడానికి కారణమైన అందరికీ ధన్యవాదాలు. ముఖ్యంగా నిర్మాత వేణు గోపాల్ రెడ్డిగారు ఈ సినిమా కథను నమ్మి ఈ సినిమాను నిర్మించారు. కథ, కథనం ఈ సినిమాకు బలం. కుటుంబం మొత్తం కలిసి చూసేలా ఈ సినిమా ఉంటుంది. టీజర్‌కు వస్తోన్న రెస్పాన్స్ చాలా బాగుంది" అన్నారు.

నిర్మాత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ..."మంచి సినిమా చెయ్యాలనే ఆలోచనలో ఉన్నప్పుడు డైరెక్టర్ రమేష్ చెప్పాలగారు తీసిన భీమదేవరపల్లి సినిమా చూసాను. చాలా బాగా నచ్చి వెంటనే రమేష్‌గారితో సినిమా చేయాలని అనుకున్నాను, ఈ క్రమంలో రమేష్‌గారు లగ్గం కథ చెప్పడం జరిగింది. కథ నచ్చి వెంటనే సినిమా స్టార్ట్ చేశా, మంచి స్టోరీ, స్క్రీన్‌ప్లే, ఫీల్ గుడ్ సాంగ్స్ లగ్గం సినిమాలో ఉన్నాయి. ఈ సినిమా మీ అందరికి నచ్చుతుందని భావిస్తున్నాను" అన్నారు.నటి రోహిణి మాట్లాడుతూ... "రాజేంద్రప్రసాద్ గారితో కలిసి నటించడం ఒక ఛాలెంజింగ్‌గా అనిపించింది. లగ్గం సినిమా కోసం డైరెక్టర్ రమేష్ చెప్పాల రాసిన డైలాగ్స్ అద్భుతంగా ఉంటాయి. చాలా సున్నితమైన సంభాషణలు ప్రేక్షకులని ఆలోచింపజేస్తాయి. ఈ సినిమాకు అన్ని చక్కగా కుదిరాయి. సంగీతం, సాహిత్యం, హృదయాన్ని కదిలించే సన్నివేశాలు ఈ సినిమాలో చాలా ఉన్నాయని" అన్నారు.




త్రిగుణ,
మేఘా చౌదరి,
మల్లి యేటూరి,
డా.వై.జగన్‌మోహన్, యూత్‌ఫుల్
రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్

త్రిగుణ, మేఘాచౌదరి లీడ్ రోల్స్‌లో రూపొందుతున్న యూత్‌ఫుల్ రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్ జిగేల్, మల్లి యేలూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని

# 'జిగేల్' ఫస్ట్‌లుక్ విడుదల



డా. వై. జగన్ మోహన్, నాగార్జున అల్లం టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ ఫస్ట్‌లుక్‌ని రిలీజ్ చేశారు. త్రిగుణ కీ సెట్‌ని పట్టుకొని ఇంటెన్స్‌గా చూస్తున్న ఫస్ట్‌లుక్ చాలా క్యూరియాసిటీని పెంచింది. ఈ చిత్రంలో సాయాజీ షిండే, పోసాని, రఘు బాబు, పృథ్వీ ప్రముఖ పాత్రలలో నటిస్తున్నారు. ప్రముఖ టెక్నీషియన్స్ ఈ సినిమాకి పనిచేస్తున్నారు. కోటగిరి వెంకటేశ్వర రావు ఎడిటర్ కాగా ఆనంద్ మంత్ర మ్యూజిక్ అందిస్తున్నారు. వాసు డీవోపీగా పని చేస్తున్నారు.

ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. సెప్టెంబర్‌లో సినిమాని విడుదల చేయబో తున్నట్లు నిర్మాతలు తెలిపారు.

యువ కథానాయకుడు రామ్ కార్తీక్, కశ్వి జంటగా రూపొందుతోన్న చిత్రం 'వీక్షణం'. పద్మనాభ సినీ ఆర్ట్స్ బ్యానర్‌పై మనోజ్ పల్లేటి దర్శకత్వంలో పి.పద్మనాభ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీ నుంచి ఎన్నెన్నో...' అనే లిరికల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ప్రేయసి ప్రేమలో మునిగిన ప్రేమికుడి మనసు ఎలా ఉంటుందనే విషయాన్ని చెప్పేలా ఈ సాంగ్ ఉంది. సమర్థ్ గొల్లపూడి సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ చిత్రంలోని ఈ పాటను రెహ్మాన్ రాయగా... ప్రముఖ సింగర్ సిద్ శ్రీరామ్ ఆలపించారు. యూత్‌కు కనెక్ట్ అయ్యేలా సాంగ్ కలర్‌ఫుల్‌గా ఉంది. ప్రస్తుతం సినిమా చిత్రీకరణను పూర్తి చేసుకుంది. ఫస్ట్ కాపీ కూడా సిద్ధమైంది. సాయిరామ్ ఉదయ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. త్వరలోనే సినిమాకు సంబంధించిన అప్‌డేట్స్‌ను అందిస్తామని మేకర్స్ తెలియజేశారు.

# 'వీక్షణం' నుంచి లిరికల్ సాంగ్ విడుదల



# ప్రతి ఒక్కరికీ 'దీక్ష' సినిమా కనెక్ట్ అవుతుంది

-దర్శక నిర్మాత ప్రతాని రామకృష్ణగౌడ్



ఆర్.కె.ఫిలింస్, స్నిగ్ధ క్రియేషన్స్ బ్యానర్స్‌పై ప్రముఖ దర్శక, నిర్మాత, తెలంగాణ ఫిలిమ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం 'దీక్ష'. పినిశెట్టి అశోక్‌కుమార్, మదాడి కృష్ణారెడ్డి నిర్మాతలు. కిరణ్‌కుమార్, అలేఖ్యరెడ్డి జంటగా నటిస్తున్నారు. తాజాగా జరిగిన కార్యక్రమంలో ఈ చిత్ర ప్రోగ్రెస్‌ను తెలిపారు. దర్శక నిర్మాత ఆర్‌కేగౌడ్. ఈ కార్యక్రమంలో చిత్ర బృందం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్.కె.గౌడ్ మాట్లాడుతూ –మా 'దీక్ష' సినిమా షూటింగ్ పూర్తయింది. గ్రాఫిక్ వర్క్, ఇతర పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. 'దీక్ష' ఉంటే ఏదైనా సాధించగలం అనే పాయింట్‌తో మూవీని తెరకెక్కించాం. ఈ పాయింట్ ప్రతి ఒక్క ప్రేక్షకుడికీ కనెక్ట్ అవుతుంది. ఎందుకంటే మన లైఫ్‌లో కూడా ఏదో ఒకటి సాధించాలంటే తపనతోనే ఉంటాయి. ఈ మూవీలో హీరో కిరణ్ పర్ ఫార్మెన్స్ ఆకట్టుకుంటుంది. భీముడి గెటప్‌లో ఆయన చెప్పిన నాన్ స్టాప్ డైలాగ్ హైలైట్ అవుతుంది. ఆయనకు హీరోగా మంచి పేరు తెచ్చే చిత్రమిది. మంచి మ్యూజిక్, పాటలతో మా మూవీ ఆకట్టుకుంటుంది. మా ప్రొడ్యూసర్ అశోక్‌కుమార్ వెనకుండి మమ్మల్ని నడిపిస్తున్నారు. ఆయకు థాంక్స్ చెబుతున్నా. 'దీక్ష' సినిమా రిలజీ డేట్ అనౌన్స్ చేసిన తర్వాత మహిళా కబడ్డీ సినిమాను లాంఛ్ చేస్తాం. త్వరలో జరగనున్న తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఎన్నికల్లో సభ్యులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతున్నా అన్నారు.

హీరో కిరణ్‌మాట్లాడుతూ, 'దీక్ష' మూవీలో హీరోగా నటించే అవకాశం ఇచ్చిన ఆర్కే గౌడ్ అన్నకు థ్యాంక్స్‌చెబుతున్నా. ఈ సినిమానే కాదు. ఆయన నెక్ట్, మూవీ మహిళా కబడ్డీలోనూ నాకు నటించే అవకాశం ఇచ్చారు. ఈ సినిమాను అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఆర్కేగౌడ్ అన్న రూపొందించారు. 'దీక్ష' చిత్రంతో హీరోగా నాకు మంచి పేరొస్తుందని ఆశిస్తున్నాను. నాతోపాటు మా టీమ్ అందరికీ ఈ సినిమా గుర్తింపు తీసుకొస్తుందని అన్నారు.నటి అనూష మాట్లాడుతూ, 'దీక్ష' సినిమాలో హీరో, హీరోయిన్ కాంబినేషన్‌లో నా క్యారెక్టర్ ఉంటుంది. ఇలాంటి మంచి క్యారెక్టర్‌లో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్, ప్రొడ్యూసర్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్‌కి థాంక్స్ చెబుతున్నా. ఈ సినిమాతో నాకు నటిగా గుర్తింపు దక్కుతుందని ఆశిస్తున్నా. త్వరలో రిలీజ్ అవతున్న 'దీక్ష' సినిమాను చూసి ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు.నటి తులసి మాట్లాడుతూ, ఈ సినిమాలో హీరో కిరణ్, హీరోయిన్ అలేఖ్యరెడ్డితో పాటు మరో లీడ్ రోల్‌లో నేను నటించాను. ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన ఆర్కేగౌడ్‌కి థ్యాంక్స్. నటిగా నాకు గుర్తింపు తెచ్చే చిత్రమవుతుంది. 'దీక్ష' సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు.నటి ఆక్సా ఖాన్ మాట్లాడుతూ, 'దీక్ష' సినిమాలో మంచి క్యారెక్టర్ చేశాను. ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన ఆర్కే గౌడ్‌కి థాంక్స్. ఈ చిత్రంతో 18 భాషల్లో వస్తున్న మహిళా కబడ్డీ మూవీలో ఆర్కే గౌడ్ ఇచ్చినందుకు సంతోషంగా ఉందని అన్నారు.

# '35' చిన్న కథ కాదు' నుంచి సాంగ్ రిలీజ్



నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేశ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూఏజ్ క్లీన్ ఎంటర్ టైనర్ .'35- చిన్న కథ కాదు. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది.తాజాగా మేకర్స్ నీలి మేఘములలో సాంగ్ రిలీజ్ చేశారు. లీడ్ ఫెయిర్ జర్నీని బ్యూటిఫుల్ ప్రజెంట్ చేసిన ఈ పాటని వివేక్ సాగర్ లవ్లీగా కంపోజ్ చేశారు. భరద్వాజ్ గాలి రాసిన లిరిక్స్ మనసుని హత్తుకునేలా వున్నాయి. సింగర్ పృథ్వీ హరీష్ సోల్ ఫుల్‌గా పాడిన ఈ పాట చాలా ప్లజెంట్‌గా వుంది. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా క్లీన్ ఎంటర్‌టైనర్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ సినిమా రెడీ అవుతోంది. ఈ చిత్రానికి నికేత్‌బొమ్మి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. విజువల్ అప్పీల్‌ని యాడ్ చేస్తూ ప్రొడక్షన్ డిజైన్‌ను లతా నాయుడు నిర్వహిస్తున్నారు. టిసి ప్రసన్న ఎడిటర్.'35' చిన్న కథ కాదు' సెప్టెంబర్ 6న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది.

ప్రముఖ దర్శకుడు వి సముద్ర స్వీయ నిర్మాణంలో దర్శకత్వం వహిస్తున్న మూవీ 'కుంభ' వి సముద్ర ఫిలిం బ్యానర్‌పై తెరకెక్కే ఈ చిత్రం ప్రారంభోత్సవం హైదారాబాద్ ఫిలింనగర్, దైవ సన్నిధానంలో ఘనంగా జరిగింది. హీరో విజయ్ రామ్‌పై ముహుర్తపు షాట్‌కు డీఎస్ రావు క్లాప్ కొట్టగా, సముద్ర సతీమణి విజయలక్ష్మి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తొలి సన్నివేశానికి చంద్రమహేష్, దేవి ప్రసాద్ గౌరవ దర్శకత్వం వహించారు. శ్రావణ మాసం సందర్భంగా జరుపుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా ఈ చిత్ర దర్శక నిర్మాత వి సముద్ర మాట్లాడుతూ.. 'బలమైన కథలను నమ్ముకుని కొత్తవాళ్లతో 5 సినిమాలు చేస్తున్నాను. అందులో 'కుంభ' చిత్రం ఒకటి. నా సినిమాలకు పనిచేసిన టీమ్‌తోనే 'కుంభ' ప్రాజెక్టు చేస్తున్నాను. ఆరు భారతీయ భాషల్లో ఈ పాన్ ఇండియా సినిమా చేస్తున్నాను. 'కుంభ' సినిమాతో పాటు 'వరదరాజు గోవింద', 'రామ జన్మభూమి, 'ఇండియా సీఈఓ', 'ప్రొడక్షన్ నెం.5' వంటి సినిమాలు కూడా ఆరు భారతీయ భాషల్లో పాన్ ఇండియా సినిమాలుగా చేయబోతున్నాను. వి సముద్ర ఫిలిం బ్యానర్‌పై తెరకెక్కే ఈ ప్రాజెక్ట్‌లను ప్రకటించిడం ఆనందంగా వుంది. మా కొత్త సినిమాలకుప మీ ఆశీర్వాదాలు ఉండాలి. అని అన్నారు.మ్యూజికల్ డైరెక్టర్ వరంగల్ శ్రీను మాట్లాడుతూ.. వి సముద్ర చేసిన అన్ని హిట్ టైటిల్సే. ఆయన ప్రతి సినిమా.. ప్రతి ఉరిలో చెప్పుకుంటారు. ఆయన సినిమాలోని పాటలు సందర్భోచితంగా ఉంటాయి. సముద్ర సినిమాకు పని చేయడం నా అదృష్టం జీవితమంతా ఈ అవకాశాన్ని గుర్తు చేసుకుంటాను. అని అన్నారు. ప్రముఖ దర్శకులు సముద్ర తనకు అవకాశం ఇవ్వడం గర్వంగా ఉందని హీరో విజయ్‌రామ్ అన్నారు. అధ్యాత్మిక వేత్త రాజు చిత్రయూనిట్ దేవదేవతల ఆశ్వీర్వచనాలు అందజేశారు. 'సముద్ర గొప్పడైరెక్టర్. ఆయన సినిమాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి. ఈ సినిమా కూడా సూపర్ హిట్ కొడుతుంది అని కన్నా దేవరాజ్ భరోసా వ్యక్తం చేశారు. మా పిల్లల సినిమా స్క్రిప్ట్ పూజ పాన్ ఇండియా సినిమా తెరకెక్కు తున్న మా పిల్లల సినిమా అందరూ ఆశ్వీరదించాలని కోరు కుంటున్నానని సముద్ర తెలిపారు. హీరో విజయ రామ్ మాట్లా డుతూ గతంలో థియేటర్ ఆర్టులో అనుభవం ఉన్న నాకు ఈ సినిమాలో కథనాయకుడిగా అవకాశం ఇచ్చిన డైనమిక్ డైరెక్టర్ సముద్రకు నా ప్రత్యేక కృతజ్ఞతలు అంతే కాకుండా ప్రేక్షక దేవుళ్లు నన్ను ఇంటిలో మనిషిలా ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అన్నారు.

# 'కుంభ' చిత్ర్రం ప్రారంభం



# అల్పాహారం తినండి !



**సమయం లేదు, ఆకలి అనిపించలేదు, ఒక్కపూట తినకపోతే కెలోరీలు తగ్గుతాయి.. అల్పాహారం మానేయ డానికి ఎన్నెన్ని కారణాలు చెబుతాం! కానీ శరీరాన్ని కష్టపెడుతున్నామని తెలుసా? పైగా కోరి మరీ బరువు పెంచు ఉన్నట్లే !**

రాత్రంతా నిద్రలో విశ్రాంతి తీసుకున్నాం అనుకుంటాం కానీ.. శరీరం మాత్రం తనని తాను రిపేర్ చేసుకుంటూ ఉంటుంది. అందుకే అదీ, మెదడు తిరిగి చురుగ్గా మారాలంటే ఉదయాన్నే సరైన పోషకాహారం అందించడం తప్పనిసరి. ఉదయాన్నే బద్ధకం వదులుతుంది. చురుగ్గా పనిచేయొచ్చని టీ, కాఫీలను ఆశ్రయిస్తుంటాం కదా? ఈసారి నుంచి వేడినీటిలో నిమ్మరసాన్నో, తేనెనో కలిపి తాగండి. కావాలంటే అల్పాహారమో పండో తిన్నాక టీ, కాఫీల జోలికి వెళ్లండి. పనుల మధ్యలో తినే వీలు లేదనిపిస్తే పండ్లు, నట్స్, గుడ్డు వంటివి తిన్నా మంచిదే! ఒక పూట తినకపోతే బరువు తగ్గుతామని చాలామంది భావిస్తారట. అది బ్రేక్‌ఫాస్ట్‌కి వర్తించదు. పైగా మనసు చిరుతిళ్ల చక్కెరలు ఎక్కువగా ఉండే జంక్‌ఫుడ్‌పైకి మళ్లు తుంది. అంతేకాదు, మనసు నిండక మామూలు దానికంటే ఎక్కువగా తినేస్తామట. అదికాస్తా బరువు పెరగడానికి కారణం అవుతుంది. త్వరగా అయిపోతుందని బ్రెడ్, జామ్, స్వీట్‌నర్స్ ఎక్కువగా ఉండే ఓట్స్, సెరెల్స్ తిన్నా హానే! త్వరగా తినేయొచ్చు అని తీసుకునే హెల్దీ, బ్రేక్‌ఫాస్ట్ బార్‌లూ అంత మంచివి కావట. వాటిల్లోనూ అధికమోతాదులో చక్కెరలు ఉంటాయి. కాబట్టి వాటికీ దూరంగా ఉండాలి. కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ అన్నీ ఉన్నదాన్నే ఉదయం తీసుకోవాలి. సంప్రదాయ ఇడ్లీ, దోశ వంటివి తినండి. అయితే వాటికి కారుగూరలు చేర్చుకోండి, ఒక పండు, నట్స్, బ్రౌన్‌బ్రెడ్, గుడ్డు, కృత్రిమ చక్కెరలు లేని ఓట్స్, మిల్లెట్స్ వంటి వాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. అంటే తినకపోయినా, ఏదో ఒకటిలే అని కడుపులో వేసుకున్నా మనకి మనం చేటు చేసుకున్నట్టే, కాబట్టి, ఆరోగ్యాన్ని పెంచుకునేలా తినండి. రోజంతా ఉత్సాహంగా ఉండండి. సమయం సరిపోవట్లేదు అనిపిస్తే ముందురోజే కాస్త పండ్లు కూరగాయలు వగైరా సిద్ధం చేసుకుంటే సరి ఏమంటారు?

# సమాజంలో అసమానతల్ని తొలగిస్తూ..

**రాజకీయాలంటేనే ప్రజలతో మమేకమవడం. క్షేత్ర స్థాయిలోకివెళ్లినప్పుడే ప్రజలు కష్టాలు, అవసరాలు తెలుస్తాయి. ఓ దేశాధినేతగా అప్పుడే వాటికి పరిష్కారం చూపగలం.. థాయ్‌ల్యాండ్ కొత్త ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా అనుసరించే సిద్ధాంతమిదే! 37 ఏళ్లకే ప్రధాని పీఠాన్ని అధిష్టించిన ఆమె.. ఆ దేశ చరిత్రలోనే అతి పిన్న ప్రధానిగా, రెండో మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించింది. రెండేళ్ల క్రితం రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆమె.. గతేడాది థాయ్‌ల్యాండ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నిండు గర్భంతోనే ఎన్నికల ప్రచారకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇప్పుడు ప్రధానిగా దేశంలో సానుకూల మార్పులు తీసుకురావడమే తన లక్ష్యమంటోన్న ఈ బ్యూటిఫుల్ పిఎం గురించి తెలుసుకుందాం..**



**ఎనిమిదేళ్లకే డిసైడయ్యా!....** షినవత్రా బ్యాంకాక్‌లో పుట్టిపెరిగింది. పొలిటికల్ సైన్స్ సోషియాలజీ, ఆంత్రోపాలజీ విభాగాల్లో డిగ్రీ పూర్తిచేసిన ఆమె. ఇంగ్లండ్‌లోని 'సర్రే యూనివర్సిటీ' ఉంచి ఇంటర్నేషనల్ హోటల్ మేనేజ్‌మెంట్‌లో ఎమ్మెస్సీ డిగ్రీ చదివింది. ఆమెది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. ఆమె తండ్రి తక్సిన్ షినవత్రా 2007లో 'ఫ్యూ థాయ్ పార్టీ'ని స్థాపించారు. అప్పుడు షినవత్రా వయసు ఎనిమిదేళ్లు. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తన తండ్రిని చూసి ప్రేరణ పొందిందామె. నా ఎనిమిదేళ్ల వయసులో మా నాన్న రాజకీయాల్లోకొచ్చారు. ఆయన్ని చూశాక నేనూ ఇదే రంగంలోకి రావాలనుకున్నా. అలా ఆ క్షణం నుంచే నాకు రాజకీయాలతో విడదీయలేని అనుబంధం ఏర్పడింది. అంటూ ఓ సందర్భంలో పంచుకుంది షనవత్రా. తక్సిన్ 2001-2006 వరకు థాయ్‌ల్యాండ్ ప్రధానిగా పనిచేశారు. అంతేకాదు.. షనవత్రా మేనత్త యింగ్లక్ షినవత్రా కూడా రాజకీయ నాయకురాలే! 2011-2014 వరకు ప్రధానిగా కొనసాగిన ఆమె. ఆ దేశ తొలి మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించారు. ఇలా బలమైనకుటుంబ రాజకీయ నేపథ్యమే షినవత్రాను పిన్న వయసులోనే పాలిటిక్స్‌లో చేరేలా ప్రోత్సహించింది.

**నిండు గర్భంతోనే....** చదువు పూర్తైనప్పట్నుంచి థాయ్‌ల్యాండ్ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తోన్న షినవత్రా.. ఎన్నికల సమయంలో తన తండ్రి పార్టీకి పూర్తి మద్దతు తెలిపేది. తన తండ్రి తరఫున ప్రచార కార్యక్రమాలూ నిర్వహించిందామె. అంతేకాదు. గతేడాది సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పుడు షినవత్రా నిండు గర్భిణి. అయినా.. ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంది. ఇక ఎన్నికలకు రెండు వారాల సమయం ఉండగానే కొడుక్కి జన్మనిచ్చిన ఆమె. చంటి బిడ్డను ఇంట్లో వదిలి జాలింతగానే ఎన్నికల ప్రచారంలో పాలుపంచుకుంది. అలా అప్పుడు ఆమె పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగింది. 2022లో 'ఫ్యూ థాయ్ పార్టీ' అధ్యక్షురాలిగా నియమితురాలైన షినవత్రా. తాజాగా ఆ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం 37 ఏళ్లున్న ఆమె. ఆ దేశ అతి పిన్న ప్రధానిగా, రెండో మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించారు. ఇటీవలే ఆ దేశంలో నెలకొన్న రాజకీయ సంక్షోభానికి తెర దించుతూ అక్కడి పార్లమెంట్‌లోని దిగువ సభ షినవత్రాకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ప్రముఖ వ్యాపారవేత్త అయిన పిటాకా సుక్సావత్‌ను వివాహమాడిన సినవత్రా ప్రస్తుతం ఇద్దరు పిల్లల తల్లి.

**17 ఏళ్లకే పార్ట్‌టైమ్ జాబ్..** రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నప్పటికీ మంత్రిగా పనిచేయకుండా నేరుగా ప్రధాని పదవికి ఎంపికవడమనేది అరుదు. తాజాగా ప్రధాని పగ్గాలందుకొని అలాంటి అరుదైన ఘనతే సాధించారు. షినవత్రా. రెండేళ్ల తన రాజకీయ ప్రయాణంలో ఆమె ఎప్పుడూ ఎమ్మెల్యేగా, ఎంపిగా పనిచేయలేదు. అయినా నేరుగా ప్రధాని పదవిని అధిరోహించారంటే ప్రజల్లో ఆమెకున్న మద్దతు, ఆమె చూపిన సేవా గుణమే కారణమని చెప్పవచ్చు. ఉన్నత విద్యావంతురాలైన ఆమె. దేశంలో ఉన్న అవినీతిని అతమొందించాలని, ఆర్థిక అవకాశాల్ని మెరుగుపరచాలని, సమాజంలోని అసమానతల్ని తొలగించాలని కంకణం కట్టుకున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లోనూ ఇవే అంశాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లారామె. అంతేకా.. క్షేత్రస్థాయిలోకి వెళ్లినప్పుడే ప్రజల కష్టాలు, సమస్యలు, అవసరాలు తెలుస్తాయని చెప్పే షినవత్రా. తన 17 ఏళ్ల వయసులో ఓ ఫుడ్ రెస్టరెంట్లో పార్ట్-టైమ్ ఉద్యోగం కూడా చేశారు. దీనికి తోడు అక్కడి నిరుద్యోగ యువత పడే కష్టాల గురించి పదే పదే ఆమె తండ్రి కథలుగా చెప్పేవారు. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో నిరుద్యోగ సమస్యనూ అంతమొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా రామె. ఇలా ఇవన్నీ ఆమెను నేడు ప్రధాని పీఠంపై కూర్చోబెట్టాయి.



# డైనింగ్ టేబుల్‌పై అందంగా..

**వంటంతా ఎంతో శ్రద్ధగా, రుచికరంగా వండుకుంటాం. మరి ఆ వంటకాలన్నింటినీ చూడచక్కగా సర్దుకుంటేనే కదా మనసుకీ తృప్తి. అందుకే ఇప్పుడు డైనింగ్ టేబుల్ కోసమే ప్రత్యేకించి రకరకాల వస్తువులు మార్కెట్లోకి వచ్చేశాయి. వాటిలోకొన్నే ఈ టేబుల్‌వేర్ స్పూన్ హోల్డర్లూ, స్టాండింగ్ గరిటెలూ, రైస్ కుకర్లు.. వంటివి. సాధారణంగా మనం వండడానికి ఉపయోగించిన కుకర్లను అట్టే టేబుల్ మీద ఉంచలేం. మళ్లీ వండిన ఆహార పదార్థాలను వేరే**





గిన్నెలోకి తీసుకున్న పెట్టుకోవడం అదనపు పని. అలాకాకుండా ఈ కుకర్లయితే నేరుగా టేబుల్‌మీద పెట్టేసుకోవచ్చు. అలానే వడ్డించుకున్న గరిటెలనూ పెట్టుకునేందు వీలుగా స్పూన్ హోలనదర్లూ, స్టాండింగ్ గరిటెలూ అందుబాటులో ఉన్నాయి. స్టెయిన్‌లెస్ స్టీల్, నాన్‌స్టిక్, గోల్డ్ కోటింగ్.. లాంటి అనేక రకాల మెటీరియళ్లతో తయారుచేసిన ఇవి, విభినన రూపాల్లో లభిస్తున్నాయి. వీటివల్ల మనం తినేటప్పుడు టేబుల్ మీద ఉన్న వస్తువులన్నీ క్రమపద్ధతిలో ఉండడమే కాకుండా, చూడ్డానికీ అందంగా, ఆకర్షణీయంగా అనిపిస్తాయి. అంతేకాదు, వీటిని మీ బంధువులూ, స్నేహితుల గృహప్రవేశం, పుట్టినరోజు, పండుగల వంటి ప్రత్యేక సందర్భాల్లో కానుక గానూ ఇవ్వొచ్చు. మీకూ నచ్చాయా మరి!



# గోరుమిటీలు..



**కావాల్సినవి :** మైదా-కప్పు, ఉప్మా రవ్వ-పావు కప్పు, ఉప్పు-చిటికెడు, నెయ్యి-రెండు పెద్ద చెంచాలు, పంచదార-కప్పు, ఇలాచీ-అర చెంచా, నూనె-సరిపడా.

**తయారీ :** గిన్నెలో మైదా, ఉప్పు, రవ్వ, కరిగించిన నెయ్యి వేసి ఉండలు లేకుండా కలపాలి. దీంట్లో కొన్ని నీళ్లు పోసి చపాతీ పిండిలా కలపాలి. ఈ పిండి ముద్దను బొటనవేలి గోరుతో నొక్కుతూ చిన్న చిన్నగా చేసుకోవాలి. ఆ తర్వాత నూనెలో బంగారు రంగు వచ్చేవరకు వేయించి పక్కన పెట్టుకోవాలి. బాండీలో చక్కెర, యాలకుల పొడి వేసి తగినన్ని నీళ్లు పోసి పొయ్యి మీద పెట్టి తీగపాకం వచ్చేవరకు కలుపుతూ ఉండాలి. ఈ పాకంలో వేయించిన గోరుమిటీలను వేసి కాసేపు నానబెట్టాలి.

# మీ అంచనాలకు తగ్గట్టు లేరా?

**ఆలుమగల మధ్య అనుబంధానికి ప్రత్యేకమైన నిబంధనలేమీ ఉండవు. ఒకరినొకరు అర్థం చేసుకుంటూ, పొరబాట్లు సరిదిద్దు కుంటూ,** ఒకరికొకరు చేయూత నిచ్చుకుంటూ సాగాలి. అప్పుడే ఆ బంధం కలకాలం నిలుస్తుంది. మీరే నేర్పించండి.. మీరు చిన్నప్పటి నుంచి తక్కువ ఖర్చు, పొదుపు చేసే కుటుంబం నుంచి వచ్చి ఉండొచ్చు. ఎదుటివాళ్లలో నిర్లక్ష్యం, దుబారా కనిపించొచ్చు. మీరు పెరిగిన వాతావరణంలోని పద్ధతులు ఒకలా ఉండొచ్చు. మీ భాగస్వామి ఆ పనుల్ని మరోలా చేయొచ్చు. అలాగని మీరే కరెక్టనీ, వారిని ఎత్తిచూపడమే పనిగా పెట్టుకుంటున్నారా? ఇలా చేస్తే అవతలివారు మారడం సంగతి అలా ఉంచితే, మీ వల్ల వారు బాధపడే ప్రమాదం ఉంది. మీకు నచ్చినట్లు చేయాలంటే నెమ్మదిగా చెప్పి అలవాటు చేయించడమే సరైన పని. అలానే ప్రతి పనిలోనూ భాగ స్వామ్యం చేయడం వల్ల ఈ సమస్యను అధిగమించొచ్చు.



**మనసు విప్పి మాట్లాడండి...** కాపురంలో కలతలు సహజమే. అలాగని రోజూ గొడవపడు తుంటే ఎవరూ సంతోషంగా ఉండలేరు. కలతలకు కారణం దాపరికాలు, నిజాయతీ లేకపోవడం, అబద్ధాలు..వంటివే కాదు.. సరైన సమయం ఇవ్వకపోవడం అని కూడా గుర్తించండి. అది మరిన్ని సమస్యలకు దారితీసి మీ బంధాన్ని చీల్చేయొచ్చు. దీన్ని పొగొట్టు కోవాలంటే భాగ స్వామితో మనసువిప్పి మాట్లాడ డమే పరిష్కారం. అప్పటికీ అది సాధ్యం కాకపోతే నిపుణుల సాయం తీసుకోండి. కలిసి కౌన్సెలింగ్‌కి వెళ్లండి. మీ భాగస్వామిపై ప్రేమను వ్యక్తం చేసే తీరు ఒకలా ఉండొచ్చు. అవతలివారు మీపై చూపించే అప్యాయత మరోలా ఉండొచ్చు. కానీ అది తమ అంచనాలకు తగ్గట్లు లేనప్పుడు తీవ్రంగా కుంగిపోతారు. తమ ఉద్వేగాలతో ఎదుటివాళ్ల కాళ్లకు బంధం వేయాలనుకుంటారు. ఇది క్రమంగా మీ మధ్య అనుబంధానికి పెనుప్రమాదంగా మారొచ్చు. అలాంటప్పుడు కలిసి కూర్చుని మాట్లాడుకోండి. మా ఆలోచనల్ని స్పష్టంగా చెప్పగలిగితే సమస్య సద్దుమణిగిపోతుంది.

# ఈ పొరపాట్లు వద్దు !



**ప్రస్తుతం మేకప్ ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగమై పోయింది. అయితే ఈ విషయంలో కొంతమంది కొన్ని షార్ట్‌కట్స్ ఫాలో అయిపోతూ ఉంటారు. మరి, ఇవి మంచివో, కావో తెలుసుకుందాం..**

**మేకప్‌పై మేకప్ వద్దు...** ఆఫీస్ పూర్తవగానే మీరు ఒక ఫంక్షన్ వెళ్లాల్సి ఉంది. ఇంటికొచ్చి తయారై వెళ్లే సమయంలో దేశ. నేరుగా ఆఫీస్ నుంచి ఫంక్షన్‌కు వెళ్లాల్సి వస్తే ఏం చేస్తారు? ఉందయం వేసుకున్న మేకప్‌పై నుంచే తిరిగి టచప్ ఇస్తుంటారు చాలామంది కానీ అదే వద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే మేకప్ పైన వేసే మేకప్ సరిగా సెట్ అవ్వదు. పైగా ఎబ్బెట్టుగా కనిపిస్తుంది. చర్మం బాగా ఎండి పోయినట్లు నిర్జీవంగా మారిపోవడమే కాకుండా మొటిమలు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు.

**సన్‌స్క్రీన్ తప్పనిసరి.....** చాలామంది మేకప్ మేసుకున్నాం కదా.. ఇంక సన్‌స్క్రీన్ అవసరం ఉండదులే అనుకుంటారు. కానీ అది పొరపాటు. మిగతా సమయాల్లో ఎలా ఉన్నా మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లాల్సి వస్తే తప్పకుండా సన్‌స్క్రీన్ రాసుకోవాలి. ఎందుకంటే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షించగలిగేది సన్‌స్క్రీన్ మాత్రమే. సన్‌స్క్రీన్ రాసుకున్న తర్వాత దాని మీద మామూలుగా మేకప్ వేసుకున్నా సెట్ అవుతుంది.



**బ్రష్‌లు శుభ్రం చేస్తున్నారా .. ?** మీరు ఉపయోగించే మేకప్ బ్రష్‌లను శుభ్రం చేసి ఎన్ని రోజులైంది? ఇలా అడుగుతున్నారేంటని అనుకుంటున్నారా. ఎందుకంటే.. తరచూ శుభ్రం చేయని బ్రష్‌లపై బ్యాక్టీరియా చేరుతుంది. వాటిని తిరిగి ఉపయోగిస్తే లేనిపోని చర్మ సమస్యలు కొనితెచ్చుకున్నట్లే! అందుకే మేకప్‌కు ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం తప్పనిసరి.

**డ్రయర్‌తో తల ఆరబెడుతున్నారా? ....** పొద్దున్నే లేచి, తలస్నానం చేసే సరికే ఆఫీసు టైం దగ్గరపడుతుంది. ఇక తల ఆరబెట్టుకునే టైం ఎక్కడుంటుంది? అందుకే గబగబా హెయిర్ డ్రయర్‌తో ఆరబెట్టేసి స్ట్రెయిట్‌నర్‌తో స్ట్రెయిట్ చేసేసి, నచ్చిన హెయిర్ స్టైల్ వేసేసుకుంటారు చాలామంది. కానీ దానివల్ల జుట్టు ఆరోగ్యానికి నష్టం వాటిల్లుతుంది. హెయిర్ డ్రయర్స్, స్ట్రెయిట్‌నర్స్, కర్లర్స్.. ఇవన్నీ ఎక్కువ వేడిని విడుదల చేస్తాయి. ఫలితంగా జుట్టులో ఉండే సహజ నూనెలు ఆవిరై పోతాయి. కాసేపటికే జుట్టు గరుకుగా, నిర్జీవంగా తయారవుతుంది. కాబట్టి తలస్నానం చేసిన తర్వాత జుట్టుని సహజంగా ఆరనిస్తేనే అన్ని విధాలా మంచిది. అలాగే తడిగా ఉన్న జుట్టును కూడా దువ్వకూడదు. ఆరకుండా జడ వేసుకోకూడదు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే జుట్టు ఎక్కువగా రాలిపోతుందని గుర్తుంచుకోండి.



**నిద్రపోయే ముందు...** పార్టీకో, ఫంక్షన్‌కో వెళ్లొచ్చి బాగా అలసిపోయారు. ఇక, ఏ పనీ చేసే ఓపికలేక అలాగే వెళ్లి మంచం ఎక్కేస్తారు. ఇలా చేస్తే మీ చర్మానికి మీరే హాని తలపెట్టినట్లవుతుంది. ఎందుకంటే ముందు మీ ముఖానికి ఉన్న మేకప్‌ను పూర్తిగా తొలగించుకోవాలి. లేదంటే మేకప్ అవశేషాలతో చర్మ రంధ్రాలు మూసుకుపోయి మృతకణాలు, మొటిమల సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు.

**గడుపు తేదీ గమనిస్తున్నారా? ...** మేకప్ సామగ్రి కొన్ని తర్వాత అవి ఎన్ని రోజులు ఇంట్లో అలానే ఉన్నా వాటినఇ ఉపయోగిస్తూనే ఉంటాం. కానీ, వీటి గడువు తేదీ కూడా ఎప్పటికప్పుడు గబనించాలంటున్నారు నిపుణులు.

# పద్మమే ఎందుకు?

**పూలు లేకుండా ఏ పూజా పూర్తి కాదు.** అందులోనూ శ్రావణ శుక్రవారంనాడు ఎంతో భక్తితో చేసుకునే పూజలో చామంతులూ మందారాలూ గులాబీలూ..ఇలా ఎన్నో రకాలు ఉంటాయి. వాటిల్లో తామరలూ తప్పనిసరిగా కనిపిస్తాయి. బంతిపూల దండలూ, మామిడాకుల తోరణాలూ, బ్యాక్‌డ్రప్ అలంకరణలూ.. ఇలా ఎన్ని ఉన్నా అరవిరిసిన పద్మాలు ఉంటేనే ఆ వరలక్ష్మీదేవి శోభాయమానంగా కనిపిస్తుంది. సిరులు కురిపించే ఆ శ్రీమహాలక్ష్మి పుట్టింది ఈ తామరపువ్వులోనే, అందుకే ఆమెకు ఈ పూలంటే ఎంతో ఇష్టమట. అంతేకాదు, ఈ పుష్పాలను సంతాన సామర్థ్యానికీ, అందులేని సంపదకీ ప్రతిబింబగానూ భావిస్తారు. ముఖ్యంగా తామరపువ్వు.. ఆధ్యాత్మికతను ప్రబోధిస్తుంది. అంతర్గత శక్తి, ప్రశాంతత, స్వచ్ఛతలని సూచిస్తుంది. బురదలో పుట్టినా అందమైన పద్మంగా వికసించి..తన చుట్టూ ఉన్న భౌతిక ప్రపంచంమీద విజయాన్నిసాధిస్తుంది. దీని ద్వారా భవబంధాలకు అతీతంగా అసలైన ఆనందానికి మూలమైన జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. అన్న విషయాన్ని చెప్పకనే చెబుతోంది. ఆ కారణంతోనే ఈ పవిత్రపుష్పాలతో ఆ మహాలక్ష్మిని కొలుస్తారు.



ఆధ్యాత్మికం

# జ్ఞాపకశక్తి పెరగాలంటే..



**ఒకప్పుడు పెద్దవాళ్లు మాత్రమే మతిమరపుతో బాధపడేవారు. ఇప్పుడలా కాదు. అందరికీ జ్ఞాపకశక్తి తగ్గిపోతోంది. దీనికి ఒత్తిడీ, ఆందోళనే ముఖ్య కారణం.** యోగా, వ్యాయామాలతో చాలావరకూ ఒత్తిడి తగ్గుతుంది. మెదడు ఉత్సాహంగా పనిచేయాలంటే.. జీవనశైలి కూడా సరిగ్గా ఉండాలి. రాత్రి పదింటిలోపు పడుకుని ఉదయం ఐదింటికల్లా నిద్ర లేవాలి. దాంతో పాటు ఈ ఆహార పదార్థాలనూ క్రమం తప్పకుండా తింటుండాలి.

✦ ఆకలి తీరితే చాలనుకుని అన్నంలో పచ్చడో, రసమో కలిపి తినడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. ప్రొటీన్లు ఉన్న పప్పుధాన్యాలు తినాలి. మంచి పోషకాహారం అందితే మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ✦. ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉన్న బాదం, పిస్తా, వాల్‌నట్స్, జీడిపప్పు లాంటివి తినడం వల్లమెదడులో కణాలు పాడుకావు. దాని పనితీరూ మెరుగవుతుంది. ✦. బ్రొకోలీలో మెదడుకు చాలా అవసరమైన కె-విటమిన్ విస్తారంగా ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తి తగ్గకుండా కాపాడుతుంది. ✦. నేరేడు, స్ట్రాబెర్రీస్, రేగుపండ్లు, ఉల్లి, వెల్లుల్లి, అవొకాడోల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి మెదడు పనితీరు బాగుండేలా చేస్తాయి. అప్పుడప్పుడూ డార్క్ చాక్లెట్ తిన్నా మెదడు పనితీరులో సమస్య రాదు. ✦ చివరగా మరో విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఏదో తప్పదన్నట్టుగా కాకుండా. ఆస్వాదిస్తూ తినడం వల్ల ఆహారం చక్కగా వంటబడుతుంది.

## ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్ టోర్నీలో..
## తొలి రౌండ్‌లోనే భారత్ షట్లర్ల ఓటమి

**ఢిల్లీ:** కొరియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భాతర్ షట్లర్ల పోరాటం ముగిసింది. బరిలోకి దిగిన యువ షట్లర్లు అస్మిత చాలిహా, మాళవిక, ఆకర్షి కశ్యప్ తొలి రౌండ్‌లోనే పరాజయం పాలయ్యారు. సియోల్‌లో జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో ప్రపంచ 53వ ర్యాంకర్ భారత్‌కు చెందిన అష్మిత 8-21, 23-21తో 17 ర్యాంకర్ థాయ్‌లాండ్‌కు చెందిన పోన్‌పానీ చొచువాంగ్ చేతిలో ఓటమి చవిచూసింది. మరో మ్యాచ్‌లో ప్రపంచ 41వ ర్యాంకర్ భారత్ షట్లర్ మాళవిక 21-18, 15-21, 17-21తో ప్రపంచ 18వ ర్యాంకర్ డెన్మార్క్‌కు చెందిన లిన్ హోజ్‌మార్క్ చేతిలో పరాజయం చెందింది. ఇక మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్ ద్వయం అయుశ్ రాజ్ గుప్తా-శ్రుతి 7-21, 12-21తో కొరియాకు చెందిన కోసంగ్ హ్యన్-ఇయోమ్ హ్యువోన్ జోడీ చేతిలో ఓడింది.

## టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకిగ్స్ టాప్ 10లో..
## భారత్ నుండి 3 స్టార్ ప్లేయర్స్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టెస్టు బ్యాటింగ్ ర్యాకింగ్స్ విడుదలయ్యాయి. టాప్-10లో భారత్ నుండి ముగ్గురు స్టార్ ఆటగాళ్లకు స్థానం దక్కింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ గతంలో ఉన్న దాని కంటే ఒక స్థానం తగ్గి 751 రేటింగ్ పాయింట్లతో 6వ ర్యాంక్‌కు పడిపోయాడు. ఇక యశస్వి జైస్వాల్ గతం కంటే ఒక స్థానం మెరుగుపరచుకుని 740 రేటింగ్ పాయింట్లతో 7వ ర్యాంక్‌లోకి ఎగబాకాడు. కాగా విరాట్ కోహ్లీ రెండు స్థానాలు పురోగతి సాధించి 737 రేటింగ్ పాయింట్లతో తన టాప్ ర్యాంక్‌ను నిలబెట్టుకోగా, న్యూజిలాంట్‌కు చెందిన విలియమ్సన్ 859 రేటింగ్ పాయింట్లతో రెండో ర్యాంక్‌లోను, న్యూజిలాండ్‌కు చెందిన మిచెల్ 768 రేటింగ్ పాయింట్లతో 3వ ర్యాంక్‌లో ఉన్నాడు. కాగా ఇంగ్లండ్‌కు చెందిన మ్యారీ బ్రూక్ 3 స్థానాలు ఎగబాకి 4వ ర్యాంక్‌ను అందుకున్నాడు. పాకిస్తాన్ బ్యాటర్ బాబర్ అజమ్ 6 స్థానాలు పడిపోయి 9వ ర్యాంక్‌లోకి దిగిపోయాడు. టెస్టు బౌలింగ్ ర్యాకింగ్స్‌లో భారత్ స్పిన్నర్ అశివన్ 870 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఆస్ట్రేలియాకు చెందిన హాజల్ వుడ్, భారత్‌కు చెందిన బుమ్రా ఇరువురూ 847 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నారు.

## మహిళా రెజ్లర్ల లైంగిక వేధింపుల కేసులో..
## బ్రిజ్ భూషణ్‌కు ఢిల్లీ హైకోర్టులో దక్కని ఊరట

ఢిల్లీ: రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట దక్క లేదు. అతనిపై నమోదు అయిన కేసును కొట్టివేసేందుకు కోర్టు నిరాకరించింది. ఆరుగురు మహిళా రెజర్లు బ్రిజ్‌పై లైంగిక వేధింపుల ఫిర్యాదుపై కోర్టులో గురువారం విచారణ జరిగింది. కేసును ఎందుకు కొట్టి వేయాలన్న అంశంపై షార్ట్ నోట్ ఇవ్వాలని సింగ్ తరపున లాయర్‌ను ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. కాగా మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించినట్లు బ్రిజ్‌భూషణ్‌పై ఆరోపణల నేపథ్యంలో కేసులు ఉన్నాయి. ఈ కేసులను సవాల్‌చేస్తూ ఆయనకోర్టును ఆశ్రయించారు. దీనిపై జరిగిన విచారణలో బ్రిజ్ పై నమోదుఅయిన కేసును కొట్టివేయలేమని ఢిల్లీ హైకోర్టు జస్టిస్ నీనాబన్సల్ కృష్ణ స్పష్టం చేశారు.

## పారాలింపిక్స్‌లో తొలి రోజే భారత్‌కు నిరాశ

**ఢిల్లీ:** పారిస్ వేదికగా జరుగుతున్న పారాలింపిక్స్ తొలి రోజునే భారత్‌కు నిరాశ ఎదురైంది. బ్యాడ్మింటన్, తైక్వాండోలో భారత్ స్టార్లు ఓటమి పాలయ్యారు. తైక్వాండోలో పతకం గెలుస్తుందనుకున్న అరుణ తన్వర్ గాయంతో వెనుదిరిగింది. మహిళల 44-45 కిలోల విభాగంలో పోటీ పడిన అరుణ 16వ రౌండ్‌లోనే నిష్క్రమించింది. గురువారం జరిగిన తైక్వాండో 16వ రౌండ్‌లో అరుణ అత్యుత్తమ ఆటను కనపరచ లేకపోయింది. టర్కీకి చెందిన సురిచన్ ఎకిన్‌స్కీ చేతిలో ఆమె 0-19తో ఘోరంగా ఓటమి పాలైంది. 5 నిముషాల పాటు సాగిన రౌండ్‌లో అరుణ తన ప్రత్యర్థికి ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. ఇదేఅదనుగా డిఫెన్స్‌లో అరుణబలహీనతను సొమ్ముచేసుకున్న సురిచన్‌తొమ్మిది సార్లు బాది కిక్స్‌తో కీలక పాయింట్లు సాధించింది. ఇక పారా షట్లర్ మన్‌దీప్ కౌర్ బాడ్మింటన్ తొలి రౌండ్‌లోనే చేతులెత్తేసింది. ఎన్నో అంచనాలతో పారిస్ వచ్చిన మన్‌దీప్ కౌర్ రెండో సీడ్, నైజీరియా ప్లేయర్ మరియమ్ ఎనియోల బొలాజీ చేతిలో ఓడింది. తొలి సెట్‌ను 8-21 భారీ తేడాతో చేజార్చుకున్న మన్‌దీప్, రెండో సెట్‌లో అసమానంగా పోరాడింది. కానీ వరల్డ్ నెంబర్ 2 బొలాజీ ధాటికి నిలువలేక చివరకు 8-21, 14-21తో మన్‌దీప్ పోరాడి ఓటమి చెందింది.

# వరల్డ్ కప్‌లో రాయల్ ఛాలెంజర్స్

## మహిళా టీమ్‌లో ఐదుగురికి ఛాన్స్

## టి20 టీమిండియాలో యువ సెన్సేషన్




**ఢిల్లీ:** గత కొంత కాలంగా అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా రాణిస్తున్న భారత్ మహిళల క్రికెట్ జట్టు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టోర్నీల్లో మాత్రం స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేక పోతోంది. మెగా టోర్నీల్లో మంచి ఆరంభాలు లభించినా, చివరి దశకు వచ్చే సరికి ఒత్తిడిని తట్టులేక రిక్తహస్తాలతో వెనుదిరుగుతోంది. ఆ అడ్డంకిని అధిగమించి ముందడుగు వేసి ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించేందుకు భారత్ మహిళా జట్టును ప్రక్షాళన చేసి మరింత పటిష్టంగా తీర్చి దిద్దేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్టర్లు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే అక్టోబరు 3 నుండి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరగనున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్-2024లో పాల్గొన్న భారత్ జట్టును ఎంపిక చేసింది. ఈ టీమ్‌లో మరోసారి హర్మన్‌న్ ప్రీత్ కౌర్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనుంది. ఈ భారత్ మహిళా జట్టు ఎంపికలో సెలక్టర్లు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకే అత్యధి ప్రాధాన్యత కల్పించారు. ఈ ఫ్రాంచైజీలోని 5 గురు ఆటగాళ్లను టీ 20 ప్రపంచ కప్‌కు ఎంపిక చేయడం విశేషం. ఈ టీమ్‌లో వైస్ కెప్టెన్‌గా ఎంపికైన స్మృతి మంధాన మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తోంది. ఈ ఫ్రాంచైజీ తరపున ఇప్పటి వరకూ 18 మ్యాచ్‌లు ఆడింది. బ్యాటింగ్‌లో మంధాన 449 పరుగులు చేసింది. ఇందులో 2 అర్ధ సెంచరీలు కూడా ఉన్నాయి. ఆమె కెప్టెన్సీలో రాయల్ ఛాలెంజర్స్ మహిళల ప్రీమియర్ లీగ్ టైటిట్‌ను గెలుచుకుంది. ఇప్పుడు ప్రపంచ కప్‌లో తన సత్తా చూపించేందుకు స్మృతి సిద్ధమైంది. అలాగే వరల్డ్ కప్‌కు వికెట్ కీపర్‌గా ఎంపిక చేసిన రిచా ఘోష్ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరపున ఆడుతోంది.

ఉమెన్ ప్రీమియర్ లీగ్-2024లో రాయల్ ఛాలెంజర్స్ జట్టులో ఆమె పలు అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడింది. రిచా ఈ ఫ్రాంచైజీ తరపున ఇప్పటి వరకూ 18 మ్యాచ్‌లు ఆడింది. వాటిలో ఆమె 395 పరుగులు చేసింది. మరో రాయల్ ఛాలెంజర్స్ ప్లేయర్ శ్రేయాంక పాటిల్ ప్రపంచ కప్ టీమ్‌లోకి తీసుకున్నారు. శ్రేయాంక అద్భుతమైన బౌలర్‌గా పేరుంది. మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ తరపున ఆమె ఇప్పటి వరకూ 15 మ్యాచ్‌లు ఆడింది.

ఇందులో బౌలింగ్ చేస్తూ 19 వికెట్లు పడగొట్టింది. రాయల్ ఛాలెంజర్స్ తరపున ఆడుతున్న ఇంకో ఫాస్ట్ బౌలర్ రేణుకా సింగ్ కూడా టీ20 వరల్డ్ కప్‌లో స్థానం దక్కించుకుంది. ఇప్పటి వరకూ ఈ ఫ్రాంచైజీ తరపున 16 మ్యాచ్‌ల్లో పాల్గొంది. తన బౌలింగ్‌లో రేణుక 3 వికెట్లు పడగొట్టింది. ఇక ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఆశా శోభన రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు నుండి ఆడుతోంది. మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఆమె ఇప్పటి వరకూ 15 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో ఆశా బౌలింగ్‌లో 17 వికెట్లు పడగొట్టింది. ఇప్పుడు ఆమెను టీ20 ప్రపంచ కప్ కోసం భారత్ మహిళల జట్టులో ఎంపిక చేశారు.

# బుచ్చిబాబు టోర్నీలో నిరాశపరచిన భారత్ స్టార్స్




## తొలి ఇన్నింగ్స్‌లో 141 పరుగులకే ముంబై పరిమితం

**ఢిల్లీ:** బుచ్చిబాబు టోర్నీలో టీమిండియా స్టార్లు శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్ తీవ్ర నిరాశపరిచారు. తమిళనాడు క్రికెట్ అసోసియేషన్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబైకి ప్రాతినిధ్యం వహించిన ఈ ఇద్దరు బ్యాటర్లు తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. ముంబై ఇన్నింగ్స్‌లో 3 బంతుల్లో 2 పరుగులు చేసి ఘోరంగా వైఫల్యం చెందిన శ్రేయస్ తమిళనాడు బౌలర్ సాయి కిశోర్ చేతిలో ఔట్ కాగా, సూర్యకుమార్ యాదవ్ 38 బంతుల్లో 3 ఫక్షర్లు, ఒక సిక్సర్ సాయంతో 30 పరుగులు చేసి అజిత్ రామ్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ఫలితంగా ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. దివ్యాన్ష్ సక్సెనా 61 పరుగులతో హాఫ్ సెంచరీతో రాణించి నాటౌట్‌గా నిలవగా, మిగిలిన బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. అంతకు ముందు తమిళనాడు 117.3 ఓవర్లలో 379 పరుగులకు ఆలౌట్ అయింది. ప్రదోష్ 65 పరుగులు, ఇంద్రజిత్ 61 పరుగులు, భూపతి 82 పరుగులు చేయగా, ముంబై బౌలర్ హిమాన్షు 81 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. కాగా బుచ్చిబాబు టోర్నీలో సత్తా చాటి బంగ్లాదేశ్ సిరీస్‌కు ముందు బారత్ సెలక్టర్లను ఆకర్షించాలని శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్ అనుకున్నారు. అయితే వారి ఆశలు అడియాశలయ్యాయి. సాయి కిషోర్, అజిత్ రామ్ వారి ఆశలపై నీళ్ల చల్లారు. వీరిద్దరూ మిగిలిన టీమిండియా ఆటగాళ్లతో కలిసి సెప్టెంబరు నెలలో జరిగే దులీప్ ట్రోఫీలో మరోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ టోర్నీలో రాణిస్తే బంగ్లాదేశ్‌తో సిరీస్‌కు టీమిండియాలో చోటు దక్కడం దాదాపుగా ఖయమనే చెప్పాలి. అయితేఈ టోర్నీలో సత్తా చాటడం అంత ఈజీ కాదు. జాతీయ జట్టుకు ఆడిన ఆటగాళ్ల అంతా ఈ టోర్నీలో పాల్గొంటున్నారు. దీంతో ఇక్కడ పరుగులు సాధించడం కష్టమవుతుంది. వచ్చే నాలుగు నెలల్లో భారత్ 10 టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుండటంతో శ్రేయస్, సూర్యకుమార్ లాంటి చాలా మంది క్రికెటర్లు రెడ్ బాల్ క్రికెట్‌పై దృష్టి పెట్టారు. టీమిండియా చోటే లక్ష్యంగా వీరంతా పావులు కదుపుతుండటం గమనార్హం.

# అంబానీని దాటేసిన అదానీ

## హురూన్ జాబితాలో నంబర్‌వన్ స్థానంలో గౌతమ్ అదానీ



**ముంబయి, ఆగస్టు 29:** ఆదాని గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ ఆదాని భారత అపరకుబేరుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేష్ అంబానీని దాటేసి తొలిస్థానం దక్కించుకున్నారు. ఈ మేరకు హురూన్ ఇండియా రిచ్‌లిస్ట్‌ను వెలువరించింది. గత ఐదేళ్లుగా దేశంలో బిలియనీర్లు పెరుగుతున్నారని నివేదిక పేర్కొంది. దేశంలో మొత్తం 334 మంది బిలియనీర్లు ఉన్నారని, ఏడాదిలో 29శాతం పెరుగుదల నమోదయిందని తెలిపింది. అదే సమయంలో చైనాలో వీరి సంఖ్య 25శాతం మేర తగ్గిందని పేర్కొంది. జులై 31నాటి గణాంకాలను ఆధారంగాచేసుకుని ఈ నివేదికను రూపొందించింది. హురూన్ ఇండియా వెల్లడించిన జాబితాలో 11.61 లక్షలకోట్ల సంపదతో ఆదాని అగ్రస్థానంలో నిలిచారు. గత ఏడాదిలో ఆయన సంపద ఏకంగా 95శాతంపెరిగినట్లు తేలింది. రూ.10.14 లక్షలకోట్లతో అంబాని రెండోస్థానంలో నిలిచారు. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ అధినేత శివనాడార్ ఆయన కుటుంబం రూ.3.14 లక్షలకోట్లతో మూడోస్థానంలోఏ నిలిచింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ అధినేత సైరస్ పూనావాలా సన ఫార్మా అధినేత దిలీప్ సంఘ్వీ నాలుగైదు స్థానాలు దక్కించుకున్నారు. కుమార మంగళం బిర్లా, గోపిచంద్‌హిందూజా, రాధాకృష్ణ దమాని, అజీమ్‌ప్రేమ్‌జీ, నీరజ్ బజాజ్ టాప్‌పది జాబితాల్లో నిలిచారు. బాలివుడ్ నటుడు షారూక్‌ఖాన్ 7300 కోట్లతో ఈజాబితాలో చేరారు. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ వాటాలు, సొంత ప్రొడక్షన్ రెడ్‌చిల్లీస్‌తో కీలకభూమిక పోషించాయని నివేదిక తెలిపింది. సినీప్రముఖుల విషయంలో జుహీ చావ్లా హృతి క్‌రోషన్ అమితాబ్ కరణ్‌జోహార్ టాప్-5లో నిలిచారు. 21 ఏళ్లకైవల్య వోహ్రా అతిపిన్న వయసులో బిలియనీర్ హోదాతో జాబితాలోనిలిచాడు. మరో సహ వనయవస్థాపకుడు అదిత్‌పలిచా 22 ఏళ్లకే హురూన్‌జాబితాలో నిలిచారు.




# స్వల్ప లాభాలతోనే ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, ఆగస్టు 29:** ఈక్విటీ మార్కెట్లు వారాంతానికి వచ్చేసరికి స్వల్పలాభాలతోనే ముగిసాయి. ట్రేడింగ్ అనిశ్చితంగా సాగింది. ఆగస్టునెల ఎఫ్అండ్ఓ సిరీస్ కాలపరిమితి ముగింపు కూడా మార్కెట్లపై ప్రభావంచూపింది. నిఫ్టీ 25,150 మార్క్‌వద్ద స్థిరపడగా చివరి నిమిషంలో 24,998.50 వద్ద ముగిసాయి. ఆయిల్ అండ్ గ్యాస్, ఎఫ్‌ఎంసిజి, ఆటో షేర్లు దూకుడుగా సాగితే మెటల్ ఫార్మా, మీడియా స్టాక్స్‌మాత్రం క్షీణించాయి. ఎస్అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ 349.05 పాయింట్లుపెరిగి 82,134.61 పాయింట్లవద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ 99.60 పాయింట్లు పెరిగి 25,151.95 పాయింట్లు వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ నిఫ్టీలు ఇంట్రాడేలో ఆల్‌టైమ్ రికార్డుస్థాయికి వెళ్లాయి. ఇక బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.27శాతం క్షీణిస్తే స్మాల్‌క్యాప్ సూచీ కూడా 0.72శాతం క్షీణించింది. మారెనకట్లపరంగా బిఎస్‌ఇలో 1435 షేర్లు పెరిగాయి. 2510 షేర్లు క్షీణించాయి. 102 కంపెనీల షేర్లు స్థిరంగా కొనసాగాయి. ఇక ఐపిఒలపరంగాచూస్తే ఎకోస్ ఇండియా కంపెనీకి 10,59,37,172 బిడ్లు దాఖలయ్యాయి. 8.41 రెట్లు అధికంగా కొనుగోళ్లు జరిగినట్లు కంపెనీ ప్రకటించింది. ప్రీమియర్ ఎనర్జీస్ షేర్లుకూడా 2,83,98,21,798 బిడ్లు దాఖలయ్యాయి. ఊహించినదానికంటే63.61 రెట్లు దాఖలు కావడంతో కంపెనీకి రెట్టింపు రాబడులు వచ్చే అవకాశం ఉంది. ఇక నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్‌సూచీ 0.94శాతం, పెరిగింది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌షేర్లు 1.43శాతంగా ఉన్నాయి. టిసిఎస్ కంపెనీ షేర్లు 0.10శాతం దిగజారాయి. ప్రాక్టర్ అండ్‌గ్యాంబుల్ హైజీన్ అండ్ హెల్త్‌కేర్ సంస్థలు 2.42శాతం క్షీణించాయి. కంపెని నికరలాభాలు 81.06 కోట్లుగా నమోదుకావడమే ఇందుకు కీలకం. ఇక పేటిఎం షేర్లు 3.08శాతం ర్యాలీ తీసాయి. జిల్లెట్ ఇండియా కూడా 0.24శాతంపెరిగింది. కంపెనీ నికరలాభం 115.97 కోట్లుగా అంచనావేసింది. అలాగే సొనాటా సాఫ్ట్‌వేర్ కూడా 5.61శాతం పెరిగాయి. ఇక యూరోపియన్ మార్కెట్లపరంగా లాభాల్లోనే నడిచాయి. ఎన్విడా ఆర్థికఫలితాలు ఊతం ఇచ్చాయి. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా నడిచాయి. ఇన్వెస్టర్లు అమెరికా నిరుద్యోగ గణాంకాలు, ద్రవ్యోల్బణ గణాంకాలపై ఎక్కువ దృష్టిపెట్టారు. జర్మనీ, స్పెయిన్‌లలో కూడా ద్రవ్యోల్బణ గణాంకాలుపైనే దృష్టిపెంచారు. అలాగే ఫెడ్ రిజర్వు కూడా చెప్పుకోదగిన విధంగా రేట్ కట్ ఉండవచ్చన్న అంచనాలు ఇన్వెస్టర్లను అప్రమత్తంగా వ్యవహరించేటట్లుచేసాయి. డౌజోన్స్ పారిశ్రామిక సగటు 244 పాయింట్లు పెరిగింది. నాస్‌డాక్ కాంపోజిట్ 1.12శాతం క్షీణించగా ఎస్అండ్‌పి 500 , డౌజోన్స్ పారిశ్రామిక సగటు కూడా స్వల్ప నష్టాల్లోనే ముగిసాయి. ఎన్విడియాస్ కంపెనీల షేర్లు8.5శాతం క్షీణించాయి. ఇదే ప్రభావం అన్ని మార్కెట్లపైనా చూపించింది.




## లక్షకోట్ల డాలర్ల టర్నోవర్ దాటేసిన వారెన్ బఫెట్

**వాషింగ్టన్, ఆగస్టు 29:** బిలియనీర్ వారెన్ బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్‌వే కంపెనీ రికార్డు సృష్టించింది. ఈ సంస్థమార్కెట్ విలువ బుధవారం ఒక లక్షకోట్ల డాలర్లను దాటేసింది. అమెరికాలో ఈమార్క్‌ను ఇప్పటివరకూ కేవలం టెక్ జెయింట్‌లు మాత్రమే దాటాయి. తాజాగా తొలిసారి ఒక ఇన్వెస్ట్‌మెంట్‌కంపెనీ ఈ మైలురాయిని అందుకోవడం విశేషం. బుధవారం న్యూయార్క్ స్టాక్ ఎక్ఛేంజిలో షేరుధర 3.96 డాలర్లుపెరిగి 464.59 డాలర్లకుచేరింది. అమెరికాలో ఇప్పటికే ట్రిలియన్‌డాలర్లు దాటిన కంపెనీల జాబితాలో యాపిల్, ఎన్‌వీడియా, మైక్రోసాఫ్ట్, ఆల్ఫాబెట్, అమెజాన్ మెటా వంటి టెక్ దిగ్గజాలున్నాయి. ఈ ఏడాది బెర్క్‌షైర్ హాత్‌వేలో వేగంగా వృద్ధిచెందింది. 2024లోనే 30శాతానికి షేరు విలువలు పెరిగాయి. ఇన్వెస్టర్ వారెన్ బఫెట్ సంస్థను వృద్ధిచేయడంలో కొన్ని దశాబ్దాలు శ్రమించాడు. తొలుత వస్త్రతయారీ పరిశ్రమగా ప్రారంభించి విభిన్నరంగాల్లోకి విస్తరించింది. 1965నుంచి ఏటా 20శాతం వృద్ధినమోదుచేసింది. ఎఉస్అండ్‌పి 500 రాబడితో పోలిస్తే ఈ సంస్థ రాబడి రెట్టింపు ఉంటుందని మార్కెట్ వర్గాలు చెపుతున్నాయి. సంస్థ నగదు నిల్వలు కూడా రెండో ద్వైమాసికానికి 276 బిలియన్ డాలర్లుగా ఉంది. యాపిల్‌లో స్టాక్‌ను విక్రయించడంవల్ల ఈ ఏడాది పెద్దమొత్తంలో నగదు రిజర్వులు సమకూర్చుకుంది.

## జియో క్లౌడ్‌స్టోరేజి సేవలు షురూ

### వెల్‌కమ్ ఆఫర్ 100 జిబి ఫ్రీ




**ముంబయి, ఆగస్టు 29:** జియో యూజర్లకు రిలయన్స్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ ఏడాది దీపావళినుంచి ఎఐక్లౌడ్ స్టోరేజి సేవలుప్రారంభిస్తున్నది. వెల్‌కమ్ ఆఫర్‌కింద జియో యూజర్లకు 100 జిబి ఉచిత స్టోరేజిని అందించనుంది. ఈ మేరకు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబాని కంపెనీ ఏజిఎంలో దీనిపై కీలకప్రకటన చేసారు. 47వ సాధారణ సమావేశం సందర్భంగా 35 లక్షలమంది వాటాదారులనుద్దేశించి ముకేష్ ప్రసంగించారు. డిజిటల్‌క ంటెంట్‌ను జియో యూజర్లుభద్రంగా దాచుకునేలా జియో క్లౌడ్‌స్టోరేజిని తెస్తున్నామన్నారు. 100 జిబికంటే ఎక్కువ కావాలనుకునేవారికి అందుబాటుధరల్లోనే ఇస్తామని ఎఐ కొందరికిమాత్రమే అందే లగ్జరీగా మిగిలిపోకుండా చర్యలు తీసుకుంటామని, ఎఐసేవలు అందరికీ అందుబాటులోకి రావాలనిముకేష్ అంబాని అన్నారు. అలాగే కస్టమర్ల అవసరాలకోసం జియో ప్లాట్‌ఫామ్‌లో జియోబ్రెయిన్‌ను ఉపయోగిస్నుట్లు తెలిపారు. విద్య ఆసుపత్రి వ్యాపారం వ్యవసాయరంగాల్లో ఈసేవలుంటాయన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద డేటా మార్కెట్‌గా భారత్ నిలిచిందని అంబాని అన్నారు. మొత్తం 49 కోట్ల కస్టమర్లు ఉన్నారని నెలకు సగటున 30 జిబి డేటాను వాడుతున్నట్లు తెలిపారు. ప్రపంచ మొబైల్‌ట్రాఫిక్‌లో జియోవాటా 8శాతంగా ఉందన్నారు. 5జ4, 6జి టెక్నాలజీలో 350 పేటెంట్లను ఫైల్‌చేసినట్లు తెలిపారు.

## డాలర్ వర్సెస్ రూపాయి 83.87



**న్యూఢిల్లీ,ఆగస్టు 29:** డాలరుతో రూపాయి మారకం విలువలు 83.87రూపాయలుగా చెలామణి అయ్యాయి. అంతకుముందు ముగింపు కంటే 10 పైసలు గరిష్టంగా నిలిచాయి. బుధవారం రూపాయి నాలుగు పైలు క్షీణించి 83.97గా నిలిచింది. రూపాయి మారకం ట్రేడిగ్‌లో 84 వరకూ వెళ్లింది. ఆ తర్వాత 83.75వద్దకు వచ్చింది. సానుకూల ట్రేడింగ్‌లో డాలరుకు రూపాయి 84 నుంచి 83.70 ఆమధ్యలో నడుస్తున్నదని ఎల్‌కేపి సెక్యూరిటీస్ వైస్‌ప్రెసిడెంట్ జతీన్ త్రివేది పేర్కొన్నారు. డాలరుసూచీలో ఆరు కరెన్సీలత మారకం విలువల్లో 0.11శాతం పెరిగింది. ఇదిలా ఉంటే బ్రెంట్‌ముడిచమురు గ్లోబల్ బెంచ్‌మార్క్‌లో 0.34శాతం క్షీణించి బ్యారెల్‌కు 78.38గా నడిచింది. దేశీయ ఈక్విటీ మార్కెట్‌పరంగాచూస్తే సెన్సెక్స్ 349.05 పాయింట్లుపెరిగితే నిఫ్టీ 99.60 పాయింట్లుపెరిగింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు అమ్మకాలకే మొగ్గచూపించారు. 1347.53 కోట్ల విలువైనషేర్లను విక్రయించినట్లు మార్కెట్ నియంత్రణ సంస్థ డేటాను బట్టి తెలుస్తోంది.

## వొడాఫోన్ ఐడియాకు జిఎస్టీ నోటీసులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** వొడాఫోన్ ఐడియా కంపెనీ 15.19 కోట్లరూపాయలు జిఎస్టీని చెల్లించాలని పాట్నాలోని జిఎస్టీ కార్యాలయం ప్రకటించింది. 1.51 కోట్ల జరిమానాతోపాటు మొత్తం 15.10 కోట్ల రూపాయలు చెల్లించాలని ఆదేశాలు జారీచేసింది. కంపెనీ నిబంధనలకు విరుద్ధంగా ఇన్‌పుట్‌ట్యాక్స్‌క్రెడిట్‌ను వినియోగించుకుందని కానీ ఐటిసికి అర్హత లేదని 2020, 2021 ఆర్థికసంవత్సరాల్లో ఐటిసి వినియోగించుకున్నట్లు స్టాక్ ఎక్ఛేంజిలకు నివేదిక ఇచ్చింది. అయితే కంపెనీ మాత్రం ఈ ఉత్తర్వులతో ఏకీభవించడంలేదని చట్టపరమైన న్యాయపరంగా ముందుకువెళతామని ప్రకటించింది. సిజిఎస్‌టి జాయింట్‌కమిషనర్ ఉత్తర్వులప్రకారం సిజిఎస్‌టి చట్టంప్రకారం రూ.15,19,20,351 జరిమానా రూ.1,51,92,035లతో సహా చెల్లించాలని నోటీసులు ఇచ్చింది. కంపెనీ ఈనెల 28వ తేదీనే నోటీసు అందుకుంది. అనర్హత ఉన్నప్పటికీ ఐటిసి క్రెడిట్‌ను పొందిందని సిజిఎస్‌టి జాయింట్‌కమిషనర్‌పేర్కొన్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.